



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


## 400 రోజులు, 4000 కిలోమీటర్లు





# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



**Voice of the leader**

ఈ రాష్ట్రంలో అధికార పార్టీ ఎంపీ ఫ్యామిలీనే కిడ్నాప్ చేశారంటే రాష్ట్రంలో పరిస్థితులు ఎంత దారుణంగా ఉన్నాయో అర్థం చేసుకోవాలి. ఏపీలో ఉండలేమని అధికార పార్టీ ఎంపీనే హైదరాబాదుకు వెళ్లిపోతున్నారు. ఏపీలో గన్ చూపించి ఆస్తులు రాయించుకునే పరిస్థితి వచ్చింది.

- నారా చంద్రబాబునాయుడు

FIRST TELUGU MULTIMEDIA E-PAPER



శాసనసభాధ్యక్ష పదవి ఉన్నత రాజ్యాంగ బాధ్యత. ఆ పదవిలో ఉన్న వ్యక్తులు రాజకీయాలకు అతీతంగా సమదృష్టితో, సంయమనంతో వ్యవహరించాల్సి ఉంటుంది. గతంలో దేశంలో, రాష్ట్రంలో రాజ్యాంగబద్ధ పదవుల్లో నియమితులైన పలువురు నేతలు పెద్దరికంతో విధి నిర్వహణలో ఉన్నత ప్రమాణాలు నెలకొల్పారు. రుజువర్తనతో హుందాగా విధులు నిర్వహించి ఉన్నత ప్రమాణాలు పాదుగొల్పారు. అయితే నేటి రాష్ట్ర శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం మాత్రం విలువలన్నింటికీ తిలోదకాలిచ్చి ఆ స్థానం విలువను పూర్తిగా దిగజారుస్తున్నారు. తాను సమున్నతమైన స్పీకర్ స్థానంలో ఉన్నాననే విషయం మరిచి ఫక్తు రాజకీయ నాయకుడిలా, ముఖ్యమంత్రి ప్రాపకం కోసం ఆరాటపడుతుండటం చూసి రాష్ట్ర ప్రజలు నివ్వెరపోతున్నారు. తాను స్పీకర్ కావటానికి ముందు వైసీపీ కార్యకర్తనని, ఆ విధంగానే నడుచుకుంటానని తరచూ బహిరంగంగానే చెబుతుంటారు. అదే విధంగా అధికార వైసీపీ కార్యక్రమాలకు సైతం హాజరై ప్రతిపక్షాలపై సభ్య సమాజం అసహ్యించుకునేలా బూతులతో విరుచుకు పడుతుంటారు. ఆయన నిజజీవితం కూడా ప్రజలు ఏవగించుకునేలానే ఉంటుంది. ఆయన నిజ స్వరూపాన్ని చైతన్య రథం పాఠకులకు తెలియజేసే బాధ్యతలో భాగంగా

రేపటి సంచికలో.... ప్రత్యేక కథనం

## పాలసీలు తరచూ మారడం
# అభివృద్ధికి విఘాతం!



- పాలసీలు తరచూ మారడం అభివృద్ధికి విఘాతం!
- టిడిపి ప్రభుత్వం వచ్చాక సరళతర లైసెన్సింగ్ విధానం
- బ్రాండింగ్ ద్వారా వెంకటగిరి చీరలకు మార్కెటింగ్
- ఉద్యోగాల ప్రాతిపదికన కంపెనీలకు ప్రోత్సాహకాలు
- ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులన్నీ భర్తీచేస్తాం
- నదుల అనుసంధానంతో సాగు - తాగునీటి సమస్యకు చెక్
- తటస్థ ప్రముఖులతో డిన్నర్ మీట్‌లో యువనేత లోకేష్

- వివరాలు లోపలి పేజీల్లో..





రాష్ట్రంలో క్షీణించిన శాంతి భద్రతలపై తక్షణం జోక్యం చేసుకోవాలని గవర్నర్ అబ్దుల్ నజీర్‌ను కలిసి వినతి పత్రం సమర్పిస్తున్న టీడీపీ నేతలు అచ్చెన్నాయుడు, వర్లరామయ్య, నక్కా ఆనంద్‌బాబు, బొండా ఉమామహేశ్వరరావు, అనగాని సత్యప్రసాదు, గద్దె రామోహన్ రావు

**యువగళం పాదయాత్ర** | ఇప్పటి వరకు నడిచిన దూరం: 1703.7 కి.మీ. | 20-6-2023 నడిచిన దూరం: 16.9 కి.మీ.

# శాంతిభద్రతలు కాపాడలేని ముఖ్యమంత్రి వెంటనే రాజీనామా చేయాలి





◆ శాంతిభద్రతలు కాపాడలేని ముఖ్యమంత్రి వెంటనే రాజీనామా చేయాలి ◆ శాంతిభద్రతలను కాపాడటానికి ఒక ప్రత్యేక అధికారిని కేంద్రం నియమించాలి

◆ టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు డిమాండ్ ◆ రాష్ట్రంలో వరుస దారుణాలపై గవర్నర్‌ను కలిసి ఫిర్యాదు చేసిన టీడీపీ నేతలు

రాష్ట్రంలో శాంతి, భద్రతల పరిరక్షణకు కేంద్రం వెంటనే జోక్యం చేసుకోవాలని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు డిమాండ్ చేశారు.శాంతిభద్రతలు కాపాడలేని ముఖ్యమంత్రి వెంటనే రాజీనామా చేయాలన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న వరుస దారుణాలు, క్షీణించిన శాంతి, భద్రతలపై మంగళవారం టీడీపీ నేతలు రాజ్‌భవన్‌లో గవర్నర్ అబ్దుల్ నజీర్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. అనంతరం అచ్చెన్నాయుడు విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న దమనకాండ, దోపిడీలను గవర్నర్‌కు వివరించామన్నారు. నాలుగేళ్ల కాలంలో జరిగిందంతా ఒక ఎత్తయితే జూన్ నెలలోనే 15 దారుణ సంఘటనలు జరిగాయన్నారు. రాష్ట్రంలో రోజుకో హత్య, దోపిడీ, అత్యాచారం జరుగుతోంది. ఈ విధంగా రాష్ట్రంలో అరాచకం నిత్యకృత్యమైపోయి శాంతి భద్రతలకు పూర్తిగా భంగం కలిగించే విధంగా ఉంది. ఈ విషయాన్ని గవర్నర్‌కు స్పష్టంగా వివరించాం. అత్యంత కిరాతకమైన సంఘటన మనకు రేపల్లె నియోజకవర్గంలో జరిగింది. పదవ తరగతి చదువుతున్న అమర్‌నాథ్ గౌడ్‌ను వాళ్ల అక్కని ఏడిపిస్తున్నాడని ప్రశ్నించినందుకు కక్ష పెట్టుకోని ట్యూషన్‌కు వెళ్తున్న విద్యార్థిని ఒక పథకం ప్రకారం నోట్లో కాగితాలు పెట్టి పెట్రోల్ పోసి తగలబెట్టిన దారుణ సంఘటనతో సభ్య సమాజం తల దించుకుంటోందన్నారు. నిత్యం మా నాయకుడు చంద్రబాబుని తిట్టడమే పనిగా పెట్టుకున్న మచిలీపట్నం ఎమ్మెల్యే పేర్ని నానికి.. ఆయన ఇంటికి అతి సమీపంలో మాదక ద్రవ్యాలు తీసుకొని వైసీపీ కార్యకర్త ఒకరు డిగ్రీ విద్యార్థినిపై అత్యాచారం చేసిక సంఘటన కనపడలేదా అని అచ్చెన్నాయుడు ప్రశ్నించారు. దాని మీద స్పందించలేని దద్దమ్మ ఈ పేర్ని నాని అన్నారు. ముఖ్యమంత్రి జగన్ పాలనలో గంజాయి రవాణా, వాడకంలో ఏపీని నెం. 1 స్థానానికి తెచ్చారు.. మాదక ద్రవ్యాలకు అడ్డాగా ఏపీని మార్చారని ధ్వజమెత్తారు. దానికి బానిసైన యువత తల్లికి, చెల్లికి తేడాలేకుండా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ నాలుగేళ్లలో ఇటువంటి సంఘటనలు ఎన్నో జరిగాయి, జరుగుతూనే ఉన్నాయి. దేశంలో మహనగరాల్లో ఒకటి విశాఖపట్నం. దాని మీద జగన్‌రెడ్డి బ్యాచ్ కన్ను పడి ఆ నగరాన్ని సర్వనాశనం చేసి దోపిడిదారులకు అడ్డాగా మార్చారు. విశాఖని రాజధాని అని పేరు పెట్టి అక్కడ రూ.40వేల కోట్ల రూపాయల విలువైన ప్రవేట్, ప్రభుత్వ భూములను దోపిడీ చేస్తున్నారన్నారు. ఆ భూమి లావాదేవీల విషయంలో రెండు రోజుల కితం ఏమి జరిగిందో అక్కడ చూశాం.సాక్షాత్తు వైసీపీఎంపీ కుటుంబాన్ని కిడ్నాప్ చేసి 48 గంటలు కనీసం పోలీసులకు తెలియకుండా చేయడమంటే ఈ రాష్ట్రంలో శాంతి, భద్రతల పరిస్థితి అర్థం చేసుకోవచ్చన్నారు. అదే ఎంపీ ఈ రాష్ట్రంలో బతకలేమని చెప్పడం, ఇక్కడ తాము వ్యాపారాలు చేయలేమని చెప్పడం ఎంత సిగ్గుచేటన్నారు. సొంత పార్టీ ఎంపీనే నేను తెలంగాణ మారుతున్నానని చెప్పాడు.దీంతో ముఖ్యమంత్రి సిగ్గుపడాలన్నారు. సాక్షాత్తు పులివెందులలో ఒక దళితుడ్ని హత్య చేస్తే ఈ రోజు వరకు ఎటువంటి విచారణ లేకపోవడం బాధాకరం. కనీసం ముఖ్యమంత్రి స్పందించిన పాపాన పోలేదు. దళితుల ఓట్లతో గెలిచి గద్దెనెక్కిన ముఖ్యమంత్రిని దళితులే ఇంటికి పంపుతారని అచ్చెన్నాయుడు హెచ్చరించారు. అనంతపురంలో ఒక విలేకరి తన భూమిని తాను కాపాడుకోలేక ఆత్మహత్య చేసుకునే పరిస్థితి రాష్ట్రంలో వచ్చిందన్నారు. అమలాపురం మున్సిపల్ చైర్మన్ తనకు తెలియకుండా సమావేశం ఎందుకు జరిపారని అడిగితే అక్కడ ఉన్న కౌన్సిలర్ గంజాయి తీసుకొని అమెపై దాడి చేసిన పరిస్థితి వచ్చిందన్నారు. పోలీస్ వ్యవస్థ ఏమి చేస్తుంది. పోలీసులంతా జగన్ రెడ్డి సైనికులుగా పనిచేస్తున్నార న్నారు. టీడీపీ నాయకులపై దాడిచేసిన వైసీపీ నాయకులకు సేవలు చేయడంతోనే పోలీసునకు సరిపోతుందన్నారు. ఉద్యోగ సంఘాలు చేస్తున్న ఉద్యమాలను అణచివేయడానికి తప్ప పోలీసు వ్యవస్థ ప్రజలకు ఉపయోగపడటం లేదన్నారు. సాక్షాత్తు రాష్ట్ర పోలీసు బాస్ ప్రెస్‌మీట్ శాంతి భద్రతలు బాగానే ఉన్నాయనడం చూస్తే పోలీసు వ్యవస్థ ఎంతలా దిగజారి పోయిందో అర్థమవుతుందన్నారు. వెంటనే డీజీపీ తన పదవికి రాజీరామా చేయాలని డిమాండ్ చేశారు. గతంలో రాష్ట్రంలో చంద్రబాబు నాయకత్వంలో క్రైం ట్రాకింగ్ సిస్టమ్‌ను అమలు చేశాం. జగన్ రెడ్డి చేసే దొంగతనాలు, ఆడపిల్లలపై జరిగే అక్రమాలు, మానభంగాలు, దోపిడీలు బయటపడతాయని ఆ ట్రాకింగ్ సిస్టమ్‌ను ప్రస్తుతం పూర్తిగా నీరుగార్చారు. ఎన్నో దొంగతనాలను ఉపయోగపడ్డ ట్రాకింగ్ సిస్టమ్ ను తొలగించడం వేనుక పెద్ద కుట్రలు ఉన్నాయన్నారు. రేపల్లెలో హత్యకు గురైన బాలుడి కుటుంబాన్ని పరామర్శించేందుకు తీరిక లేని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తన పార్టీ కార్యకర్త చనిపోతే ప్రత్యేక హెలీకాప్టర్‌లో వెళ్లి పలకరించి వచ్చిన పరిస్థితి మనం చూస్తూన్నామన్నారు. బలహీన వర్గాలంటే ముఖ్యమంత్రికి అంత చులకనా అని అచ్చెన్నాయుడు ప్రశ్నించారు. రాష్ట్రంలో పూర్తిగా శాంతి భద్రతలు క్షీణించి పోయాయి. ఈ విషయాలన్నీ గవర్నర్ దృష్టికి తీసుకెళ్లాం. గవర్నర్ స్వయంగా నివేదిక తెప్పించుకుని రాష్ట్రపతికి, ప్రధానమంత్రి కూడా సమాచారం తెలియజేయాలని కోరామన్నారు. శాంతి భద్రతలు ఉండాలంటే కేంద్రం వెంటనే జోక్యం చేసుకొని సెక్షన్ 355 ద్వారా రాష్ట్రాన్ని కాపాడాలన్నామని విన్నవించామన్నారు. మణిపూర్ విషయంలో కేంద్రమే జోక్యం చేసుకొని అధికారి నియమించినట్లు ఈ రాష్ట్రంలో కూడా అదే పద్ధతిని అమలు చేయాలని. రాష్ట్రంలో శాంతిభద్రతలు కాపాడాలన్నాం. గవర్నర్ సానుకూలంగానే స్పందించి, తప్పకుండా చర్యలు తీసుకుంటాం హామీ ఇచ్చారని అచ్చెన్నాయుడు తెలిపారు. గవర్నర్‌ను కలిసిన వారిలో అచ్చెన్నాయుడుతో పాటు, నక్కా ఆనంద్ బాబు, బోండా ఉమ, గద్దె రామ్మోహన్, వర్ల రామయ్య, అనగాని సత్యప్రసాద్.



# పాలసీలు తరచూ మారడం అభివృద్ధికి విఘాతం!



వెంకటగిరి: ప్రభుత్వాలు మారినప్పుడల్లా పరిస్థితులు మారడం వల్ల అభివృద్ధికి అవరోధం కలిగిస్తుందని టీడిపి యువనేత నారా లోకేష్ పేర్కొన్నారు. డక్కిలి సమీపంలోని రాజన్న దాబాలో యువనేత లోకేష్ తటస్థ ప్రముఖులతో నిర్వహించిన డిన్నర్ విత్ లోకేష్ కార్యక్రమంలో వివిధ వర్గాలు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకున్నారు. లోకేష్ మాట్లాడుతూ... టీడిపి అధికారంలోకి వచ్చాక సరళతరమైన లైసెన్సింగ్ విధానం ద్వారా పరిశ్రమల ఏర్పాటుకు అవకాశం కల్పిస్తామని చెప్పారు. జగన్ పాలనలో అన్ని రంగాల వారు బాధితులే. జగన్ ఏ వర్గానికి న్యాయం చెయ్యలేదు. జగన్ అరాచక పాలనలో సమాజంలో భయం ఉంది. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే లోకల్ డెవలప్మెంట్ సెంటర్లు ఏర్పాటు చేస్తాం. తద్వారా స్థానికంగా ఐటీ ఉద్యోగాలు కల్పిస్తాం. వెంకటగిరికి చిన్న తరహా పరిశ్రమలు తీసుకొచ్చి ఉద్యోగాలు కల్పించే అవకాశం ఉంది. టీడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే జీడి కార్మికుల కోసం ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తాం.నదుల అనుసంధానంతో రాష్ట్రంలో సాగు-తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తాం.

## ఉపాధ్యాయులను అవమానించిన జగన్

జగన్ పాలనలో ఉపాధ్యాయులు అనేక ఇబ్బందులు పడుతున్నారు.ఉపాధ్యాయులను జగన్ లిక్కర్ షాపుల ముందు నిలబెట్టి అవమానించాడు.రకరకాల యాప్ లు పేరు చెప్పి ఉపాధ్యాయులను జగన్ ప్రభుత్వం వేధిస్తుంది.ఉపాధ్యాయుల పని కేవలం విద్యార్థులకు చదువు చెప్పడం.టీడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే యాప్ ల భారం, వేధింపులు లేకుండా చేస్తాం.అంగన్వాడీ దగ్గర నుండి ఉన్నత విద్య వరకూ టీడిపి ప్రభుత్వం వచ్చిన వెంటనే బలోపేతం చేస్తాం.టీడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే పెండింగ్ టీచర్ పోస్టులు అన్ని భర్తీ చేస్తాం.

## జగన్ పాలనతో కంపెనీలు రావు!

జగన్ పాలన లో రాష్ట్రానికి ఏ కంపెనీ రాదు. జగన్ అమర్ రాజా లాంటి ఫ్యాక్టరీ ని తెలంగాణ కి తరిమేశాడు. అక్కడ 20 వేల మందికి ఉద్యోగాలు ఏపి యువత కోల్పోయారు. యూపి లో పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తి చూపిస్తున్నారు. ఏపికి రావడానికి జగన్ ని చూసి భయపడుతున్నారు. ఏపి బ్రాండ్ ని జగన్ దెబ్బతీసారు. టీడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే పారిశ్రామికవేత్తల్లో నమ్మకం కల్పించాలి. జగన్ పాలనలో వ్యాపారస్తుల పై బాదుడే బాదుడు. కరెంట్ ఛార్జీలు, చెత్త పన్ను , బోర్డు పన్ను అంటూ అనేక పన్నులు వేసి ఇబ్బంది పెట్టడం వలన చిరు వ్యాపారులు ఎవ్వరూ సంతోషంగా లేరు. గత ముఖ్యమంత్రులు ఎవరూ రాష్ట్రం పరువు తియ్యలేదు. జగన్ రాష్ట్ర పరువు తీశాడు. రాష్ట్రానికి రాజధాని లేకుండా చేసాడు. అధికారంలోకి వచ్చిన వెంటనే పీపిఏ లు రద్దు చేసి దేశ వ్యాప్తంగా రాష్ట్రం పరువు తీశాడు. ఉద్యోగాలు ప్రాతిపదికన కంపెనీలకు రాయితీలు, సబ్సిడీలు ఇవ్వాలి అని నేను బలంగా నమ్ముతున్నాను.

## అందుకే ఆయన ఫిటింగ్ మాస్టర్!

జగన్ ఒక కటింగ్, ఫిట్టింగ్ మాస్టర్. కరెంట్ ఛార్జీలు పెంచేది ఆయనే...సంక్షేమ కార్యక్రమాలు కట్ చేసేది ఆయనే. జగన్ ఇసుకను హోల్ సేల్ గా దోచేస్తున్నాడు. రోజుకి ఇసుక దోపిడి ద్వారా జగన్ ఆదాయం రూ.3 కోట్లు. నూతన ఇసుక విధానం తీసుకొచ్చి ఇసుక ధర తగ్గించి. అందరికీ అందుబాటులోకి తీసుకొస్తాం. జే బ్రాండ్ లిక్కర్ బ్రాండ్ తాగితే పైకి పోవడం ఖాయం. జే బ్రాండ్ నకిలీ మద్యం ద్వారా జగన్ వేల కోట్లు దోపిడి చేస్తున్నాడు. జగన్ పాలనలో సాగు, తాగునీటి ప్రాజెక్టులకు ప్రాధాన్యత లేదు. నీరు ఉన్నా సాగుకు నీరు ఇవ్వలేని దుస్థితి జగన్ పాలనలో ఉంది. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే పెండింగ్ లో ఉన్న సాగు, తాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేస్తాం.

## హార్టికల్చర్‌ను ప్రోత్సహిస్తాం!

రైతులను ఆదుకోవడానికి హార్టి కల్చర్ ని పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తాం. రీసెర్చ్ సెంటర్లు ఏర్పాటు చేసి మామిడి, అరటి, బొప్పాయి, దానిమ్మ, ఖర్జూరం, అంజూర్ లాంటి పంటల్లో వివిధ రకాల మొక్కలు అందుబాటులోకి తీసుకొస్తాం. జగన్ పాలనలో నకిలీ విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. టీడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే పెట్టుబడి తగ్గించి గిట్టుబాటు ధర కల్పిస్తాం.అపెక్స్ తీసుకురావడం తప్ప జగన్ కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులని ఉద్ధరించింది ఏమి లేదు. టీడిపి అధికారంలోకి వచ్చిన తరువాత మీ న్యాయమైన సమస్యలు పరిష్కరిస్తాం.

## యుపిఎస్సీ తరహాలో ఎపిపిఎస్సీ బలోపేతం

ఏపిపిఎస్సి ని యూపిపిఎస్సి తరహాలో బలోపేతం చేస్తాం. ప్రతి ఏడాది నోటిఫికేషన్ ఇచ్చి పెండింగ్ లో ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలు అన్ని భర్తీ చేస్తాం. జగన్ పాలనలో నాడు - నేడు అంటూ ప్రచార ఆర్భాటం తప్ప చిత్తశుద్ధి లేదు. నూతన విద్యా విధానం అంటూ జగన్ స్కూల్స్ మూసేస్తున్నాడు. దీని వలన పిల్లలు విద్యకు దూరం అవుతున్నాడు. ఎక్కువ మంది ఐఏఎస్, ఐపిఎస్ లు ప్రభుత్వ పాటశాలల్లో చదివిన వారే. టీడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేస్తాం. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే కేజీ నుండి పీజీ వరకూ పాఠ్యాంశాలు ప్రక్షాళన చెయ్యాలి. ఫౌండేషన్ బాగుంటే స్కిల్ డెవలప్మెంట్ అవసరం పెద్దగా ఉండదు. జగన్ పాలనలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో దుర్భరమైన పరిస్థితి ఉంది. కనీస సౌకర్యాలు లేవు, డాక్టర్లు లేరు. టీడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వసతులు కల్పిస్తాం.

## సమావేశంలో వివిధ వర్గాల ఆవేదన

జగన్ పాలనలో వేధింపులు తట్టుకోలేక పరిశ్రమలు ఇతర రాష్ట్రాలకు తరలిపోతున్నాయని పలువురు ప్రముఖులు ఆవేదన వ్యక్తంచేశారు. ప్రజలకు దేని మీదా హక్కు లేకుండా పోతుంది. ప్రభుత్వాన్ని ప్రశ్నించాలి అన్నా భయపడుతున్నారు. వెంకటగిరి నియోజకవర్గం లో నిరుద్యోగ సమస్య ఎక్కువ ఉంది. ఉపాధి దొరక్క ఇతర ప్రాంతాలకు వలస వెళ్తున్నారు. జీడి కార్మికులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. కుటుంబం మొత్తం కష్టపడితే రోజుకి రూ.500 కూడా రావడం లేదు. వెంకటగిరి లో చేనేత కార్మికులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం నుండి ఎటువంటి సహాయం అందడం లేదు. సంక్షేమ కార్యక్రమాలు అర్హులకు అందడం లేదు. రకరకాల కండిషన్స్ పెట్టి సంక్షేమ కార్యక్రమాలు కట్ చేస్తున్నారు.

## స్టార్టప్‌లకు ప్రభుత్వ సహకారం లేదు!

స్టార్ట్ అప్ కంపెనీలకు జగన్ ప్రభుత్వం నుండి ఎటువంటి సహకారం అందడం లేదు. జగన్ పాలనలో ఇసుక రేటు ఆకాశాన్ని అంటుతుంది. జగన్ లిక్కర్ పాలసీ వలన తాగుబోతులు రోడ్ల పై వీరంగం సృష్టిస్తున్నారు. వెంకటగిరి నియోజకవర్గంలో సాగు, తాగునీటి సమస్య తీవ్రంగా ఉంది. కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేస్తానని చెప్పి జగన్ మోసం చేశాడు. అది రాకపోగా ఉన్న సంక్షేమ కార్యక్రమాలు కూడా రావడం లేదు. వస్తున్న ఆదాయంతో పిల్లల్ని చదివించలేని పరిస్థితి ఉంది. టీడిపి అధికారంలోకి వచ్చిన తరువాత విద్యా వైద్య వ్యవస్థ లో మార్పులు తీసుకురావాలి. జగన్ పాలనలో రైతులు విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులు ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. నకిలీ విత్తనాలతో తీవ్రంగా నష్టపోతున్నారు.



## వెంకటగిరి చేనేతలను ఆదుకుంటాం!

వెంకటగిరి చేనేత కు చరిత్ర ఉంది. కానీ ప్రస్తుత మార్కెట్ కి తగ్గట్టుగా డిజైన్స్ ఉండాలి. దానికి తగ్గ నైపుణ్య శిక్షణ ఇవ్వడం, మార్కెట్ లింక్ చేస్తే మంచి ఫలితాలు వస్తాయి. మంగళగిరి లో ఒక పైలట్ ప్రాజెక్టు చేస్తున్నాను. టాటా కంపెనీ తో ఒప్పందం కుదుర్చుకొని చేనేత కార్మికులకు సాయం చేస్తున్నాను. అది సక్సెస్ అయితే రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేస్తాం. వెంకటగిరి చేనేత వస్త్రాలకు బ్రాండింగ్ చేసి మార్కెటింగ్ సౌకర్యాలను మెరుగుపరుస్తాం. పట్టు రైతులకు కూడా జగన్ ప్రభుత్వం బకాయి పడింది. నూలు, రంగులు, ఇతర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. నేను పంచాయతీ రాజ్ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు ఉపాధి హామీ పథకాన్ని అనుసంధానం చేసి పట్టు రైతులను ఆదుకున్నాం. చేనేత మగ్గాల్లో కూడా లేటెస్ట్ టెక్నాలజీ వచ్చింది. వాటిని చేనేత కార్మికులు అందించాలి. వెంకటగిరి చీరలు అమ్మ, బ్రహ్మణి కట్టుకుంటారు. వెంకటగిరి చేనేత కార్మికులను ఆదుకునే బాధ్యత నాది. టెక్స్ టైల్ పార్క్ తో వీవర్స్ శాల అనే కొత్త కాన్సెప్ట్ తీసుకురావాలి అనే ఆలోచన లో ఉన్నాం.

చైతన్యరథం

# 1700 కి.మీ. మైలురాయికి చేరిన యువగళం

- డక్కిలిలో ఆప్కో హ్యాండ్లూమ్ ఫ్యాక్టరీకి శిలాఫలకం
- రాపూరులో యువగళానికి పోటెత్తిన జనం!
- సమస్యలు చెప్పుకునేందుకు భారీగా రోడ్లపైకి వచ్చిన ప్రజలు



వెంకటగిరి: రాష్ట్రంలో అరాచకపాలనను అంతమొందించడమే లక్ష్యంగా జనగళమే యువగళమై ప్రభంజనంలా సాగుతున్న యువగళం పాదయాత్ర ఈరోజు తిరుపతి జిల్లా వెంకటగిరి నియోజకవర్గం డక్కిలిలో 1700 కి.మీ. మైలురాయికి చేరుకుంది. ఈ సందర్భంగా డక్కిలిలో ఆప్కో హ్యాండ్లూమ్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు హామీ ఇస్తూ, యువనేత లోకేష్ శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. దీనివల్ల ఈ ప్రాంత చేనేతలకు మెరుగైన ఉపాధి అవకాశాలు లభిస్తాయి. లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రకు వెంకటగిరి అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రజలనుంచి అనూహ్య స్పందన లభిస్తోంది. 132వరోజు యువగళం పాదయాత్రకు రాపూరులో జనం పోటెత్తారు. లోకేష్ ని కలిసి సమస్యలు చెప్పుకునేందుకు మహిళలు, యువత, వృద్ధులు పెద్దఎత్తున రోడ్లపైకి వచ్చారు. జగన్ అధికారంలోకి వచ్చాక కరెంట్ ఛార్జీలు విపరీతంగా పెంచేశారు, నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయి, గ్యాస్ ధర పెంచేశారని మహిళలు ఆవేదన వ్యక్తంచేశారు. వచ్చే చాలీచాలని ఆదాయంతో బ్రతకడం కష్టంగా మారిందని లోకేష్ వద్ద వాపోయారు. శాడిస్టు ముఖ్యమంత్రి జగన్ పేద వారిని హింసించి జగన్ ఆనంద పడతాడు. టిడిపి అధికారంలోకి వచ్చిన



వెంటనే పన్నుల భారం తగ్గిస్తాం, విద్యుత్ ఛార్జీలు తగ్గిస్తాం. ఏటా మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందిస్తామని చెప్పారు. డక్కిలిలో తటస్థ ప్రముఖులతో నిర్వహించిన డిన్నర్ మీట్ లో వివిధ వర్గాల ప్రముఖులు తాము ఎదుర్కొంటున్న సమస్యలను యువనేత దృష్టికి తీసుకువచ్చారు.రాపూరు క్యాంప్ సైట్ నుంచి ప్రారంభమైన పాదయాత్ర రాపూరు జంక్షన్, మద్దిమడుగు, సిద్ధవరం, మాదవాయుపాలెం, వెలికల్లు, మర్లగుంట, డక్కిలి శివారు విడిది కేంద్రానికి చేరుకుంది. 132వరోజు యువనేత లోకేష్ 16.9 కి.మీ దూరం పాదయాత్ర చేశారు. ఇప్పటివరకు యువగళం పాదయాత్ర 1703.7 కి.మీ. పూర్తయింది.









## యువనేత ఎదుట వ్యక్తమైన సమస్యలు

### తాగునీటి కోసం 3కిలోమీటర్లు వెళుతున్నాం!

మా గ్రామంలో తాగునీటి సదుపాయం లేదు. రోజువారీ అవసరానికి చెరువునుండి నీరు వాడుకోవాల్సివస్తోంది. ఫలితంగా చర్మవ్యాధులు ప్రబలుతున్నాయి. గత్యంతరం లేక బోరునీళ్లు తాగాల్సివస్తోంది. భూగర్భజలాలు కలుషితమై నిత్యం అనారోగ్యాలకు గురవుతున్నాం. తాగునీటి సమస్యపై అధికారులు, నాయకులకు ఎన్నిసార్లు చెప్పినా ఎవరూ మా గురించి పట్టించు కోవడం లేదు. 3కిలోమీటర్ల దూరం వెళ్లి 20లీటర్ల మంచినీరు రూ.10లు పెట్టి కొని తెచ్చుకుంటున్నాం. మీరు అధికారంలోకి వచ్చాక మా గ్రామంలో మంచినీటి సమస్య పరిష్కరించండి.

- జడపల్లిచంద్రయ్య, సంగనపల్లి గ్రామం

### ఇంటి శ్లాబులు కూలే స్థితిలో ఉన్నాయి!

1986-87 సమయంలో మా గ్రామ దళితవాడకు కాలనీ ఇచ్చారు. అప్పట్లో కట్టిన ఇళ్లు నేడు శిథిలావస్థకు చేరుకున్నాయి. శ్లాబులు పగిలిపోవడంతో వర్షాకాలంలో లీకై ఇంట్లోకి నీళ్లు వస్తున్నాయి. తుపాన్ల సమయంలో ఇళ్లల్లో ఉండాలంటే భయంగా ఉంది. వైసీపీ ప్రభుత్వం వచ్చాక మాకు కొత్త ఇళ్లు మంజూరు చేయాలని పలుమార్లు వినతిపత్రాలు ఇచ్చినా, మమ్మల్ని ఎవరూ పట్టించుకోలేదు. మా కాలనీలో సుమారు 70 ఇళ్లు ప్రమాదకర స్థితిలో ఉన్నాయి.మీరు అధికారంలోకి వచ్చాక మాకు ఇళ్లు నిర్మించి ఇవ్వండి.

- చిట్టేటి పెంచలయ్య, సంగనపల్లి గ్రామం.

### మేం చనిపోతే పాతిపెట్టడానికి శ్మశానం లేదు!

మా గ్రామంలో ఎవరైనా చనిపోతే పాతిపెట్టడానికి శ్మశానం లేదు. అందుబాటులో ఉన్న చెరువులో లేదా చెరువుగట్టు మీద పూడ్చిపెట్టాల్సిన దుస్థితి నెలకొంది. శ్మశానానికి వెళ్లే దారి మధ్యలో ఉన్న పంటకాలువలో మెడలోతు నీళ్లలో గుండా శవాన్ని మోసుకెళ్తూ అవస్థలు పడుతున్నాం. మా పూర్వీకుల సమాధులు కూడా మేం చూసుకునే అవకాశం లేని దుస్థితిలో బ్రతుకుతున్నాం. మా కష్టాలు ఎవరికీ పట్టడం లేదు. అధికారులు, ప్రజాప్రతినిధులకు చెప్పినా ఎటువంటి ప్రయోజనం లేదు.

- సంగనపల్లి.శంకరయ్య, సంగనపల్లి గ్రామం.

చైతన్యరథం

# జగన్ పడగొడితే..లోకేష్ నిలబెడతాడు!

- యువగళం పాదయాత్రలో లోకేష్‌కి హారతిచ్చారని చిరువ్యాపారిపై వైకాపా కక్ష
- కర్నూలులో రాము కూరగాయల షాపు ధ్వంసం చేసిన వైకాపా కాలకేయులు
- రాము కొత్త షాపు నిర్మాణానికి, పెట్టుబడికి సాయం అందించాలని లోకేష్ నిర్ణయం



సీబీఎన్ అభివృద్ధికి చిహ్నమైన భవనాలు కడతారు. జగన్ రెడ్డి విధ్వంసపు ఆలోచనలతో వాటిని కూలగొడతాడు. వైకాపా ప్రభుత్వ అవినీతిని ప్రశ్నిస్తే జగన్ ప్రాణాలు తీయిస్తాడు. జగన్ ఫ్యాక్షన్ కత్తివేట్లకి కన్నవాళ్లని కోల్పోయిన పిల్లల్ని టిడిపి చదివించి ప్రయోజకుల్ని చేస్తోంది. జగన్ రెడ్డి కక్ష కడితే సామాన్యుల ఉపాధినిచ్చే దుకాణాలని కూలగొడతాడు. లోకేష్ అవే దుకాణాల్ని తిరిగి నిర్మించి, చేయూతనందించి వారి బతుకులని నిలబెడతాడు. ఇవి వైసీపీ డిస్ట్రక్షన్.. టిడిపి కనస్ట్రక్షన్ విధానాలకు నిదర్శనం. ఇటీవల కర్నూలులో నారా లోకేష్ యువగళం పాదయాత్ర సందర్భంగా కర్నూలు ప్రకాష్ నగర్ 49 వ వార్డుకి చెందిన రాము కుటుంబంతో కలిసి లోకేష్ కి హారతి ఇచ్చి స్వాగతం పలికారు. లోకేష్‌కి స్వాగతం పలికారని కక్షగట్టిన వైసీపీ కార్పొరేటర్ కృష్ణ కాంత్..40 ఏళ్లుగా రాము ఉపాధి పొందుతోన్న కూరగాయల దుకాణాన్ని నిర్దాక్షిణ్యంగా కూలగొట్టించాడు. కనీసం నోటీసు కూడా ఇవ్వకుండా, పక్కషాపులేవీ ముట్టుకోకుండా తన షాపు ఒక్కటే ఎందుకు కూల్చుతున్నారని రాము మున్సిపల్ అధికారులను నిలదీస్తే...వైసీపీ కార్పొరేటర్ కృష్ణకాంత్ ఆదేశాలతో కూల్చేశామని చెప్పారు. నలభై ఏళ్లుగా తన కుటుంబానికి తిండిపెట్టే కూరగాయల దుకాణం కళ్ల ముందే వైసీపీ నేతలు కూలగొట్టడంతో రాము గుండెలవిసేలా రోదించాడు. పార్టీనేతల ద్వారా సమాచారం తెలుసుకున్న టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్.. వైకాపా కాలకేయులు కూల్చలేని విధంగా సొంత స్థలంలో రాముకి శాశ్వతంగా ఉండేలా కూరగాయల దుకాణం నిర్మిస్తానని ప్రకటించారు. అంతేగాక రాము వ్యాపారం చేసేందుకు పెట్టుబడి సాయం అందించాలని నిర్ణయించారు. జగన్ కక్షతో పడగొడితే...తాను బాధితులకి అండగా నిలుస్తానని లోకేష్ చాటిచెప్పారు. రాముకి అండగా తెలుగుదేశం ఉందని భరోసా ఇచ్చారు.

## యువగళం దెబ్బకు ఖాళీ అవుతున్న వైసిపి

### ఉమ్మడి నెల్లూరు జిల్లా నుంచి భారీగా చేరికలు

### జిల్లా అంతటా తిరిగి టిడిపిని గెలిపిస్తా: ఆనం

వెంకటగిరి: యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర దెబ్బకు ఉమ్మడి నెల్లూరు జిల్లాలో వైసిపి ఖాళీ అవుతోంది. వెంకటగిరి నియోజకవర్గంలో కొనసాగుతున్న యువగళం పాదయాత్రలో వైసిపి రెబల్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఉత్సాహంగా పాల్గొంటున్నారు. ఆనంతో పాటు ఆయన వారసులు కైవల్యా,శుభకర్లు కూడా యువగళంతో కలిసి అడుగులు వేస్తున్నారు. మంగళవారం మాజీ మంత్రి ఆనం ఆధ్వర్యంలో రాపూరు యువగళం క్యాంప్ వద్ద డక్కిలి మండలానికి చెందిన 22 మంది వైసిపి నాయకులు టిడిపిలో చేరారు. మరో నెలల్లో ఆత్మకూరులో 70 శాతం,వెంకటగిరిలో 80 శాతం వైసిపి ఖాళీ అవుతుందని ఆనం రామనారాయణ రెడ్డి ఈ సందర్భంగా పేర్కొన్నారు. రాజకీయ పరిపక్వత లేని ఆత్మకూరు వైసిపి ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి అవగాహన లేకుండ విమర్శలు చేస్తున్నాడు. మేకపాటి విక్రమ్ రెడ్డి నా పుట్టు మచ్చల గురించి విమర్శలు చేశాడా, లేక ఏ మచ్చల గురించి మాట్లాడాడో అర్థం కావడం లేదని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. చంద్రబాబు ఉమ్మడి నెల్లూరు జనరల్ సీట్స్ లో ఎక్కడ పోటీ చేయమన్నాపోటీ చేసి గెలిచే సత్తా నాకుందని అంటూ 2024 ఎన్నికల్లో టిడిపి గెలిచి,చంద్రబాబు సిఎం అయ్యేవరకు నెల్లూరు జిల్లా అంతా తిరుగుతానని ఆనం ప్రకటించారు.





పాదయాత్రలో వీడియో కాల్ ద్వారా అమ్మ కి జన్మదిన శుభకాంక్షలు తెలిపిన నారా లోకేష్.




## 1700 కి.మీ. మైలురాయికి చేరిన యువగళం

### డక్కిలిలో ఆప్కో హ్యాండ్లూమ్ ఫ్యాక్టరీకి శిలాఫలకం

రాష్ట్రంలో అరాచకపాలనను అంతమొందించడమే లక్ష్యంగా జనగళమే యువగళమై ప్రభంజనంలా సాగుతున్న యువగళం పాదయాత్ర ఈరోజు తిరుపతి జిల్లా వెంకటగిరి నియోజకవర్గం డక్కిలిలో 1700 కి.మీ. మైలురాయి చేరుకోవడం ఆనందంగా ఉంది. ఈ సందర్భంగా డక్కిలిలో ఆప్కో హ్యాండ్లూమ్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు హామీ ఇస్తూ, శిలాఫలకాన్ని ఆవిష్కరించాను. దీనివల్ల ఈ ప్రాంత చేనేతలకు మెరుగైన ఉపాధి అవకాశాలు లభిస్తాయి. - నారా లోకేష్ (యువగళం పాదయాత్ర నుండి.)

చైతన్యరథం

# వెంకటగిరి-సిద్ధవరం మధ్య ఫారెస్టులో రోడ్డును నిర్మిస్తాం





## జోరేపల్లి గ్రామస్తులు

వెంకటగిరి నియోజకవర్గం జోరేపల్లి గ్రామస్తులు యువనేత లోకేష్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. మా గ్రామం నుండి వెంకటగిరి-సిద్ధవరం క్రాస్ రోడ్డు వరకు రెండు కిలోమీటర్లు ఫారెస్టు ఏరియాలో ఉంది. మేం వెంకటగిరి, తిరుపతికి వెళ్లాలంటే మేం అదనంగా 17 కిలోమీటర్లు చుట్టూ తిరిగి వెళ్లాల్సి వస్తోంది.ఫారెస్టులో 2 కి.మీ. రోడ్డు వేసినట్లయితే 10 గ్రామాల ప్రజలకు అదనంగా వెళ్లాల్సిన దూరం తగ్గుతుంది. దీనివల్ల జోరేపల్లి, చెర్లోపల్లి, చికవోలు, వరికుంటపల్లి, లింగసపాలెం, దగ్గోలు, అన్నమరాజుపల్లె, అక్కమాంబపురం, ఆర్డివిపాలెం వంటి 10 గ్రామాల ప్రజలకు చుట్టూ తిరిగే వెళ్లే ఇబ్బందులు తప్పుతాయి. మీరు అధికారంలోకి వచ్చాక ఫారెస్టు నుండి రోడ్డు వేసేందుకు చర్యలు తీసుకోవాలి.

**నారా లోకేష్ స్పందిస్తూ...**

జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజల సమస్యలను గాలికొదిలేసింది. టీడీపీ అధికారంలోకి వచ్చాక వెంకటగిరి-సిద్ధవరం మధ్య ఫారెస్టులో రోడ్డును నిర్మిస్తాం. 10 గ్రామాల ప్రజలకు సౌకర్యంగా ఉండేలా అటవీ అనుమతులు తీసుకొని రహదారి నిర్మిస్తాం.

## రాపూరు గ్రామ దళితులు

వెంకటగిరి నియోజకవర్గం రాపూరు గ్రామ దళితులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు.గత ప్రభుత్వంలో మా సంక్షేమం కోసం అమలుచేసిన 27 సంక్షేమ పథకాలను వైసిపి ప్రభుత్వం రద్దుచేసింది. దీనివల్ల మేం తీవ్రంగా నష్టపోతున్నాము.గతంలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా నిరుద్యోగ ఎస్సీ యువత స్వయం ఉపాధికి కార్లు ఇచ్చేవారు.అంబేద్కర్ విదేశీవిద్య పథకం ద్వారా పేద విద్యార్థులు విదేశాలకు వెళ్లే చదువుకునే అవకాశం ఉండేది.దేశంలో డప్పు కళాకారులకు గత టీడీపీ ప్రభుత్వం తొలిసారిగా పెన్షన్ సౌకర్యం కల్పించింది.జనాభా దామాషా ప్రకారం నెల్లూరు జిల్లాలో మాదిగలకు ఎమ్మెల్యే సీట్లు కేటాయించాలి.ఎస్సీ వర్గీకరణ చేసి మాకు న్యాయం చేయండి.

**నారా లోకేష్ మాట్లాడుతూ...**

వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 28,147 కోట్ల సబ్ ప్లాన్ నిధులను దారిమళ్లించిన దళిత ద్రోహి జగన్ రెడ్డి.సంక్షేమ పథకాల మాటున ఎస్సీ కార్పొరేషన్ ను పూర్తిగా నిర్వీర్యం చేశారు.టీడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే జగన్మోహన్ రెడ్డి రద్దుచేసిన 27 ఎస్సీ సంక్షేమపథకాలను పునరుద్ధరిస్తాం.జనాభా దామాషా ప్రకారం మాదిగలకు రాజకీయ ప్రాధాన్యం కల్పిస్తాం.ఎస్సీ వర్గీకరణ విషయంలో మాదిగల సామాజిక న్యాయానికి కట్టుబడి ఉన్నాం.

## సిద్ధవరం గ్రామప్రజలు

వెంకటగిరి నియోజకవర్గం సిద్ధవరం గ్రామస్తులు యువనేత లోకేష్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. మా గ్రామంలో సుమారు 300కుటుంబాలు ఉన్నాయి. కాటూరుపాడు నుండి 3కిలోమీటర్లు రోడ్డు అధ్వాన్నంగా ఉంది.అదే మార్గంలో ప్రభుత్వ మద్యం దుకాణాలు ఉన్నాయి.ఈ మార్గం నుండే విద్యార్థులు పాఠశాలకు వెళ్లిరావాల్సి ఉండటంతో ఇబ్బంది పడుతున్నారు.వైసీపీ అధికారంలోకి వచ్చాక మా కాలనీకి ఒక్క ఇల్లు ఇవ్వలేదు.నాలుగేళ్లలో మా గ్రామంలో ఒక్క సీసీ రోడ్డు కూడా వేయలేదు.మా గ్రామానికి శ్మశానం లేదు, వాటర్ ట్యాంకు లేనందున తాగునీటికి చాలా ఇబ్బందిగా ఉంది.మా గ్రామంలోని కాలువపై బ్రిడ్జి నిర్మించాలి.

**నారా లోకేష్ స్పందిస్తూ...**

ప్రజలు ఏమైపోయినా ఫర్వాలేదు, తాడేపల్లి ప్యాలెస్ ఖజానా నిండాలన్నది జగన్ సిద్ధాంతం.జె-బ్రాండ్స్ అమ్మకాలపై ఉన్న శ్రద్ధ గ్రామాల్లో మౌలిక సదుపాయాలపై లేకపోవడం దురదృష్టకరం.వైసిపి అధికారంలోకి వచ్చాక రూ.8,660 కోట్ల పంచాయితీల నిధులను దారిమళ్లించి తీరని ద్రోహం చేశారు.టీడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు, డ్రైనేజి వంటి మౌలిక సదుపాయాలన్నీ కల్పిస్తాం.అర్హులైన పేదలందరికీ ఇళ్లు నిర్మించి ఇస్తాం, ప్రతిఇంటికి తాగునీటి కుళాయి అందజేస్తాం.

## మాధవాయపాలెం గ్రామస్తులు

వెంకటగిరి నియోజకవర్గం మాధవాయపాలెం గ్రామస్తులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు.మా గ్రామంలో సుమారు 150మంది రైతులు సీజేఎఫ్ఎస్ భూములను సాగుచేస్తున్నారు.1976లో అప్పటి ప్రభుత్వం మనిషికి 2ఎకరాలు చొప్పున 325ఎకరాలు కేటాయించారు.ఈ భూములన్నీ ఆర్డీఓ పేరుమీద ఉన్నాయి. వాటిని మా పేరు మీదకు మార్చాలని అడిగితే పట్టించుకోవడం లేదు.మా గ్రామంలోని దళితులకు పట్టాలు కేటాయించలేదు.మా గ్రామం భూములను పూర్తిగా రెడ్ మార్క్ పెట్టి ఉంది.మీరు అధికారంలోకి వచ్చాక మాకు పట్టాలు ఇప్పించాలి.మా గ్రామంలో కరెంటు స్థంబాలు దెబ్బతిన్నాయి, ఎవరూ పట్టించుకోవడం లేదు.లైబ్రరీ, డ్రైనేజీ, శ్మశానం, సీసీ రోడ్లు లేవు. మీరు అధికారంలోకి వచ్చాక మా గ్రామ సమస్యలు పరిష్కరించండి.

**నారా లోకేష్ స్పందిస్తూ...**

రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి పాలన పేదవర్గాలకు శాపంగా మారింది.గత టీడిపి ప్రభుత్వ హయాంలో ఎస్సీలకు భూమి కొనుగోలు పథకం కింద 5వేల ఎకరాల భూమిని అదజేశాం.టీడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే వాస్తవ అనుభవదారులను గుర్తించి, మాధవాయపాలెం దళితులకు పట్టాలు అందజేస్తాం.మాధవాయపాలెం గ్రామంలో మౌలిక సదుపాయాలను కల్పిస్తాం.

## వెలికల్లు గ్రామస్తులు

వెంకటగిరి నియోజకవర్గం వెలికల్లు గ్రామస్తులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు.మా గ్రామ దళితవాడ సమీపంలో కేపీ కెనాల్ 3వ బ్రాంచ్ నుండి తెలుగుగంగ కాలువ వెళుతోంది.ఆ కాలువ సీజీఎఫ్ఎస్ స్కీమ్ పొలాల మధ్య ఉంది.సీజేఎఫ్ఎస్ భూములు 120 ఎకరాలను 80మంది పేదలు సాగుచేస్తున్నారు.టీడీపీ పాలనలో ఈ భూములకు చంద్రబాబు పట్టాలు ఇప్పించారు.3వ బ్రాంచ్ కెనాల్ సుమారు 15మీటర్ల వెడల్పు కలిగి ఉంది.ఈ కాలువ దాటి పొలాలు వెళ్లడానికి రైతులు ఇబ్బందులు పడుతున్నారు.మీరు అధికారంలోకి వచ్చాక ఈ కాలువ మీద బ్రిడ్జి నిర్మించాలని కోరుతున్నాం.

**నారా లోకేష్ స్పందిస్తూ...**

వైసిపి ప్రభుత్వానికి దళితఓట్లపై తప్ప వారి సంక్షేమంపై శ్రద్ధలేదు.గ్రామాల్లో చిన్నచిన్న పనులు కూడా చేయకుండా ప్రజలను ఇబ్బంది పెడుతున్నారు.అధికారంలోకి వచ్చాక కెపి కెనాల్ 3వబ్రాంచ్ పై వెలికల్లు వద్ద బ్రిడ్జి నిర్మాణం చేపడతాం.రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో పొలాలకు వెళ్లే పుంతరోడ్ల నిర్మాణాన్ని చేపట్టి రైతుల కష్టాలు తీరుస్తాం.







చైతన్యరథం

# యువగళం చిత్రమాలిక















# ఉద్యోగ కల్పనా కేంద్రంగా మారిన టీడీపీ ఎన్ఆర్ఐ సెల్

అధికారంలోకి రాగానే 20 లక్షల నిరుద్యోగులకు ఉద్యోగ కల్పన: టీడీపీ అధినేత చంద్రబాబు

టీడీపీ ఎన్ఆర్ఐ సెల్ ద్వారా ఉద్యోగాలు పొందిన పలువురికి మంగళవారం పార్టీ అధినేత చంద్రబాబన నాయుడు చేతులమీదుగా నియామక పత్రాలు అంద జేశారు. చంద్రబాబు నాయుడు గారి విజనరీతో, టీడీపీ ఎన్ఆర్ఐ విభాగం అధ్యక్షుడు డాక్టర్ రవి వేమూరి ఆలోచనా విధానంతో నడుస్తున్న ఎన్ఆర్ఐ టీడీపీ ఎంపవర్మెంట్ సెంటర్లో శిక్షణ పూర్తిచేసిన నిరుద్యోగ యువతకు వివిధ రంగాలకు చెందిన సంస్థల్లో ఉద్యోగాలు కల్పిస్తున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా ఇక్కడ టీచర్ శిక్షణ పొందిన వారికి అమెరికాలో, టెక్సాస్ రాష్ట్రంలోని నగరాలలోని పాఠశాలల్లో ఉపాధ్యాయులుగా 8 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించారు. వీరికి ఆ రాష్ట్రంలో నివశిస్తున్న ఎన్ఆర్ఐ శాఖమూరి రవి ఈ ఉద్యోగ అవకాశాలు కల్పించారు. వీరికి సంవత్సరానికి 55,000 డాలర్ల కనీస వేతనం ఏర్పాటు చేశారు. అదేవిధంగా గల్ఫ్‌లో ఉద్యోగాల కోసం ఎలక్ట్రీషియన్‌గా శిక్షణ పొందిన ముగ్గురికి ఖతార్ లోని మైటీ కాంట్రాక్టింగ్ కంపెనీలో నెలకు సుమారు 45,000/- రూపాయల జీతంతో ఉద్యోగ అవకాశాలు కల్పించారు. వీరికి ఖతార్ లో ఆ కంపెనీని నిర్వహిస్తున్న ఎం నరేష్



ఉద్యోగాలు ఇప్పించారు. వీరితో పాటు డిజిటల్ మార్కెటింగ్ లో శిక్షణ పొందిన ముగ్గురికి ఎన్ఆర్ఐలకు చెందిన ఇండియాలోని అనుబంధ సంస్థల్లో ఉద్యోగాలు ఇప్పించారన. ఒకరికి ఆస్ట్రేలియా లోని జీపీ ఇన్ఫోటెక్ సంస్థలో గాలి మధుబాబు ఈ అవకాశం ఇచ్చారు. మరో ఇద్దరికి అమెరికా లోని సియాటెల్ లో నివాసం ఉంటున్న మనోజ్ లింగా ఉద్యోగ అవకాశాలు కల్పించారు. ఈ సందర్భంగా వారికి నియామక పత్రాలను చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా అందిచారు. ఉద్యోగ అవకాశాలు ఇచ్చిన శాఖమూరి రవి, ఎం నరేష్, మనోజ్ లింగా, గాలి మధుబాబులను చంద్రబాబు పేరు పేరున ప్రశంసించారు. మిగతా ఎన్ఆర్ఐలు కూడా ఈ విధంగా ఉద్యోగాల కల్పనకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. డాక్టర్ రవి వేమూరిని శాలువతో సత్కరించి, అందరి తరుపున అభినందించారు. ఈ కార్యక్రమంలో గల్ఫ్ ఎంపవర్మెంట్ కో-ఆర్డినేటర్ కుదరవల్లి సుధాకర్ రావు, బెహ్రెన్ నుండి వచ్చిన రాయుడు వెంకటేశ్వరరావు, బ్రాహ్మణ సాధికార సమితి కన్వీనర్ బుచ్చి రాంప్రసాద్, టీడీపీ ఎంపవర్మెంట్ సెంటర్ ఫ్యాకల్టీతో పాటు 14 మంది అభ్యర్థులు వారి బంధువులు పాల్గొన్నారు.

ఈ సమావేశంలో ఎన్ఆర్ఐ టీడీపీ ఎంపవర్మెంట్ సెల్ అధినేత డాక్టర్ రవి వేమూరి మాట్లాడుతూ పది, ఇంటర్, ఐటీఐ, డిప్లొమా చేసిన వారికి ఈ నెల 23 నుండి ఇండస్ట్రియల్ ఎలక్ట్రీషియన్ క్లాసులు ప్రారంభం అవుతున్నాయని, అలాగే బిటెక్, డిగ్రీ కంప్యూటర్స్ చేసిన వారికి పైథాన్ క్లాసులు ఈ నెల 20 నుండి మొదలయ్యాయని తెలియచేశారు. అర్హత కలిగిన నిరుద్యోగులు వెంటనే ఎన్ఆర్ఐ టీడీపీ సెంటర్‌ను సంప్రదించాల్సిందిగా కోరారు. అలాగే టీడీపీ ఎంపవర్మెంట్ సెంటర్ అందిస్తున్న అనేక రకాల కోర్సులను ఉపయోగించు కోవాలని పిలుపునిచ్చారు. మరిన్ని వివరాలకు డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.ఎన్ఆర్ఐటీడీపీ.కాం వెబ్‌సైట్ చూడాలని, లేదంటే 8950674837 నెంబర్‌ను సంప్రదించాలన్నారు.

# చంద్రబాబు పాలన స్వర్ణయుగం-జగన్ పాలన తుగ్లక్ యుగం!

2014-15 నుండి 2018-19 మే వరకు పరిపాలన గుప్తుల నాటి స్వర్ణ యుగం కాగా 2019 మే 30 నుండి జగన్ రెడ్డి పాలన కొన్ని దశాబ్ధాల కిందట మహమ్మద్ బిన్ తుగ్లక్ పరిపాలన అని చెప్పాల్సి వస్తుంది. ఎవరు అంగీకరించినా, అంగీకరించక పోయినా ఆనాడు గుప్తుల యుగం స్వర్ణ యుగంగా చరిత్ర కెక్కింది. చరిత్రలో వారి పాలన ప్రతిష్టాత్మకంగా నిలిచింది. ఆ విధంగానే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో అన్ని రాష్ట్రాల కంటే, భారతదేశం కంటే అభివృద్ధి లో ముందుంది 2014-15 నుండి 2019 మే వరకు.రాష్ట్రం అన్నిరంగాలలో అభివృద్ధి చెందిందని చెప్పటానికి మూల సూత్రం ఆర్థికాభివృద్ధి. ఆర్థికాభివృద్ధి చెందిన ఏ రాష్ట్ర మయినా కూడా భవిష్యత్ లో మరింత అభివృద్ధి చెందే అవకాశం వుంది.ఎవరు చెప్పినా ఏకనా మిక్స్ గురించే చెబుతుంటారు.అందుకే గత అయిదేళ్ల ఆర్థికాభివృద్ధి వైపు దృష్టి మళ్లించడం వలన దేశంలోనే ఆర్థికాభివృద్ధిలో రాష్ట్రం నెంబర్ 1- 2 స్థానం లో వున్నది.2018-19 లో 11.02 శాతం వృద్ధి రేటు నమోదు అయింది. గ్రోత్ రేట్ కాకుండా పర్ క్యాపిటా ఇన్ కమ్ దాదాపు 93 వేలనుండి అధికారం కోల్పో యేనాటికి లక్షా 64 వేలకు చేరింది. పర్ క్యాపిటా ఇన్ కమ్ ఏ విధంగా పెరిగింది. సామాన్యుడి జీవన ప్రమాణాలు ఏ విధంగా పెరిగాయి అన్నది ప్రధానం.ఏ దేశానికైనా, రాష్ట్రానికైనా సామాన్యుడి జీవన ప్రమాణాలు పెరగడమే అభివృద్ధి చెందింది అని చెప్పడానికి గీటురాయి. యావరేజ్ న పర్ క్యాపిటా ఇన్ కమ్ 13 శాతం గ్రోతు రేటు నమోదు అయింది. రాష్ట్ర గ్రోత్ రేట్ ను బట్టే రెవెన్యూ వస్తుంది. గత అయిదేళ్ల రెవెన్యూ బాగా పెరిగింది.రెవెన్యూ పెరిగింది కాబట్టే ఏకనా మిక్ ఎక్స్ పిండేచర్ బాగా పెరిగింది.సోషల్ ఎక్స్ పిండేచర్.ఇన్ ఫ్రా ఎక్స్ పిండేచర్ భారీగా చేశారు కాబట్టే రాష్ట్ర ఆదాయం ప్రతి ఏటా పెరుగుతూ వచ్చింది.ప్రతి ఏడాది డబుల్ డిజిట్ గ్రోత్ రేట్ సాధించగలిగింది .అందుకే తెలుగుదేశం పాలనా కాలాన్ని స్వర్ణయుగంతోపోల్చడం జరిగింది .గుప్తుల యుగంలో ప్రజలు ఎంత సంతోషంగా వున్నారో అదే చంద్రబాబు పాలనలో ప్రజలు అంతే సంతోషంగా వున్నారు. కుటిల రాజకీయాలకు కుప్ప కూల్చిన రాష్ట్రాన్నిపడకుండా భుజం కాచిన నాయకుడు చంద్రబాబు. విభజన తరువాత భవిష్యత్ అన్నపదాన్ని తలవడానికి భయపడింది రాష్ట్ర ప్రజానీకం.దిక్కు మొక్కు లేకుండా అనాధగా ఉన్న అవశేష ఆంధ్రప్రదేశ్ ను అక్కున చేర్చుకొని పునాధిలేని రాష్ట్రానికి పునాది వేశారు.మనోధైర్యం తప్ప ఆ రోజు ఏమి లేదు.రాజధాని లేదు. ఎక్కడ నిర్మించాలో తెలియదు. ఆదాయం లేదు. ఎంత రావచ్చన్న అంచనా లేదు.ఎక్కడ కూర్చోవాలో తెలియదు అంతు పట్టని ఆలోచనతో.అచెంచల విశ్వాసంతో ఉద్వేగాన్ని ఆలోచన వైపు మళ్లించి ప్రజలు కలలు గన్న సుభిక్ష రాష్ట్రం వైపు తొలి అడుగు వేశారు చంద్రబాబు.ఆ కష్ట ఫలితమె రాష్ట్రాన్ని అన్నీ రంగాల్లో అగ్రగామిగా నిలిపింది.రాష్ట్రాభివృద్ధి ఎంత ముఖ్యమో.ప్రజా సంక్షేమం కూడా అంతే ముఖ్యమని గ్రహించి సమదృష్టితో ప్రజా సంక్షేమాన్ని కాంక్షించకుండా జరిగేది అభివృద్ధే కాదని ప్రగతికి నిజమైన అర్థాన్నిచ్చే ది జన సంక్షేమని నిరూపించారు.సమీ కృత అభివృద్ధి భావన ఆదర్శ మై రాష్ట్ర ముఖచిత్రం మారిపోయింది.ప్రజలు సంతోషంగా వుండాలన్నది చంద్రబాబు అభిలాష.అందుకే తరచూ హ్యాపీనెస్ ఇండెక్స్ గురించి మాట్లాడు తుంటారు ఆయన.2029 విజన్ డాక్యుమెంట్ లో హ్యాపీనెస్ ఇండెక్స్ ను ప్రత్యేకంగా చేర్చారు.దాని ఫలితంగానే వరల్డ్ హ్యాపీనెస్ ఇండెక్స్ రిపోర్టు ప్రకారం ఆంధ్రప్రదేశ్ 72 వ ర్యాంకు సాధించింది.గ్రామాల్లో సామాజికాభివృద్ధి,సుపరిపాలన,సమస్యలనుండి త్వరగా బయటపడగలగడం,జీవన ప్రమాణాలు వంటి అంశాలను పరిగణించి రాష్ట్ర ప్రజల సంతోష స్థాయిని అంచనా వేయగా ఆంధ్రప్రదేశ్ సాధించిన హ్యాపీనెస్ స్కోర్ 5,368, 2017 వరల్డ్ హ్యాపీనెస్ రిపోర్టు కోసం అధ్యయనం చేసిన 155 దేశాలలో 122 వ ర్యాంకు దక్కిన భారత్ సాధించిన స్కోర్ 4.315మాత్రమే .అంటేమన దేశంలోని మిగతా రాష్ట్రాల ప్రజలకంటే.5.273 స్కోరు తో ఉన్న చైనా.5.269 స్కోరు సాధించిన పాకిస్తాన్.5.011 స్కోరు వచ్చిన భూటాన్.4.962 స్కోరుతో ఉన్న నేపాల్ ప్రజలకంటే మన ఆంధ్రప్రదేశ్ ప్రజలు అంతర్జాతీయ ప్రమాణాల సాక్షిగా సంతోషంగా వున్నారని తేలింది. తెలుగుదేశం అయిదేళ్ళ పాలనలో రోడ్ల పై ప్రజల ఆందోళనలు లేవు, హింసాత్మక సంఘటనలు, ఘోరాలు, నేరాలు లేవు, హత్యలు, హత్యాచారాలు, కక్ష సాధింపులు, ధర్నాలు లేవు,సమ్మెలు లేవు, కరెంటు కోతలు లేవు,రైతు ఆత్మహత్యలు లేవు, విత్తనాల కొరత,ఎరువుల కొరతలేదు, ఎంత ఆర్థిక ఇబ్బందులలో వున్నా నిబద్ధతో ఆర్థిక క్రమశిక్షణ ద్వారా ఉద్యోగుల జీతాలు నెలలో మొదటి వారంలోనే చెల్లింపులు జరిగాయి.అయిదేళ్ల నాగార్జున సాగర్ నుండి చుక్కనీరు కిందికి రాక పోయినా పట్టి సీమ నిర్మించి నదుల అనుసంధాన ఆశయాన్ని నెరవేర్చి డెల్టా ను,రాయలసీమను ఆదుకొని అనూహ్యమైన దిగుబడులు సాధించడం మరో అద్భుతం. చంద్రబాబు పాలనలో రాష్ట్రం ఆ విధంగా అభివృద్ధి చెందింది. రాష్ట్రం ప్రపంచంలో ఎట్రాక్టీవ్ సెంటరుగా, డిస్టనేషన్ సెంటర్ గా ఎదిగింది. 17 సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సాధనలో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే నాలుగో స్థానంలో నిలిచింది.పారిశ్రామికంగా పునాదులు లేని రాష్ట్రం సులభతర వాణిజ్యంలో దేశంలో మొదటి స్థానాన్ని కైవసం చేసుకోవడం చిన్న విషయం కాదు.మహారాష్ట్ర,తమిళనాడు,గుజరాత్ వంటి అగ్రశ్రేణి రాష్ట్రాల పోటీని తట్టుకొని మొదటి స్థానం చేజిక్కించుకోవడానికి ఎంత కృషి అవసరమో వేరే ప్రత్యేకించి చెప్పనక్కర లేదు. సరికొత్త ప్రణాళిక లు రచించి, ఆదాయ వనరులు పెంచి రాష్ట్రభవిష్యత్ తీర్చిదిద్దడం కోసం చంద్రబాబు ప్రభుత్వం చెయ్యని కష్టం లేదు. జగన్ ప్రభుత్వం ప్రజల జీవనప్రమాణాలు దెబ్బతీసి వారి జీవితాలు దుర్భరం చేశారు. మరో పక్క ఆర్థిక వ్యవస్థను ఛిన్నా భిన్నం చేసి నాలుగేళ్లలో రాష్ట్రాన్ని అప్పుల కుప్పచేశారు. మార్కెట్‌లో అప్పు దొరకని పరిస్తితి. కేంద్రం ఇచ్చే డబ్బులు మీద, అప్పులు మీద. ప్రజలపై భారాలు వేయడం మీద ఆధారపడి ప్రభుత్వాన్ని నడుపుతున్నారు. జగన్ పాలనలో అభివృద్ధి నిల్, అవినీతి ఫుల్. ఇసుక మాఫీయా, గనుల మాఫీయా, భూ మాఫీయా, మద్యం మాఫీయా రాష్ట్రాన్ని కొండశిలువల్లా చుట్టేసి దోపిడి చేస్తున్నారు. ప్రభుత్వానికి రావాల్సిన




రిసోర్సును మాఫియా దోసేస్తుంది. రాష్ట్రం మాఫియాల పాలైంది. ఇది ప్రజాస్వామ్య పరిపాలన కాదు. క్లెప్టోక్రసీ (రూల్ బై రాంపెట్ కరప్షన్) ప్రజలను వేధించి సహజ వనరులను దోచే అవినీత పరుల రాజ్యం ఇది. సహజవనరుల దోపిడిలో గనుల గజనీల్లా పెట్రెగి పోతున్నారు. పోలీసు వ్యవస్థను నిర్వీర్యం చేశారు. ప్రజలను మభ్యపెట్టి. వంద అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి కొన్ని శతాబ్దాల కిందట మహ్మద్ బిన్ తుగ్లక్ పాలనను తలపిస్తూ ప్రజల భవిష్యత్ తో ఆడుకొంటున్నారు. జగన్ పరిపాలనా తీరును పరిశీలించిన వారికి రాష్ట్ర భవిష్యత్తు పట్ల ఆవేదన.ఆందోళన కలగక మానదు. తుగ్లక్ కూడా ఆరోజు రాజధాని మార్చడం, తాను అనుకొన్నదల్లా చేసి ఆర్థిక వ్యవస్థను ఛిన్నా భిన్నం చేసారు. తుగ్లక్ కూడా ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసుకోవాలని, తద్వారా దేశాన్ని అభివృద్ధి చేయాలనుకోలేదు. తాను ఏది అనుకొన్నాడో అదే చెయ్యడంతో ఆ దేశం దివాలాతీసి పతనం అయింది. తుగ్లక్ పరిపాలనకు శ్రీకారం చుట్టి రాజధాని మార్చడానికి సిద్ధపడి రాజధాని నిర్మాణం నిలిపివేయడం. ఆదాయం పెంచేందుకు చర్యలు చేపట్టక పోవడంతో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ పతనం కావడానికి మూలకారకుడు అయ్యారు జగన్. తుగ్లక్ ఏ విదంగా మొండిగా నిర్ణయాలు తీసుకొన్నాడో ఆ విధంగా ట్రెజరీ కాళీ చేశారు. అందుకే తెలుగుదేశం పాలన గుప్తుల నాటి స్వర్ణయుగం అని, జగన్ పరిపాలన ముమ్మాటికి మహమ్మద్ బిన్ తుగ్లక్ పరిపాలన అని ప్రజలే అంటున్నారు.

## వైసీపీ అరాచక శక్తులకు అడ్డాగా రాష్ట్రాన్ని మార్చారు: కోండ్రు



వైసీపీ ప్రభుత్వంలో బీసీలపై దాడులు, హత్యలు, అత్యాచారాలు రాష్ట్రంలో పెచ్చుమీరతున్నాయని, అరాచక శక్తులకు అడ్డాగా ఆంధ్రప్రదేశ్ ను మార్చారని మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ రాజాం నియోజకవర్గం ఇన్చార్జి కోండ్రు మురళీమోహన్ వైసీపీ ప్రభుత్వం పై ధ్వజమెత్తారు.బాపట్ల జిల్లా, రేపల్లె నియోజకవర్గం, చెరుకుపల్లి మండలం, ఉప్పాలవారి పాలెం లో ఉప్పాల అమర్నాథ్ గౌడ్ అనే పదవ తరగతి చదువుతున్న విద్యార్థిపై దాడి చేసి, పెట్రోల్ పోసి తగలబెట్టే దుశ్చర్యను తీవ్రంగా కోండ్రు తీవ్రంగా ఖండించారు. తండ్రి లేని కుటుంబానికి మగదిక్కుగా ఉంటూ,తన సోదరికి సహకారం అందిస్తూ పదవ తరగతి చదువుకుంటున్నాడని, వెంకటేశ్వర రెడ్డి తన అనుచరులు కలిసి తన సోదరిని పలుమార్లు వేధిస్తుంటే తట్టుకోలేక రెండు మూడు పర్యాయాలు వారిని అడ్డుకొని గట్టిగా నిలదీసి ఈ విషయాన్ని గ్రామ పెద్దల దృష్టికి, కుటుంబం దృష్టికి తీసుకెళ్లి మాకు రక్షణ కల్పించమని అడిగినందుకు, పగబట్టి అడ్డుకున్నదే కాకుండా మా కుటుంబం దృష్టికి తీసుకెళ్తావా అనే ఆక్రోశంతో, ట్యూషన్‌కి వెళ్లి వస్తున్న అమర్నాథ్ గౌడ్‌ని దారికాసి, కాళ్లు చేతులు కట్టేసి, పెట్రోలు పోసి తగలబెట్టడం అనేది వైసీపీ రాక్షస క్రీడలకు నిదర్శనం అన్నారు. రాష్ట్ర ప్రజలందరూ ముక్తకంఠంతో ఇలాంటి దుశ్చర్యను ఖండిస్తున్నా రాష్ట్రహోం శాఖ, సీఎం జగన్ మోహన్ రెడ్డి గానీ, గౌడ సామాజిక వర్గానికి చెందిన బీసీ మంత్రి జోగి రమేష్ గాని స్పందించకపోవడం విచారకరం అని అన్నారు. జోగి రమేష్ బీసీ అని చెప్పుకోవడం బీసీ సమాజానికే తలవంపులు అని అన్నారు. జోగి రమేష్ గౌడ్ ఈ ఘటనపై బాధ్యత వహిస్తూ తన మంత్రి పదవికి తక్షణమే రాజీనామా చేయాలని కోండ్రు డిమాండ్ చేశారు. రాష్ట్ర హోం మంత్రి మహిళ అయ్యుండి కనీసం స్పందించక పోవడం ఏంటని కోండ్రు ప్రశ్నించారు. ఈ హత్యకు కారకులైన వెంకటేశ్వర రెడ్డి అతని అనుచరులను తక్షణమే అరెస్టు చేసి శిక్ష వెయ్యాలని కోండ్రు డిమాండ్ చేశారు. రాష్ట్రంలో మళ్లీ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తేనే రాష్ట్రంలో శాంతి భద్రతలు అదుపులోకి వచ్చి రాష్ట్రానికి స్వర్ణయుగం వస్తుందని కోండ్రు మురళీమోహన్ అన్నారు.

# రాష్ట్రంలో పూర్తిగా క్షీణించిన శాంతిభద్రతలు

**సత్యసాయి జిల్లా బత్తలపల్లిలో వైసీపీ నేతల దాడిలో టీడీపీ కార్యకర్త సాకే రామయ్య మృతి బాధాకరం పల్నాడులో ఉన్నం లక్ష్మీనారాయణపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం: అచ్చెన్నాయుడు**

ప్రతిపక్ష టీడీపీ నాయకులు, కార్యకర్తలపై అధికార మదంతో వైసీపీ నేతలు దమనకాండకు పాల్పడుతూనే ఉన్నారని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు ఆగ్రహించారు. శ్రీ సత్యసాయి జిల్లా బత్తలపల్లిలో వైసీపీ శ్రేణులు రాళ్లు. కర్రలతో చేసిన దాడిలో టీడీపీ కార్యకర్త సాకే రామయ్య మృతి చెందడం అత్యంత బాధాకరమని మంగళవారం. ఒక ప్రకటనలో అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. వైసీపీ నేతల దుశ్చర్యను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రామయ్య మరణానికి కారకులపై తక్షణమే చర్యలు తీసుకోవాలి. అదేవిధంగా పల్నాడు జిల్లా కారంపూడి టీడీపీ మండల అధ్యక్షుడు ఉన్నం లక్ష్మీనారాయణ. సైదాపై వైసీపీ నేతలు హత్యాయత్నానికి పాల్పడటాన్ని తీవ్రంగా



ఖండిస్తున్నాం. చింతపల్లికి చెందిన లక్ష్మీనారాయణ కారంపూడి బస్టాండ్ సెంటర్లో ఉండగా పథకం ప్రకారం వైసీపీ నాయకులు హత్యాయత్నానికి దిగారు. రాష్ట్రంలో రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలు చేస్తున్న జగన్ రెడ్డి.. తమ అవినీతి, అక్రమాలను, విధ్వంసాన్ని ప్రశ్నించిన టీడీపీ నేతలు, కార్యకర్తలే లక్ష్యంగా భౌతిక దాడులు చేస్తూ హతమారుస్తున్నారు. శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయనేందుకు రాష్ట్రంలో జరుగుతున్న వరుస సంఘటనలే నిదర్శనం. తన సోదరిని వేధిస్తున్నారని ప్రశ్నించినందుకు పదో తరగతి చదివే అమర్ నాథ్ అనే బాలుడ్ని సజీవ దహనం చేశారు. కత్తిపోట్లు, హత్యలు, సజీవ దహనాలు, అత్యాచారాలు నిత్యకృత్యంగా మారాయి. హింసనే ఆయుధంగా చేసుకున్న వైసీపీకి బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్న విషయాన్ని గమనించాలని అచ్చెన్నాయుడు హితవు పలికారు.

# తెచ్చిన అప్పులు ఎటు పోతున్నాయి?

- **కాగ్ బయటపెట్టేవరకు ఏప్రిల్‌లో తెచ్చిన రూ.23,548కోట్ల అప్పు వివరాలు ఎందుకు బయటపెట్టలేదు?**
- **ఆర్బీఐ ద్వారా తెచ్చిన రూ.6వేల కోట్లుకాక, మిగిలిన రూ.17వేల కోట్లు ప్రభుత్వం ఏం చేసింది?**
- **9 నెలల కాలానికి కేవలం రూ.30,271కోట్ల అప్పుకి మాత్రమే కేంద్రం అనుమతి**
- **రాష్ట్ర ప్రభుత్వం ఒక్కనెలలోనే రూ.23,548కోట్ల అప్పుచేయాల్సిన అత్యవసరం ఏమిటి?**
- **అసెంబ్లీకి చెప్పకుండా, ప్రజలకు తెలియకుండా, దొడ్డిదారిన తెస్తున్న అప్పుల్ని ప్రభుత్వం దేనికి ఖర్చు పెడుతోందో ఆర్థికమంత్రి బుగ్గన సమాధానం చెప్పాలి**
- **రాష్ట్రప్రభుత్వం అడ్డగోలుగా చేస్తున్న అప్పులపై కేంద్ర ఆర్థికమంత్రి తక్షణమే దృష్టిపెట్టాలి**
- **టీడీపీ అధికార ప్రతినిధి నీలాయపాలెం విజయ్‌కుమార్**



ఈ ఆర్థికసంవత్సరం ఏప్రిల్ నెలలో రాష్ట్రంలోని జగన్ ప్రభుత్వం రూ.23,548కోట్ల అప్పు చేసినట్టు కాగ్ నివేదిక స్పష్టం చేసిందని, ఈ అప్పు ఎలా, ఎక్కడ తీసుకొచ్చారో, ఆ సొమ్మంతా దేనికి ఖర్చుపెట్టారో పాలకులు సమాధానం చెప్పాలని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి నీలాయపాలెం విజయ్ కుమార్ డిమాండ్ చేశారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఏప్రిల్ లో జగన్ ప్రభుత్వం తీసుకొచ్చిన రూ.23,548కోట్ల అప్పులో ఆర్బీఐ ద్వారా తెచ్చింది కేవలం రూ.6వేల కోట్లు మాత్రమేనన్నారు. మిగిలిన రూ.17వేల కోట్లు ఏమయ్యాయో. ఎటుపోయాయో ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఏప్రిల్ లో జగన్ సర్కార్ చేసిన రూ.23,548 కోట్ల అప్పుల్లో ఆర్బీఐ అనుమతితో తీసుకొచ్చింది కేవలం రూ.6వేల కోట్లు మాత్రమే. కాగ్ నివేదిక మాత్రం ఏపీ ప్రభుత్వం ఏప్రిల్‌లో చేసిన అప్పు రూ.23,548 కోట్లుగా తేల్చింది. ఆర్బీఐ ద్వారా తీసుకొచ్చిన అప్పుపోగా మిగిలిన రూ.17 వేల కోట్లు ఎలా, ఎక్కడినుంచి అప్పు తెచ్చారో పాలకులు సమాధానం చెప్పాలి. 9నెలల కాలానికి రూ.30,271కోట్ల అప్పులకు మాత్రమే రాష్ట్రప్రభుత్వానికి కేంద్రం అనుమతిచ్చింది. ఆ ప్రకారం ప్రతినెలా రూ.3,300కోట్ల అప్పుకు మాత్రమే ప్రభుత్వానికి అనుమతిఉంది. ఏప్రిల్, మే, జూన్ నెల (ఇప్పటి వరకు)ల్లో ఆర్బీఐ ద్వారా జగన్ ప్రభుత్వం రూ.20,500 కోట్ల అప్పుతెచ్చింది. కాగ్ బయటపెట్టిన రూ.23,548కోట్ల అప్పు వివరాలు రహస్యంగా ఉంచడంలోని ఆంతర్యం ఏమిటో ప్రభుత్వం సమాధానం చెప్పాలి. ఆ మొత్తం సొమ్ములో కాగ్ ఒక లెక్క చెబుతుంటే, రిజర్వ్ బ్యాంక్ రూ.6వేల కోట్లు మాత్రమే అంటోంది. దీనిపై వాస్తవాలు ఏమిటో ప్రభుత్వమే చెప్పాలి. ప్రజలకు, కాగ్ వంటి సంస్థలకు తెలియకుండా జగన్మోహన్ రెడ్డి ఇష్టానుసారం అప్పులుచేస్తూ, ఆ సొమ్ముని ఎటు మళ్లిస్తున్నారు. 9నెలల అప్పుని కేవలం ఒకనెలలోనే చేయాల్సిన అవసరం ఏమొచ్చింది. రూ.23,548కోట్ల అప్పు సొమ్ముని ఖర్చుపెట్టినట్టు కూడా ప్రభుత్వం చెబుతోంది. ఎక్కడ, దేనికి ఖర్చుపెట్టారనే వివరాల్ని మాత్రం బహిర్గతం చేయడం లేదు. ఏప్రిల్ నెలలో ప్రభుత్వానికి రమారమి రూ.10 వేల కోట్ల ఆదాయం వస్తే, రిజర్వ్ బ్యాంక్ అనుమతి ప్రకారం రూ.3వేల కోట్ల అప్పుకి మాత్రమే అనుమతి ఉంటే, జగన్మోహన్ రెడ్డి సర్కార్ రూ.23వేల కోట్లు చూపుతోంది. అదనంగా అప్పులు తేవడానికి జగన్ సర్కార్ మరలా ఏ దొడ్డి దారిలో వెళ్లింది? ఎక్కడి ఆస్తులు తాకట్టు పెట్టిందనే వివరాల్ని ప్రజల ముందు ఉంచాలని ఆర్థికమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డిని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఆర్బీఐకి తెలియకుండా తీసుకొచ్చిన రూ.17వేలకోట్ల అప్పు సొమ్ముని దేనికి ఖర్చు పెట్టారో జగన్ ప్రభుత్వం సమాధానం చెప్పాలి? అసెంబ్లీకి చెప్పకుండా, ప్రజలకు తెలియ కుండా, ప్రభుత్వం దొడ్డిదారిన తెస్తున్న అప్పుల్ని దేనికి ఖర్చుపెడుతోందో ఆర్థికమంత్రి సమాధానం చెప్పాలని విజయకుమార్ డిమాండ్ చేశారు. ఆస్తులు తాకట్టు పెట్టుకొని ఏపీ ప్రభుత్వానికి ఎలాంటి రుణాలు ఇవ్వవద్దని ఇప్పటికే ఆర్బీఐ స్పష్టంగా చెప్పింది. ఈ నేపథ్యంలో జగన్ ప్రభుత్వం ఏ వక్ర మార్గాల్లో వేటిని తాకట్టు పెట్టి ఆర్బీఐ చెప్పిందానికి విరుద్ధంగా రూ.17వేలకోట్ల అప్పు ఎలా తెచ్చిందో ఆర్థికమంత్రి చెప్పాలి. టీడీపీ నేత యనమలరామకృష్ణుడు రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై మాట్లాడితే ఆయన వ్యాఖ్యలన్నీ అబద్ధాలని చెప్పిన బుగ్గన అప్పుల్లోని గుట్టుమట్లపై ఎందుకు నోరువిప్పరు? ప్రజల ఆస్తులు, ప్రభుత్వ ఆస్తులు తాకట్టుపెట్టి, ఇష్టానుసారం అప్పులు చేయడం ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధమని బుగ్గనకు తెలియదా? అసెంబ్లీకి చెప్పక, మీడియాకు చెప్పకుండా, ప్రజలకుతెలియకుండా రహస్యంగా అప్పులు తెచ్చి, ఆ సొమ్ముని ఏంచేస్తున్నారు? రూ.5,800కోట్లను ఏపీ ప్రభుత్వం కేపిటల్ ఎక్స్ పెండేచర్ కింద ఖర్చు పెట్టినట్టు చెబుతోంది. రాష్ట్రంలో ఎక్కడ ఏ ప్రాజెక్ట్ లు కట్టారో, ఎలాంటి మౌలిక వసతులు కల్పించారో చెప్పకుండా రూ.5,800 కోట్లను కేపిటల్ ఎక్స్‌పెండేచర్‌లో ఎలా చూపుతారు? రూ.17వేల కోట్లను రెవెన్యూ ఎక్స్‌పెండేచర్ కింద ఖర్చుపెట్టినట్టు ప్రభుత్వం చెబుతోంది. ఒక్క నెలలో ప్రభుత్వానికి రూ.17వేలకోట్ల ఖర్చు అయ్యిం దా? మీరుచెప్పిన ప్రకారమే పెట్టిన ఖర్చుల వివరాల్ని బడ్జెట్లో ఎందుకుచూపరు? ప్రభుత్వానికి వస్తున్న ఆదాయం.. పెడుతున్న ఖర్చుల వివరాల్ని ఎప్పటికప్పుడు ఎందుకు ప్రజలముందు ఉంచరు? 2023-24లో రూ.54 వేల కోట్ల అప్పులు తెచ్చిన జగన్ సర్కారుకి ఇప్పుడు ఉన్నపళంగా ఒక్క నెలలోనే రూ.23,548కోట్ల అప్పు తీసుకోవాల్సిన అత్యవసరం ఏమొచ్చింది? రూ.23,548 కోట్లలో ఆర్బీఐకితెలియకుండా తీసుకొచ్చిన అప్పు రూ.17వేలకోట్లు ఏమయ్యాయి? ఈ వ్యవహారంపై బుగ్గన స్పందించాల్సిందే. ప్రభుత్వం ఇష్టమొచ్చినట్టు వ్యవహరిస్తుంటే, బాధ్యతగల అధికారులు ఏంచేస్తున్నారు? రూ.17వేల కోట్లసొమ్ము ఎటుపోయిందో, ఏమైందో రాష్ట్ర ఆర్థికశాఖ ప్రధానకార్యదర్శి చెప్పాలి. ఎఫ్.ఆర్.బి.ఎమ్ నిబంధనలు అతిక్రమించి మరీ ప్రభుత్వం అప్పులుతెచ్చి దొడ్డిదారిని వాటిని స్వప్రయోజనాలకు మళ్లిస్తుంటే, బాధ్యతగల అధికారులు స్పందించరా? జూన్ పూర్తికాకుండానే మూడునెలల కాలపరిమితికి (ఏప్రిల్, మే, జూన్) ఇచ్చిన అప్పుకి మించి అధికంగా అప్పుతీసుకోవడం ఎలాసాధ్యమైంది? రాష్ట్రప్రభుత్వ అప్పులపై కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్ తక్షణమే దృష్టి పెట్టాలి. అప్పులకుప్పగా మారిన రాష్ట్రాన్ని, ఆదాయం లేక ప్రభుత్వ దోపిడీతో సర్వం కోల్పోతున్న రాష్ట్రప్రజల్ని ఆదుకోవాలి.

జగన్ సర్కార్ కు నిబంధనలకు మించి అప్పులు ఇస్తున్న సంస్థలు ఏవి.. ఎందుకిస్తున్నాయనే పూర్తి సమాచారం నిర్మలాసీతారామన్ తెలుసు కోవాలి. అప్పుల కుప్పగామారిన రాష్ట్రాన్ని కాపాడి, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న జగన్ సర్కార్ పై కేంద్ర ఆర్థికమంత్రి తక్షణమే చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వ ఉద్యోగులకు, ప్రతిపక్ష పార్టీలకు చెందిన ప్రజ ప్రతినిధులకు సక్రమంగా జీతాలు ఇవ్వకుండా ఆర్థికపరిస్థితి బాగోలేదని కుంటిసాకులు చెబుతున్న వైసీపీ ప్రభుత్వం, వేలకోట్ల అప్పుల్ని ఏంచేస్తోంది? ఏఅవసరాలకోసం దుర్వినియోగం చేస్తోందనే పూర్తిసమాచారాన్ని కేంద్ర ఆర్థికమంత్రి తక్షణమే రాబట్టాలిలని విజయ్ కుమార్ విజ్ఞప్తిచేశారు.

చైతన్యరథం

# జగన్ అవినీతి సొమ్ము జనానికి పంచుతాం

- ఇడుపులపాయ బంకర్లు బద్దలు కొడదాం
- సంపద సృష్టించి సంక్షేమం అందిస్తాం
- జోన్-2 చైతన్య రథయాత్ర ప్రారంభ సభలో యనమల ప్రకటన



ఉంగుటూరు: జగన్ అవినీతితో దోచుకొని, దాచుకున్న డబ్బుని వెలికితీసి మరీ సంక్షేమ పథకాలు అమలు చేస్తామని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు, శాసనమండలి ప్రతిపక్ష నేత యనమల రామకృష్ణుడు ప్రకటించారు. తండ్రి ముఖ్యమంత్రిగా ఉన్నపుడే లక్ష కోట్లు దోచుకున్న ఘనుడు జగన్ రెడ్డి అని ఆయన విమర్శించారు. గత నాలుగేళ్ల వైసీపీ పాలనలో ప్రకృతి వనరులను కొల్లగొట్టి జగన్ ఏటా లక్ష కోట్లు దోచుకున్నాడని యనమల ఆరోపించారు. టిడిపి ఇటీవల మినీ మేనిఫెస్టోలో ప్రకటించిన సంక్షేమ పథకాలు ఎలా అమలు చేస్తారని వైసీపీ నేతలు వేస్తున్న ప్రశ్నలకు యనమల ధీటైన సమాధానమిచ్చారు. జోన్-2 టిడిపి పరిధిలో టిడిపి చైతన్య రథయాత్ర ఏలూరు జిల్లా ఉంగుటూరు నియోజకవర్గం నిడమర్రు మండలం క్రొవ్విడి శివారు బాహోజి పాలెంలో ప్రారంభమైంది.

ఈ సందర్భంగా జరిగిన సభలో యనమల రామకృష్ణుడు మాట్లాడుతూ రాష్ట్రాన్ని దివాళా తీయించి దోచుకున్న సొమ్మును ఇడుపులపాయ బంకర్లలో జగన్ దాచుకున్నాడని ఆరోపించారు. టిడిపి అధికారంలోకి రాగానే ఇడుపులపాయ బంకర్లు బద్దలు కొట్టి మరీ పేదలకు పంచుతామని ఆయన ప్రకటించారు. పేదలను ధనికులుగా మార్చడమే లక్ష్యంగా చంద్రబాబు నాయుడు, టిడిపి పని చేస్తున్నారని చెప్పారు. సంక్షేమ పథకాల అమలుకు శ్రీకారం చుట్టిందే టిడిపి అన్నారు. సంక్షేమ పథకాల అమలుకు ఆద్యులు స్వర్గీయ ఎన్టీఆర్ అయితే.. దానిని కొనసాగించింది చంద్రబాబు అని ఆయన గుర్తు చేశారు. వచ్చే ఎన్నికలలో యువతకు 40 శాతం సీట్లు కేటాయించేందుకు టిడిపి సిద్ధంగా ఉందన్నారు. యువగళం పేరిట నిరుద్యోగ యువతకు రూ.3 వేల భృతి ఇస్తామని, పరిశ్రమలు, కంపెనీలు తెచ్చి రానున్న ఐదేళ్లలో 20లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పారు. మహిళలు, రైతులు, యువత, బలహీన వర్గాల సంక్షేమానికి మినీ మేనిఫెస్టో ఇచ్చామని, భవిష్యత్తులో అన్ని వర్గాల సంక్షేమానికి మరిన్ని పథకాలు ప్రకటిస్తామని చెప్పారు. టిడిపి మినీ మేనిఫెస్టోపై కొన్ని వర్గాల్లో అపోహలు సృష్టించేందుకు వైసీపీ చేస్తున్న యత్నాలను ఆయన తప్పుబట్టారు. టిడిపి హయాంలో ఎస్సీలకు అమలు చేసిన 27 పథకాలను జగన్ రద్దు చేసాడని మండిపడ్డారు. కేంద్రం ఇస్తున్న నిధులు కూడా జగన్ దారి మళ్ళించాడని ఆయన ఆరోపించారు. లక్షల కోట్ల అప్పులు తెచ్చిన జగన్ ఆ భారాన్ని ప్రజలపై మోపి,నిధుల్ని మాత్రం సొంతఖజానాకు మళ్ళించుకున్నాడని ఆరోపించారు. జగన్ మాదిరి అప్పులు చేయాల్సిన దుస్థితి టిడిపికి లేదని, సంపద సృష్టించి మరీ పేదలకు పంచడం టిడిపికి తెలుసని యనమల చెప్పారు.

విద్యుత్ చార్జీల పెంపు, విద్యుత్ కోతలపై ఆయన మండిపడ్డారు. ఆక్వా రైతాంగంతో పాటు అన్ని వర్గాల ప్రజలు విద్యుత్ సమస్యలతో ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. టిడిపి అధికారంలోకి రాగానే విద్యుత్ చార్జీలు తగ్గిస్తామని ప్రకటించారు. టిడిపి చైతన్య రథయాత్ర ప్రారంభానికి జిల్లా టిడిపి అధ్యక్షులు, ఉంగుటూరు టిడిపి ఇంఛార్జి గన్ని వీరాంజనేయులును అభినందించారు.

సభకు అధ్యక్షత వహించిన ఏలూరు జిల్లా టిడిపి అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు మాట్లాడుతూ వైసీపీ వైఫల్యాలను చాటి చెబుతూ ప్రజలలో చైతన్యం తెచ్చేందుకు జోన్-2 పరిధిలో చైతన్య రథయాత్రను ఉంగుటూరు నియోజకవర్గంలో ప్రారంభించుకోవడం తనకు గర్వకారణమని అన్నారు. మహాశక్తి, తల్లికి వందనం, అన్నదాత, బిసిలకు రక్షణ చట్టం, యువగళం, దీపం, ఇంటింటికీ మంచినీటి కుళాయి, పూర్ టు రిచ్ పథకాల గురించి ఆయన వివరించారు. ఐదేళ్ల టిడిపి పాలనలో ఉంగుటూరులో చేసిన అభివృద్ధిని, అమలు చేసిన సంక్షేమ పథకాలను ఆయన వివరించారు. చంద్రబాబునాయుడు సతీమణి భువనేశ్వరి జన్మదిన సందర్భంగా సభికులతో చప్పట్లు కొట్టించి శుభాకాంక్షలు చెప్పారు.

టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు, రాజమహేంద్రవరం రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ సంక్షేమానికి చిరునామా తెలుగుదేశం అని చెప్పారు. నాడు రెండు రూపాయలకే కిలో బియ్యం, సగం ధరకే జనతా వస్త్రాలు, పేదలకు పక్కా ఇళ్ళు ఎన్టీఆర్ అందించారని గుర్తు చేశారు. అదే బాటలో సంక్షేమ పథకాల అమలుకు చంద్రబాబు కొత్త ఒరవడి తెచ్చారని చెప్పారు. మినీ మేనిఫెస్టోలో ఇప్పుడు చంద్రబాబు ఇచ్చిన హామీలు సంక్షేమ పథకాల అమలులో కొత్త చరిత్ర సృష్టించబోతోందని అన్నారు. వైసీపీ చేతగాని పాలన కారణంగా రాష్ట్రం అధోగతి పాల్కెందన్నారు. రోడ్లు అధ్వాన్నంగా తయారయ్యాయన్నారు. టిడిపి హయాంలో నిర్మించిన టిడ్కో ఇళ్ళ పంపిణీలో కూడా వైసీపీ పాలకులు అక్రమాలకు పాల్పడ్డారని మండిపడ్డారు. టిడిపి హయాంలో దీపం పథకంలో గ్యాస్ కనెక్షన్లు ఇచ్చారని, ఇప్పుడు వైసీపీ పాలనలో సిలిండర్ రూ.1200కు చేరడంతో మళ్ళీ కట్టెల పొయ్యిలపై ఆధారపడే దుస్థితి వచ్చిందన్నారు. అందుకే ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తామని చంద్రబాబు ప్రకటించారని చెప్పారు. జగన్ లాంటి దరిద్రపు ముఖ్యమంత్రిని దేశంలో ఎక్కడా చూడలేదన్నారు. వైసీపీ రాక్షస పాలనకు చరమగీతం పాడాలని పిలుపునిచ్చారు. 2014లో పశ్చిమ గోదావరి జిల్లాలో 15కు 15 సీట్లు టిడిపి కూటమిని గెలిపించారని, మళ్ళీ అదే చరిత్ర పునరావృతం చేయాలని గోరంట్ల పిలుపునిచ్చారు. శాసనమండలి మాజీ డిప్యూటీ ఛైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ బిసిలకు రాజకీయంగా ఉన్నత స్థానం కల్పించిందన్నారు. మినీ మేనిఫెస్టోలో వివిధ పథకాలను ఆయన వివరించారు. బిసిలకు రక్షణ చట్టం తెస్తామని చంద్రబాబు ప్రకటించడంపై బిసిలలో నూతనోత్సాహం వెల్లివిరుస్తోందని చెప్పారు.

టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు, పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప మాట్లాడుతూ వైసీపీ పాలనలో రాష్ట్రం అన్ని రంగాలలో అధోగతి పాల్కైన తరుణంలో ఈ రాష్ట్ర భవిష్యత్తుకు గ్యారంటీ ఇస్తూ టిడిపి మీ ముందుకు వచ్చిందన్నారు. నాడు ఎన్టీఆర్.. నేడు చంద్రబాబు ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పని చేశారని చెప్పారు. జగన్ పాలనలో దోపిడీరాజ్యంగా మారిందన్నారు. మళ్ళీ చంద్రబాబును ముఖ్యమంత్రిగా చేసుకోవడమే లక్ష్యంగా పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

మాజీ మంత్రి, తూర్పుగోదావరి జిల్లా టిడిపి అధ్యక్షులు కెఎస్ జవహర్ మాట్లాడుతూ టిడిపి మినీ మేనిఫెస్టోతో చంద్రబాబు సూపర్ సిక్స్ కొట్టారని అన్నారు. మహిళా సంక్షేమం టిడిపికే సాధ్యమని అన్నారు. నాడు అన్న ఎన్టీఆర్ ఆడపడుచులకు ఆస్థి హక్కు కల్పించారని, చంద్రబాబు నాయుడు సారధ్యంలో నాడు డ్వాక్రా గ్రూపుల ఏర్పాటుతో మహిళలకు ఆర్థిక స్వాతంత్ర్యం కల్పించారని చెప్పారు. ఇప్పుడు మినీ మేనిఫెస్టోతో మహిళలను మహాశక్తిగా తీర్చిదిద్దే పథకాలను ప్రవేశపెట్టారని చెప్పారు. ఈ మినీ మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకు వెళ్ళేందుకు ఈ చైతన్య రథయాత్రకు చంద్రబాబు శ్రీకారం చుట్టారని తెలిపారు.

మాజీ మంత్రి పీతల సుజాత మాట్లాడుతూ ఎక్కడ మహిళలు గౌరవించబడతారో ఆ సమాజం అభివృద్ధి చెందుతుందని, అదే స్ఫూర్తితో టిడిపి మహిళలను గౌరవిస్తూ ముందుకు సాగుతుందని చెప్పారు. మళ్ళీ చంద్రన్నను ముఖ్యమంత్రిని చేసుకునేందుకు మహిళలంతా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

పాలకొల్లు ఎమ్మెల్యే, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ నాలుగేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రం అధోగతి పాలయ్యిందని, ప్రజలు వచ్చే ఎన్నికలలో వైసీపీ పాలనకు చరమగీతం పాడేందుకు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. ఇప్పుడు రాష్ట్రంలో వైసీపీ వెంటిలేటరుపై ఉందన్నారు. భవిష్యత్తుకు గ్యారంటీ అంటూ చంద్రబాబు ప్రకటించిన మినీ మేనిఫెస్టోతో ఇక వైసీపీకి భవిష్యత్ లేకుండా పోతోందని చెప్పారు. చంద్రన్న మళ్ళీ ముఖ్యమంత్రిగానే శాసనసభలో అడుగుపెడతానని ప్రతినబూనారని, ఆ ప్రతిజ్ఞ నెరవేరడానికి మనం టిడిపి తరపున పోటీ చేసే ప్రతి అభ్యర్థిని మనం ఎమ్మెల్యేలుగా గెలిపించి పంపుదామని చెప్పారు.

మాజీ ఎంపి మాగంటి బాబు మాట్లాడుతూ రాష్ట్రాన్ని దోచుకుతినడమే లక్ష్యంగా జగన్ పాలన నడుస్తోందని మండిపడ్డారు. విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబు పాలన ఆవశ్యకతను ఇప్పుడు ప్రజలు గుర్తించారని చెప్పారు. తన కుమారుల మరణంతో తీవ్ర విషాదంలో ఉండి కూడా ప్రజా జీవితంలో కొనసాగుతున్నానని, ఎన్టీఆర్ సాక్షిగా తాను టిడిపిలోనే పని చేస్తానని చెప్పారు.

ఈ సభలో ఎమ్మెల్యే మంతెన రామరాజు, అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి రెడ్డి అనంతకుమారి, మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, మాజీ ఎమ్మెల్యేలు అయితాబత్తుల ఆనందరావు, పెందుర్తి వెంకటేష్, చింతమనేని ప్రభాకర్, ఎస్.వి.ఎస్.ఎన్. వర్మ, ఘంటా మురళి, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, గోపాలపురం టిడిపి ఇంఛార్జి మద్దిపాటి వెంకటరాజు, పోలవరం ఇంఛార్జి బొరగం శ్రీనివాస్, ఏలూరు ఇంఛార్జి బడేటి రాధాకృష్ణ, తాడేపల్లిగూడెం ఇంఛార్జి వలవల బాజ్జీ, మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, రాష్ట్ర టిడిపి అధికార ప్రతినిధి మోకా ఆనందసాగర్, రాష్ట్ర కార్యదర్శులు కోళ్ళ నాగేశ్వర రావు, దాసరి శ్యామచంద్ర శేషు, డొక్కా నాథబాబు, పెచ్చెట్టి బాబు, జోన్-2 టిడిపి మీడియా కోఆర్డినేటర్ బోళ్ళ సతీష్ బాబు, రాష్ట్ర శెట్టిబలిజ సాధికార సమితి సభ్యులు వీరవల్లి శ్రీనివాస్, నర్సాపురం పార్లమెంట్ తెలుగురైతు అధ్యక్షులు పాతూరి రామప్రసాద్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.



చైతన్యరథం

# బాషాది ముమ్మాటికీ ప్రభుత్వహత్యే

- లారీతో గుద్దించి చంపిన వైసీపీ నేతను తక్షణమే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలి
- మృతుడి కుటుంబానికి కోటి రూపాయల పరిహారం ఇవ్వాలి
- ఆ లారీ యజమాని ఎవరు?
- అతనిపై ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడంలేదు?
- సయ్యద్ రఫీ (టీడీపీ అధికారప్రతినిధి), మౌలానా ముస్తాక్ అహ్మద్ (టీడీపీ మైనారిటీసెల్ రాష్ట్రఅధ్యక్షులు)





నారాకోడూరు వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్న షేక్ హుస్సేన్ బాషా మృతి ప్రమాదవశాత్తూ జరిగింది కాదని, లారీతో గుద్దించి చంపేశారని టీడీపీ అధికారప్రతినిధి సయ్యద్ రఫీ ఆరోపించారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో మంగళవారం ఆయన టీడీపీ మైనారిటీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు మౌలానాముస్తాక్ అహ్మద్‌తో కలిసి విలేకరులతో మాట్లాడుతూ పత్తిపాడు నియోజకవర్గం రేటూరుకి చెందిన బాషా, ఉద్యోగరీత్యా నారాకోడూరు వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్నాడన్నారు. ఈ నెల 16వతేదీ రాత్రి 11.45 గంటల ప్రాంతంలో చెక్‌పోస్ట్ వద్ద ఆపాల్సిన లారీ (నంబర్ ఏపీ 4 వై 1783) ఆపకుండా ప్రభుత్వానికి కట్టాల్సిన రూ.10వేల ట్యాక్స్ కట్టకుండా ముందుకెళ్లిందన్నారు. ఆ లారీని ఆపడానికి బాషా తన ద్విచక్ర వాహనంపై వెంబడించాడు. బాధ్యతగల ఉద్యోగిగా నిబద్ధతతో బాషా ఆ లారీని ఆపే ప్రయత్నంచేశాడు. ఆ లారీ డ్రైవర్ మాత్రం నిర్లక్ష్యంగా బాషాపై నుంచి లారీని పోనిచ్చి, కొంతదూరం వెళ్లాక లారీని అక్కడే వదిలేసి పారిపో యాడు. అర్థరాత్రి వేళ ఘటన జరిగి, తెల్లారిన తరువాత చూసిన స్థానికులు అందరూ అది ప్రమాదం అనే భావించారు. టీడీపీ నేత, గుంటూరు జిల్లా పొన్నూరు మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్ జరిగిందేమిటో తెలుసుకునే ప్రయత్నం చేశారు. బాషా వెంబడించిన లారీ వైసీపీ నేతలదని, వారు చాలా కాలంగా ప్రభుత్వానికి కట్టాల్సిన పన్నులు సక్రమంగా కట్టకుండా దొడ్డి దారిన లారీల్లో సరకు రవాణా చేస్తున్నారని నరేంద్రకుమార్ తెలుసుకున్నారు. ప్రభుత్వానికి కట్టాల్సిన ట్యాక్స్ కట్టకుండా, ఆపాల్సినచోట ఆపకుండా లారీ ముందుకెళ్లబట్టే బాషా దాన్ని వెంబడించాడనికూడా తేలింది. ఆక్రమంలోనే వైసీపీ నేతలకు చెందిన లారీతో బాషాను ఢీకొట్టి దుర్మార్గంగా అతన్ని బలి తీసుకున్నారు. బాషా మరణం ముమ్మాటికీ ప్రభుత్వహత్యే. బాషాని లారీతో గుద్దించి చంపిన డ్రైవర్, లారీయజమానిపై ప్రభుత్వం ఎందుకుచర్యలు తీసుకోలేదు? లారీయజమాని అయిన సదరు వైసీపీనేత ఎవరో, అతనిపై ఎందుకు చర్యలు తీసుకోలేదో డీజీపీ సమాధానం చెప్పాలని రఫీ డిమాండ్ చేశారు. బాషా మృతిపై టీడీపీ నేతలు పోలీసుల్ని నిలదీయడంతో, పోలీసులు తప్పుడు బిల్లులు చూపి, లారీ యజమానుల్ని వెనకేసుకొచ్చే ప్రయత్నం చేశారు. నారాకోడూరు మార్కెట్ యార్డ్, దానిపరిధిలోని ఉద్యోగులకు సదరువైసీపీనేత బాగోతాలు తెలుసు. జగన్మోహన్ రెడ్డి అండతోనే అమాయకుడైన బాషాని లారీతోగుద్ది వైసీపీ నేతలు పొట్టన పెట్టుకున్నారు. టీడీపీ బాషాహత్యను వెలుగులోకి తీసుకురాకపోయి ఉంటే, పోలీసులు దాన్ని ప్రమాదంగానే చిత్రీకరించి చేతులు దులుపుకునేవారు. ఇలాంటి దుర్మార్గాల్ని ప్రోత్సహిస్తూ అమాయకుల్ని బలి తీసుకుంటున్న ముఖ్యమంత్రి బాషాకుటుంబానికి ఏం న్యాయం చేస్తారో చెప్పాలి. లారీతో గుద్దించి బాషాని చంపితే, సదరు లారీ డ్రైవర్‌పై, యజమానిపై చర్యలు తీసుకోవాల్సిన పోలీసులు కేసుని నీరుగార్చే ప్రయత్నం ఎందుకు చేశారో, ఎవరి ప్రోద్బలంతో చేశారో డీజీపీ సమాధానం చెప్పాలి. బాషా మరణం ముమ్మా టికీ ప్రభుత్వహత్యే. బాషా మరణంతో ఇద్దరు ఆడపిల్లలు తండ్రి లేనివారయ్యారు. అతని కుటుంబాన్ని ప్రభుత్వం ఎలా ఆదుకుంటుందో, కుటుంబ సభ్యులకు ఏం న్యాయం చేస్తారో చెప్పాలి. బాషా చనిపోతే పొన్నూరు వైసీపీ ఎమ్మెల్యే కనీస మానవత్వంతో కూడా స్పందించలేదు." అని రఫీ ఆగ్రహం వ్యక్తంచేశారు.

## నోరెత్తలేని దుస్థితిలే వైసీపీ ముస్లిం నేతలు

రాష్ట్రంలోని జగన్ ప్రభుత్వం ముస్లిం మైనారిటీలను బలితీసుకుంటూ, వారిని ఇంకా మోసగించే ప్రయత్నంచేస్తోందని టీడీపీ మైనారిటీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు మౌలానా ముస్తాక్ అహ్మద్ అన్నారు. జగన్ హయాంలో ముస్లింలపై జరిగే దారుణాలపై నోరెత్తలేని దుస్థితిలో వైసీపీలోని ముస్లిం నేతలున్నారన్నారు. 2007లో నంద్యాలలో నిర్మించిన మదర్సా భవనాన్ని, దాని పరిధిలోని వక్ఫ్ భూముల్ని కబ్జాచేయడానికి ప్రయత్నిస్తున్నారన్నారు. వక్ఫ్ బోర్డు స్థలంలోని మదర్సాకు పన్ను కట్టడం అనేది ఎక్కడైనా ఉందా అని ప్రశ్నించారు. నంద్యాల వన్ టౌన్ సీఐ మదర్సాను కబ్జా చేయాలను కుంటున్నవారికి సహకరిస్తూ, ప్రశ్నించినవారిని తుపాకీతో బెదిరిస్తున్నారు. మదర్సాలోని పిల్లల్ని భయభ్రాంతులక గురిచేసి ఇళ్లకుపంపిస్తారా? మదర్సా భవనాన్ని మూసేయించే అధికారం, హక్కు మీకు ఎవరిచ్చారు? నేనులేని సమయంలో మదర్సాను మూసేయించి, పిల్లల్ని రోడ్డున పడేస్తారా? మసీదులో కూడా ముస్లింలు ఉండకూడదని చెప్పే నీ చస్థితికి ఈ ప్రభుత్వం వచ్చింది. ప్రభుత్వం మదర్సా జోలికి వస్తే ఊరుకునేదిలేదు. హుస్సేన్ బాషాను చంపేసిన వైసీపీనేతపై తక్షణమే ఎఫ్.ఐ.ఆర్ నమోదుచేసి అరెస్ట్ చేయాలి. బాషా కుటుంబానికి ప్రభుత్వం తక్షణమే కోటిరూపాయల పరిహారం ఇవ్వాలి. సిగ్గులేకుండా ముసిముసినవ్వులు నవ్వుతూ పరదాలమాటున ప్రజల్లోతిరిగే నాయకుడు రాష్ట్రానికి ముఖ్యమంత్రా? ముస్లిం మైనారిటీలంటే ఇంతచిన్న చూపా? ప్రభుత్వం తరుపున అందించాల్సిన సంక్షేమాన్ని అందించకపోగా, ముస్లిం మైనారిటీల ప్రాణాలు తీస్తారా? ప్రభుత్వంలోని ముస్లిం మైనారిటీ నేతలు సాటీ సోదరులపై జరుగుతున్న దురాగతాలపై ఎందుకు స్పందించరు? బాషాచనిపోతే అతని కుటుంబాన్ని పరామర్శించడానికి ప్రభుత్వంలోని మైనారిటీనేతలకు తీరిక లేదా? ఎందుకు మీకు పదవులు? చేతగాని వారికి పదవులు ఉండి ఏం ఉపయోగం? నరస రావుపేటలో షేక్ ఇబ్రహీంని చంపేస్తే ప్రభుత్వంలోని, అధికారపార్టీలోని ముస్లింనేతలు ఎందుకు నోరెత్తలేదు? ఎవరైనా అతనికుటుంబాన్ని పరామర్శించారా? అబ్దుల్ సలాం, మిస్బా, హాజీరా, కల్యాణదుర్గంలో ఒకదూదేకుల అమ్మాయిని దారుణంగా చంపేసినా నోరుతెరవరా? రాజ్యాంగాన్ని తుంగలోతొక్కేస్తూ, మైనారిటీలను బలితీసుకుంటున్న వైసీపీ దుర్మార్గులందరినీ చంద్రబాబు ముఖ్యమంత్రి కాగానే కఠినంగా శిక్షిస్తారు. బాషా కుటుంబానికి టీడీపీఎప్పుడూ అండగా ఉంటుందన్నారు. చంద్రబాబు వస్తున్నాడని తెలిసే జగన్ హడావుడిగా నంబూరు వెళ్లి, పవిత్రమైన ప్రదేశంలో రాజకీయాలు చేశాడు

గతంలో టీడీపీ ప్రభుత్వం కడపలో హజ్ హౌస్ నిర్మించింది.. జగన్ వచ్చాక ముస్లిం మైనారిటీలకు ఎక్కడా ఎలాంటి న్యాయం చేసింది లేదని మౌలానా ముస్తాక్ అహ్మద్ అన్నారు. చంద్రబాబు హజ్ యాత్రకు వెళ్లే వారికి ఎలాంటి భారం లేకుండా చేశారు. జగన్ వచ్చాక హజ్ యాత్రకు వెళ్లేవారిపై ఒక్కో క్కరికి రూ.82 వేల భారం వేశాడు. ప్రభుత్వం తరుపున యాత్రకు వెళ్లేవారికి ఎలాంటి సౌకర్యాలు కల్పించ లేదు. యాత్రికులతో వెళ్లేవారికి కనీసం మంచినీళ్లు కూడా జగన్ ప్రభుత్వం అందించడం లేదు. ఆఖరికి బరితెగించి మతాన్ని కించపరిచేలా మసీదు మీనార్‌లపై పార్టీబెలూన్లు ఎగరేసే స్థాయికి వచ్చారు. నంబూరులో జరిగిన కార్యక్రమానికి ముందువెళ్లకుండా ఆగిపోయిన జగన్, తరువాత చంద్రబాబు వస్తున్నాడని తెలిసీ హుటాహుటిన అక్కడికెళ్లి రాజకీయం చేశారని ముస్తాక్‌అహ్మద్ స్పష్టంచేశారు.

# యువగళం పాదయాత్రకు సంఘీభావం తెలిపిన మాల్కాజ్ గిరి తెలుగు యువత అధ్యక్షుడు

మాల్కాజ్ గిరి తెలుగు యువత అధ్యక్షుడు సాయి నాగార్జున

నెల్లూరుజిల్లా వేంకటగిరి నియోజకవర్గంలో కొనసాగు తున్న యువగళం పాదయాత్రలో తెలంగాణ రాష్ట్ర మల్కాజ్‌గిరి పార్లమెంట్ తెలుగుయువత అధ్యక్షుడు సాయి నాగార్జున పాల్గొని... లోకేష్‌కు తన సంఘీభావం తెలియజేశారు. యువతకు స్ఫూర్తినిస్తూ, ఆంధ్రప్రదేశ్ ప్రజలు వైసీపీ ప్రభుత్వంలో ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుంటూ ముందుకు సాగుతున్న లోకేష్ తీరు అభినందనీయమన్నారు. ఇటీవలి కాలంలో తెలుగు యువత ఆధ్వర్యంలో చేపట్టిన ఇంటింటికి తెలుగుదేశం తదితర కార్యక్రమాల గురించి లోకేష్‌కు సాయి నాగార్జున వివరించారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏకే. రమేశ్ చందర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడుసుమిల్లి విజయ్ కుమార్, అధికార ప్రతినిధి కిరణ్ కుమార్, మాజీ అధికార ప్రతినిధి వంశీ చౌదరి, పసల ప్రసాద్, టీఎస్ టీయూసీ రాష్ట్ర కార్యక్రమాల కార్యదర్శి, గద్దాడ అవినాష్, మల్కాజ్‌గిరి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి, కార్తిక్, రాజకుమార్, హృజిత్ తదితరులు పాల్గొన్నారు.



చైతన్యరథం

## బాపట్లలో ఉత్సాహంగా సాగిన

# భవిష్యత్తు గ్యారంటీ చైతన్య రథయాత్ర





తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన భవిష్యత్తు గ్యారంటీ చైతన్య రథయాత్ర మంగళవారం బాపట్లలో ఉత్సాహంగా సాగింది. ఈ సందర్భంగా నియోజకవర్గం ఇన్చార్జ్ వేగేసిన నరేంద్ర వర్మ ఆధ్వర్యంలో బాపట్ల పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. తొలుత తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుంచి బస్సు యాత్రతో ర్యాలీగా బయలుదేరిన నేతలు పలు గ్రామాల్లో నిర్వహించిన సమావేశాల్లో పాల్గొన్నారు. అనంతరం వెదుళ్ళపల్లి గ్రామంలో ఇసుక అక్రమ క్వారీని బస్సు యాత్ర బృందం పరిశీలించింది. అక్కడ జరుగుతున్న మైనింగ్ అక్రమాల వివరాలు సేకరించింది. ఇసుక అక్రమ రావాణాతో ప్రభుత్వ ఖజానాకు నష్టం చేయడాన్ని తప్పబట్టారు. ఈ సందర్భంగా వైసీపీ ప్రభుత్వానికి టీడీపీ నేతలు సెల్ఫీ ఛాలెంజ్ విసిరారు. అక్కడ నుంచి భారీ వాహన శ్రేణిగా బాపట్ల నగరంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం కర్లపాలెం మండలం పేర్లే గ్రామం వరకు భారీ కార్ల కాన్వాయ్ సాగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంటు అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ మాజీ మంత్రులు పత్తిపాటి పుల్లారావు, దేవినేని ఉమామహేశ్వరరావు ఎమ్మెల్సీ అనురాధ తదితరులు పాల్గొన్నారు.





# ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తలసేమియా వ్యాధిగ్రస్తులకు మెగా రక్తదాన శిబిరం



### కార్యక్రమాన్ని ప్రారంభించిన టీటీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్

టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు సతీమణి ఎన్టీఆర్ ట్రస్ట్ చైర్మన్ నారా భువనేశ్వరి జన్మదినాన్ని పురస్కరించుకుని హైదరాబాద్ ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తలసేమియా వ్యాధిగ్రస్తులకు అండగా నిలిచేందుకు చేపట్టిన మెగా రక్తదాన శిబిరాన్ని తెలంగాణ టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా రక్తదానం చేసిన పలువురిని ఆయన అభినందించారు. అనంతరం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కేక్ కట్ చేసి నారా భువనేశ్వరికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ క్రమశిక్షణ కమిటీ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఐలయ్య యాదవ్, తెలుగుదేశం పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సంధ్య పోగు రాజశేఖర్, తెలుగు యువత అధ్యక్షులు పొగాకు జయరాం ముఖ్య నాయకులు బి.ఏ నాయుడు, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

చైతన్యరథం

# భవిష్యత్తుకు గ్యారెంటీ చైతన్య రథయాత్ర, పల్లెనిద్ర కార్యక్రమాలు విజయవంతం చేయండి

- టీడీపీ శ్రేణులకు దామచర్ల జనార్థన్ పిలుపు -



నేడు ఒంగోలు నియోజకవర్గంలోని కొత్తపట్నం మండలం పల్లెపాలెం గ్రామం నందు నిర్వహించే భవిష్యత్తు గ్యారెంటీ చైతన్య రథయాత్ర, రచ్చబండ, పల్లెనిద్ర కార్యక్రమాలను నియోజకవర్గ ప్రజలు విజయవంతం చేయాలని శ్రేణులకు దామచర్ల జనార్థన్ పిలుపునిచ్చారు. ఒంగోలు నగర, మండల నాయకులతో పార్టీ కార్యాలయం నందు కొత్తపట్నం మండల నాయకులతో సమావేశం అయిన నియోజకవర్గంలో జరిగే చైతన్య రథయాత్రపై సమీక్షించారు. టీడీపీ మహానాడు వేదికగా విడుదల చేసిన పార్టీ మినీ మేనిఫెస్టోలోని పథకాల్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు చేపట్టనున్న ఈ బస్సు యాత్రకు ప్రతి ఒక్కరూ మద్దతు తెలిపాలన్నారు. బుధవారం ఉదయం 10.00గంటలకు ఒంగోలు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి ర్యాలీగా బస్సుయాత్ర కొత్తపట్నం బస్ స్టాండ్ మీదగా కొప్పోలు,కొత్తపట్నం మండలం అల్లూరు గ్రామాల మీదగా నల్లూరి గార్డెన్స్ వద్దకు చేరుకొని, సాయంత్రం 4.00గంటలకు కే. పల్లెపాలెం గ్రామం నందు బహిరంగసభ, పల్లెనిద్ర కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని జనార్థన్ వివరించారు.

# జగన్‌తో లాలూచీ పడ్డారా? లేక జగన్ అంటే భయమా?

- ముద్రగడకు బుద్దా వెంకన్న బహిరంగ లేఖ -



కాపుల కోసం ఏమీ చేయని జగన్‌ను మీరు ఎందుకు విమర్శించడం లేదు? జగన్‌తో లాలూచీ పడ్డారా? లేక జగన్ అంటే భయమా? అని ముద్రగడ పద్మనాభాన్ని టీడీపీ మాజీ ఎమ్మెల్సీ బుద్దావెంకన్న సూటీగా ప్రశ్నించారు. జనసేన అధినేత పవన్ కల్యాణ్ కు మాజీ కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం లేఖ రాసిన నేపథ్యంలో బుద్దావెంకన్న స్పందించారు. కాపు ఉద్యమాన్ని అడ్డం పెట్టుకుని చంద్రబాబును విమర్శిస్తే మేం చూస్తు ఊరుకోం అన్నారు. మీరు రాసే ప్రతీలేఖకు బదులిస్తామన్నారు. ఎదుటివారిని ప్రశ్నించే ముందు జగన్ కాపులకు ఏం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. జగన్ కాపులకు ఏం చేశారో చెప్పి అప్పుడు ప్రశ్నించండి..అంతే తప్ప ఇష్టమొచ్చినట్లుగా విమర్శలు చేస్తే ఊరుకోం అని బుద్దా వెంకన్న హెచ్చరించారు.

**లేఖలోని సారాంశం యథాతదంగా....**

"కాపు కులాన్ని అడ్డుపెట్టుకుని మీరు ఎదుటి పార్టీ వారిని ప్రశ్నిస్తున్న తీరుపై మాకు ఎన్నో అనుమానాలు కలుగుతున్నాయి. ఇప్పటిదాకా జగన్ ప్రభుత్వం కాపులకి ఏమి చెయ్యకపోయినా ఎందుకు జగన్ ప్రభుత్వాన్ని ప్రశ్నించడం లేదు.. భయమా? లేక జగన్‌తో లాలూచి పడ్డారా? లేకపోతే జగన్ అంటే భయమా? తెలుగుదేశం ప్రభుత్వంలో కాపులకి రిజర్వేషన్ కోసం అంటూ రోడ్లు ఎక్కిన మీరు ఈరోజు జగన్ కాపులకు ఏమీ చెయ్యకపోయినా కనీసం నోరు కూడా ఎందుకు మెదపలేకపోతున్నారు? మీరు చేసే ఉద్యమంలో మీకు అధిక సంఖ్యలో మద్దతుగా నిలిచేవాళ్ళు మా బిసి వర్గానికి చెందిన వారే అని మీకు కూడా తెలుసు. తెలుగుదేశంపార్టీకి బలం బిసిలు, వారిలో కొంత శాతం దూరం అవుతారని తెలిసి కూడ చంద్రబాబు కాపులకి రిజర్వేషన్ ప్రకటించారు. అయినా కూడా మీకు చంద్రబాబు గారు అంటే ఎందుకు పడదు? మీరు 1994లో కాంగ్రెస్‌లో ఓడిపోతే తరవాత రాజకీయ సన్యాసం తీసుకున్నట్లు ప్రకటించారు. అయినా చంద్రబాబు గారు ఆ తరవాత మిమ్మల్ని పిలిచి పార్లమెంట్ సభ్యుడిని చేశారు. ఆ విషయం మీరు మర్చిపోయినా ప్రజలు మర్చిపోలేదు. ఇకపై కాపు ఉద్యమం అడ్డుపెట్టుకుని చంద్రబాబు గారిని విమర్శిస్తే బిసిలుగా మేము చూస్తూ ఊరుకోము. మీ స్వార్థ రాజకీయాలకోసం కాపు ఉద్యమాన్ని అడుపెట్టుకోవాలని చూస్తే కిర్లంపూడి వచ్చి మీ ఉద్యమానికి మద్దతు తెలుపుతున్న బీసీలను మీ ఉద్యమానికి మద్దతు పలకకుండా చేస్తా ఇకపై మీరు రాసే ప్రతి లేఖకు బదులిస్తాం.. ఎదుటివారిని ప్రశ్నించే ముందు జగన్ కాపులకు ఏం చేసాడో వివరించి అప్పుడు ప్రశ్నించు." అని బుద్ధా వెంకన్న తన లేఖలో ముద్రగడను ప్రశ్నించారు.

# ముద్రగడ ముసుగు తొలగింది..

జగనన్న వదిలిన చీకటి బాణం ముద్రగడ : తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కొత్త నాగేంద్రకుమార్ (నాగబాబు)



కాపు ఉద్యమ నేతగా చెప్పుకునే ముద్రగడ పద్మనాభం వైసీపీ మాటున దాచుకున్న కాపు ఉద్యమ ముసుగు జనసేన అధినేత పవన్ కల్యాణ్‌కు రాసిన బహిరంగ లేఖతో తేటతెల్లం అయిందని, ఆ లేఖలో అనేక నిజాలు బయటపడటమే గాక వారు కప్పుకున్న ముసుగును వారే తొలగించుకున్నట్ల య్యిందని తెలుగుదేశంపార్టీ రాష్ట్ర కార్యదర్శి కొత్త నాగేంద్రకుమార్ మండిపడ్డారు. ముద్రగడ అసలు రంగు గురించి తాము మొదటి నుంచి చెబుతున్న వాస్తవాలే నేడు బహిర్గతమైయన్నారు. తుని ఘటనకు ముందు కాకినాడ వైకాపా ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి ఇంట్లో భూమన కరుణాకర్‌రెడ్డి, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిలతో సహా కొంతమంది వైకాపా నేతలు వ్యూహరచన చేసారని వారు రచించిన వ్యూహంలో భాగంగానే ఆనాడు తుని ఘటన జరిగిందన్నారు. ఈనాటి ముద్రగడ లేఖతో మా ఆరోపణలు నిజమని కాపు సామాజికవర్గానికి చెప్పకనే చెప్పారని కొత్త నాగేంద్రకుమార్ వ్యాఖ్యానించారు.

# జగ్గయ్యపేటలో 351 రోజు కొనసాగిన అన్న క్యాంటీన్



జగ్గయ్యపేట పట్టణంలో మాజీ మంత్రి నెట్టెం రఘురామ్, మాజీ ఎమ్మెల్యే శ్రీరాంతాతయ్య అధ్వర్యంలో అన్నా క్యాంటీన్ నిర్విరామంగా 351 రోజు కొనసాగింది. నియోజకవర్గం పరిధిలో వివిధ గ్రామాల నుండి ప్రభుత్వ కార్యాలయాలకు, కళాశాల విద్యార్థులు, ఆసుపత్రి, బ్యాంకులకు, కార్మికులు, దివ్యాంగులు, అభాగ్యులు, విచ్చేసే పేదలు ఆకలితో తిరిగి వెళ్ళకూడదనే ఉద్దేశంతో ఎంతోమంది నిరు పేదలకు అన్న క్యాంటీన్ ద్వారా భోజనం అందించడం జరుగుతుందని నిర్వహకులు తెలిపారు. మంగళవారం నాడు అన్న క్యాంటీన్లో 684 మంది కడుపునిండా భోజనం చేశారని, క్యాంటీన్ ఏర్పాటుకు సహకరించిన దాతులు గింజుపల్లి రమేష్, గుంజ నరసయ్య, ఆదిమల్ల వెంకన్నకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొర్రకూటి సైదులు, షేక్ అక్బర్, షేక్ షరీఫ్, పంచుమర్తి బాబు, చెవిటి గంటి సాయికిరణ్, ఆళ్లూరి గోపి, సుబ్బు,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాద బాధితులను పరామర్శించి, ఆర్థిక సహాయం చేసిన కోళ్ల లలిత కుమారి



వేపాడ మండలంలోని జగ్గయ్యపేట గ్రామంలో నిన్న జరిగిన అగ్ని ప్రమాద సంఘటన బాధితులను శృంగవరపుకోట నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జ్ కోళ్ల లలిత కుమారి, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల బాలాజీ అప్పల రాంప్రసాద్ పరామర్శించి, తక్షణ ఆర్థిక సహాయం కింద రూ.5,000/- అందజేశారు. ప్రమాద సంఘటన స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా అగ్ని ప్రమాద సంఘటన గురించి ఆమె బాధితుల్ని అడిగితెలుసుకున్నారు. ఈ అగ్ని ప్రమాదంలో టీ దుకాణం పూర్తిగా కాలి బూడిదవడంతో సుమారుగా 2 లక్షల ఆస్తి నష్టం జరిగిందని బాధితులు చెప్పారు. సోమవారం మధ్యాహ్న సమయంలో అగ్ని ప్రమాదం సంభవించడంతో జగ్గయ్యపేట గ్రామానికి చెందిన గేదెల పావని మహిళకి చెందిన టీ దుకాణం పూర్తిగా కాలి దగ్ధమైందని అన్నారు. సోమవారం వేకువజామున కురిసిన వర్షానికి టీ దుకాణం నిర్వహణకు ఉపయోగించే కట్టెలు పూర్తిగా తడిసిపోవడంతో వంట పొయ్యిను ఆర్పివేసి, కట్టెలను పొయ్యిపై ఆరబెట్టడం వలన అకస్మాత్తుగా ఆ కర్రలకు అగ్ని అంటుకొని, మంటలు చెలరేగి ఒకేసారిగా మంటలు ఎక్కువఅవ్వడంతో పాక మొత్తం పూర్తిగా దగ్ధమై పాకలో ఉన్న రెండు గ్యాస్ సిలెండర్లు అంటుకోవడంతో మంటలు ఇంకా అధికంగా చెలరేగి టీ దుకాణం నిర్వహణకు వాడే సామాగ్రి మొత్తం పూర్తిగా కాలి బూడిదయ్యాయని, స్థానికుల సహాయంతో మంటలు అదుపు చేశారని, బాధితులు మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారికి తమ బాధను చెప్పుకుని కన్నీటి పర్యంతమయ్యారు. పేదవారికి తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసాను ఇచ్చారు. గేదెల పావని చాలా నిరుపేద కుటుంబం బాధితులకు సంబంధిత ప్రభుత్వ అధికారాలు తగిన సహాయం వెంటనే అందించాలని లలిత కుమారి డిమాండ్ చేశారు.

చైతన్యరథం

# ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీగా నారా భువనేశ్వరి సేవలు అసమాన్యమైనవి

◆ భువనేశ్వరి జన్మదిన సందర్భంగా రక్తదాన కార్యక్రమం
◆ ప్రత్యేకంగా రూపొందించిన కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసిన సిబ్బంది




ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి జన్మదినాన్ని పురస్కరించుకుని మంగళవారం హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ నందు రక్తదాన శిబిరము నిర్వహించారు. అనంతరం ప్రత్యేకంగా తయారు చేసిన కేక్‌ను ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ సీఈఓ కే. రాజేంద్రకుమార్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాజేంద్రకుమార్ మాట్లాడుతూ... నారా భువనేశ్వరి అధ్వర్యంలో జరుగుతున్న పలు సేవ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, ట్రస్ట్ అధ్వర్యంలో సామజిక, ఆర్థిక అసమానతలను తొలగిస్తూ అందరికి విద్య ద్వారానే రూపు మాపవచ్చని బలంగా నమ్మి ఆచరణలో పెట్టిన గొప్ప మానవతావాది నారా భువనేశ్వరి అని కొనియాడారు. ప్రజలందరు ఆరోగ్యాంగా ఉండాలని నిరంతర ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడంలో ఆమె చూపిన చొరవ అభినందనీయమన్నారు. ప్రకృతి విపత్తుల సమయంలో తమ ఉద్యోగులను సంసిద్దులను చేస్తూ.. ప్రభుత్వాలకంటే ముందుగా భాదితులకు మేము ఉన్నామనే భరోసా కలిపించాలని ఎపుడు మమల్ని ప్రోత్సహించే విధానాన్ని ఎంతో అదర్శనీయమన్నారు. ఈ ఉరుకుల పరుగుల జీవితంలో మనుషులు మధుమేహం, ఊబకాయంతో ఎక్కువగా భాదపడుతున్న వారికోసం ప్రివెంటీవ్ హెల్త్ కేర్ అను ఒక నూట్రిఫుల్ అప్ ని ప్రజలకు అందుబాటులో ఉంచి.. వేల రూపాయలు ఖర్చు అయ్యే డైటీషన్ సేవలను ప్రజలకు అందుబాటులో ఉచితంగా అందుబాటులో తేవడంలో ఆమె ముఖ్యపాత్ర పోషిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సిబ్బంది, కాలేజీ స్టూడెంట్స్, రక్త దాతలు, వాలంటీర్స్ పాల్గొన్నారు.

## నారా భువనేశ్వరి సేవలు శ్లాఘనీయం



- మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు -

సమాజానికి నారా భువనేశ్వరి అందిస్తున్న సేవలు అనన్యమని మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. భువనేశ్వరి పుట్టినరోజు వేడుకలను పురస్కరించుకొని ప్రత్తిపాటి ఫౌండేషన్ పలు సేవా కార్యక్రమాలు నిర్వహించి, తొలుత పండరీపురంలోని ప్రత్తిపాటి నివాసం నందు, పట్టణ ప్రధాన కార్యదర్శి పఠాన్ సమద్ ఖాన్ ఏర్పాటు చేసిన భారీ కేకును, చిలకలూరిపేట నియోజకవర్గ తెలుగు మహిళామణులు, తెదేపా నాయకులు, కార్యకర్తల సమక్షంలో ప్రత్తిపాటి కట్ చేసిన అనంతరం, నారా భువనేశ్వరి అష్టైశ్వర్యాలతో నిండు నూరేళ్లు ఉండాలని కోరుకుంటూ, పార్టీ నేతలు తిరుపతి ప్రసాదాన్ని కార్యకర్తలకు పంపిణీ చేశారు. తదుపరి గడియార స్తంభం సెంటర్‌లోని ప్రత్తిపాటి ఫౌండేషన్ అన్న క్యాంటీన్‌లో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. నిరుపేదలకు, వలస కార్మికులకు భోజన వసతి కల్పించారు. భువనేశ్వరి ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ప్రత్తిపాటి శుభాకాంక్షలు తెలిపారు. భువనేశ్వరి నేటి తరానికి మార్గదర్శి అని ప్రత్తిపాటి కొనియాడారు. పేద ప్రజల కోసం నారా భువనేశ్వరి ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా సేవా కార్యక్రమాలు, హెరిటేజ్ ఫుడ్స్ ద్వారా ఎంతోమందికి ఉపాధి కల్పిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారని ప్రత్తిపాటి కొనియాడారు. ఎన్టీఆర్ ట్రస్టు నిర్వహిస్తూ ప్రజాసేవే పరమవధిగా సేవలు చేస్తూ మన్ననలు పొందుతున్నారని ప్రత్తిపాటి వివరించారు. ప్రకృతి వైపరీత్యాలు, ఇతర విపత్కర పరిస్థితుల్లో ప్రజలకు అండగా ఎన్టీఆర్ ట్రస్టు ఉంటుందనే భరోసా కల్పించారని ప్రత్తిపాటి పేర్కొన్నారు. ఎన్టీఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో నడుస్తున్న ఎన్టీఆర్ హైస్కూల్‌లో ఎంతోమందికి ఉచిత విద్య అందిస్తూ భావితరాల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తున్నారని ప్రత్తిపాటి తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, ముఖ్య నాయకులు,పార్టీ నాయకులు,వివిధ హెూదాల్లో ఉన్న నాయకులు, టిడిపికౌన్సిలర్స్, గ్రామా/వార్డు అధ్యక్షులు/సెక్రెటరీలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తలసేమియా కేర్ సెంటర్





తలసేమియా వ్యాధిపై అవగాహన కల్పించిన ఎన్టీఆర్ మెయోరియల్ ట్రస్ట్ సీఈఓ కే. రాజేంద్రకుమార్ హైదరాబాద్ ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కేబీఆర్ పార్క్ నందు తలసేమియా అవగాహనా 5కే ర్యాలి జరిగింది. ఈ అవగాహనా ర్యాలీ నందు డా అజయ్ మిశ్రా మాజీ ఐఎస్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, తెలంగాణ స్టేట్ చాప్టర్ , డా ఆనంద్, ఆర్థోపెడిక్ సర్జన్, కేర్ హాస్పిటల్, ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ సీఈఓ. కే. రాజేంద్రకుమార్ ఐఏఎస్ (రేటడ్), సిఓఓ ఏ. గోపి, డాక్టర్ నిర్మల రెడ్ క్రాస్ వైస్ ప్రెసిడెంట్ పాల్గొని తలసేమియా వ్యాధితో బాధపడుతున్న వారు ఎదురుకుంటున్న సమస్యలను, వాళ్లకు ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ తలసేమియా కేర్ సెంటర్ ద్వారా అందిస్తున్న ఉచిత సేవలను వివరించారు. అలాగే రక్తదానం చేయడం వలన రక్త దాతలకు కలిగే ఉపయోగాలను తెలియజేశారు. ఎవరైనా తలసేమియా వ్యాధితో బాధపడే వారు ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ తలసేమియా కేర్ సెంటర్ నందు తమ పేరు నమోదు చేసుకొని ట్రస్ట్ ద్వారా ఉచిత రక్తమార్పిడి ఉచిత మందులను పొందవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెయ్యికి పైగా విద్యార్థులు, వివిధ కార్పొరేట్ సంస్థల ఉద్యోగులు, తలసేమియాతో భాదపడుతున్న పిల్లలు వాళ్ళ తల్లి తండ్రులు స్వచ్ఛందంగా పాల్గొని ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ తలసేమియా కేర్ సెంటర్ చేయుచున్న ఈ బృహత్తర కార్యక్రమాన్ని అభినందించారు.

చైతన్యరథం

మంగళగిరి ఎమ్మెస్సెస్ భవన్‌లో

# ఘనంగా నారా భువనేశ్వరి జన్మదిన వేడుకలు



-మంగళగిరిలో 'స్త్రీశక్తి' కార్యక్రమం ప్రారంభించి ఏడాది పూర్తి

-తెలుగు మహిళ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు

-భారీగా హాజరై నారా భువనేశ్వరికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మహిళలు

-నారా భువనేశ్వరికి ఆ దేవుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించిన మహిళలు

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ సీఎం నారా చంద్రబాబునాయుడు సతీమణి, ఎన్టీఆర్ ట్రస్టు చైర్మన్ నారా భువనేశ్వరి జన్మదిన వేడుకలను మంగళగిరి ఎమ్మెస్సెస్ భవన్‌లో ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గ తెలుగుమహిళ విభాగం అధ్వర్యంలో భారీ కేక్ కట్ చేసి నాయకులు, కార్యకర్తలు, మహిళలకు పంచి పెట్టారు. నారా భువనేశ్వరికి ఆ దేవుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటూ నారా భువనేశ్వరికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పెద్ద ఎత్తున హాజరైన మహిళలు నారా భువనేశ్వరికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపుతూ సందడి చేశారు. సైకోపోవాలి-సైకిల్ రావాలంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా తెలుగు మహిళలు మాట్లాడుతూ... నారా భూవనేశ్వరి ఎన్టీఆర్ ట్రస్టీగా వేల కుటుంబాల జీవితాల్లో వెలుగులు నింపుతూ, ప్రతినిత్యం తన ట్రస్టు ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ పేద ప్రజలకు అండగా ఉంటూ తల్లి లాంటి ఆప్యాయతను చూపుతున్న నారా భువనేశ్వరి దేవుడు ఆశీస్సులతో ఆయురారోగ్యాలు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ప్రజలకు మరింత సేవ చేయాలని వారు కోరుకున్నారు. నారా భూవనేశ్వరి వివాద రహితంగా ఉంటూ జాతీయ అంతర్జాతీయ, రాష్ట్ర వ్యవహారాలతో నిత్యం బిజీగా ఉండే నారా చంద్రబాబు నాయుడుకు అన్ని విధాలుగా చేదోడువాదోడుగా ఉంటూ విజయపథంలో పయనించేందుకు కారణమవుతున్నారని చెప్పారు. అదేవిధంగా టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కు కూడా దిశా నిర్దేశం చేస్తూ అంతర్గతంగా నారా భువనేశ్వరి క్రియాశీలకంగా వ్యవరిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్లమెంట్, నియోజకవర్గ, మండల, గ్రామ స్థాయి మహిళ నాయకులు పాల్గొన్నారు.

**ఘనంగా "స్త్రీ శక్తి" సంబరాలు**

మంగళగిరి నియోజకవర్గంలో మహిళలకు స్వయం ఉపాధి కల్పించడమే లక్ష్యంగా టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రారంభించిన "స్త్రీ శక్తి" కార్యక్రమం నేటికి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా మంగళగిరి ఎమ్మెస్సెస్ భవన్‌లో తెలుగు మహిళ విభాగం ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. కేక్ కట్ చేసి మహిళలకు పంచిపెట్టారు.

**ఆర్థిక 'శక్తి'గా మంగళగిరి మహిళలు**

నారా లోకేష్ మహిళలకు స్వయం ఉపాధిలో మెళకువులు నేర్పి, తమ సొంత కాళ్లపై నిలబడి ఆర్థిక శక్తి పెంపుదించుకునేలా తోడ్పాటునందిస్తున్నారు. మంగళగిరి నియోజకవర్గంలో ఇప్పటికే పేద, బడుగు, బలహీన వర్గాలకు ప్రజలకు లోకేష్ అండగా ఉంటూ వస్తున్నారు. ఎందరో చిరు, వీధి వ్యాపారులకు తోపుడు బండ్లు, ఇస్త్రీ, టిఫిన్ బండ్లు ఉచితంగా అందజేసి, వారి కుటుంబాల్లో వెలుగులు నింపారు. ఇప్పుడు మహిళలనూ చిన్న తరహా పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దుతున్నారు. ఇందుకు గానూ స్త్రీ శక్తి సంక్షేమం పేరుతో మంగళగిరి నియోజకవర్గంలోని మహిళలకు బ్యూటీషియన్, టైలరింగ్‌లో శిక్షణ ఇప్పిస్తున్నారు. కుట్టు మిషన్లు ఉచితంగా అందజేయడమే కాకుండా వారికి దుస్తుల రూపకల్పనలో నైపుణ్యం పెంచేలా 60 రోజుల పాటు శిక్షణ ఇప్పిస్తున్నారు. ఇప్పటి వరకు నియోజకవర్గంలో 600 మంది మహిళలకు ఉచిత శిక్షణ అందజేస్తూ కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. నారా లోకేష్ మహిళలకు కుట్టు మిషన్లు అందించడమే కాకుండా వారికి స్వయం ఉపాధిలో కూడా అవకాశాలు కల్పిస్తున్నారు.

**ఉచిత కుట్టుమిషన్లు...60 రోజుల శిక్షణ**

మంగళగిరిలో మహిళల జీవనోపాధి, ఆదాయ మార్గాలను పెంచడమే లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష స్త్రీ శక్తి సంక్షేమం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇలా నియోజకవర్గంలో నేటి వరకు 15 బ్యాచ్‌లకు శిక్షణ ఇచ్చారు. ఒక్కో బ్యాచ్ లో 40 మంది చొప్పున 600 మంది మహిళలకు కుట్టు మిషన్లను యువ నేత నారా లోకేష్ ఉచితంగా అందజేశారు. కేవలం కుట్టు మిషన్లు ఇవ్వడంతోనే సరిపెట్టకుండా శిక్షణ కూడా అందజేసి, సర్టిఫికెట్లు కూడా ఇస్తున్నారు. ఇప్పటి వరకు మంగళగిరి పట్టణం, తాడేపల్లి పట్టణం, మంగళగిరి రూరల్, తాడేపల్లి రూరల్, దుగ్గిరాల మండలాల్లో 15 బ్యాచ్ లకు శిక్షణ ఇచ్చారు. మంగళగిరి పట్టణం, రూరల్ మండలాల్లో 10 బ్యాచ్‌లు ద్వారా మహిళలు శిక్షణ తీసుకోగా, తాడేపల్లి పట్టణం, రూరల్ మండలాలో 3, దుగ్గిరాల మండలంలో 2 బ్యాచ్‌లు ద్వారా మహిళలు శిక్షణ తీసుకున్నారు.

**ఉచిత బ్యూటీషియన్ కోర్స్...45 రోజుల శిక్షణ**

మంగళగిరి నియోజకవర్గ మహిళలకు నారా లోకేష్ టైలరింగ్‌లో శిక్షణ ఇచ్చి కుట్టుమిషన్లు అందించడమే కాకుండా బ్యూటీషియన్ కోర్సులో కూడా ఉచితంగా శిక్షణ ఇస్తున్నారు. మంగళగిరి ఎమ్మెస్సెస్ భవన్‌లో ఇప్పటి వరకు నాలుగు బ్యాచ్?లు ద్వారా 200 మందికి పైగా మహిళలకు బ్యూటీషియన్ కోర్సులో శిక్షణ ఇచ్చారు. శిక్షణ పొందిన వారిలో 15 మంది వరకు బ్యూటీషియన్ సెంటర్లను నిర్వహిస్తున్నారు.

# భవిష్యత్తుకు గ్యారెంటీ చైతన్యరథ యాత్ర ద్వారా ప్రజల్లో చైతన్యం





- సైకో పాలన పోవాలి... సైకిల్ సర్కారు రావాలని ప్రజలు కోరుకుంటున్నారు
- భవిష్యత్తుకు గ్యారెంటీ ద్వారా ఒక్కో కుటుంబానికి ఏడాదికి రూ.1.22 లక్షల సాయం
- మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు

టీడీపీ తొలి మేనిఫెస్టో 'భవిష్యత్తుకు గ్యారెంటీ' చైతన్యరథం ద్వారా విస్తృత ప్రచార కార్యక్రమంలో భాగంగా బాపట్లలో జరిగిన బస్సు యాత్రలో ప్రత్తిపాటి పుల్లారావు పాల్గొన్నారు. చైతన్యరథం యాత్రలో భాగంగా తొలుత బాపట్లలోని ప్రసిద్ధ భావనారాయణస్వామి దేవాలయంలో తెదేపా సీనియర్ నాయకులతో కలిసి ప్రత్తిపాటి ప్రత్యేక పూజలు చేశారు. జమ్ములపాలెం వంతెన వద్ద అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బాపట్ల తెదేపా కార్యాలయం ఆవరణలోని స్వర్గీయ నందమూరి తారకరామారావు గ్రహానికి నివాళులర్పించారు. బాపట్ల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెదేపా భవిష్యత్తుకు గ్యారెంటీ మినీ మేనిఫెస్టోపై నిర్వహించిన సమావేశంలో ప్రత్తిపాటి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ భవిష్యత్తుకు గ్యారెంటీపై విస్తృత ప్రచారం కల్పించి ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చేలా తెదేపా శ్రేణులంతా కష్టపడాలని ప్రత్తిపాటి పిలుపునిచ్చారు. వైకాపా ప్రభుత్వ హత్యాచార పాలనకు వ్యతిరేకంగా ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని ప్రత్తిపాటి తెలిపారు. మహిళలు, రైతు, యువతకు ప్రాధాన్యం ఇస్తూ యువనేత నారా లోకేశ్ యువగళం పాదయాత్ర కొనసాగుతోందని పేర్కొన్నారు. ఈ మూడు ప్రధాన అంశాలకు అధిక ప్రాధాన్యం కల్పిస్తూ చంద్రబాబు మినీ మేనిఫెస్టో ప్రకటించారన్నారు. జగన్మోహన్‌రెడ్డి? ఒక్క నిమిషం కూడా పదవిలో కొనసాగేందుకు అనర్హుడని విమర్శించారు. పదో తరగతి బాలుడి హత్య అత్యంత దారుణమని... కూతవేటు దూరంలో ఉన్న సీఎం జగన్ కనీసం పరామర్శించేందుకు కూడా రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. చిన్నారిని కూడా పరామర్శించడానికి రాలేని జగన్.. సీఎం పదవిలో కొనసాగేందుకు అనర్హుడని అన్నారు. విశాఖ, మచిలీ పట్నంలో జరిగిన సంఘటనలు అత్యంత దారుణమని, ఇంతకన్నా సిగ్గుచేటు ఏముంటుందని ప్రశ్నించారు. ముక్కుపచ్చలారని పసి పిల్లలపై అఘాయిత్యాలు జరిగితే కనీసం సీఎం జగన్ స్పందించకపోవడం దారుణమన్నారు. సీఎం జగన్ చర్యలతో రాష్ట్ర ప్రజలంతా విసిగి వేశారిపోయారని.... చంద్రబాబును సీఎం చేసేందుకు రాష్ట్ర ప్రజలంతా ఉవ్విళ్లూరుతున్నారన్నారు. జగన్ మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు మొద్దునిద్ర పోతున్నారని ఎద్దేవా చేశారు. భవిష్యత్తుకు గ్యారెంటీ ద్వారా ఒక్కో కుటుంబానికి రూ.1.22 లక్షల సాయం అందిస్తామని... ఐదేళ్లలో ఒక్కో కుటుంబానికి రూ.6 లక్షల లబ్ధి చేకూరుతుందని ప్రత్తిపాటి తెలిపారు. అమ్మఒడి కుటుంబంలో ఒకరికే ఇచ్చి మోసం చేశారని.. మద్యపాన నిషేధం చేస్తామని ఆడబిడ్డలను, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని యువతను మోసం చేశారని ఆరోపించారు. రైతు ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేస్తామని రైతులను మోసం చేశారన్నారు. అకాల వర్షాలకు ఉభయ గోదావరి జిల్లాల్లో పంట మునిగితే కనీసం రైతులను పరామర్శించలేదని ప్రత్తిపాటి ఆరోపించారు. ఇలాంటి సీఎం రాష్ట్రానికి అవసరమా? అని ప్రజలంతా చర్చించుకుం టున్నారు. తెదేపా చేపట్టిన బాదుడే బాదుడు, ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమాలతో పాటు నారా లోకేశ్ యువగళానికి ప్రజలు తండోపతండాలుగా తరలివస్తున్నారని అన్నారు. అరాచక పాలనకు స్వస్తి పలకాలని, సైకో పాలనకు ముగింపు పలకాలని ప్రత్తిపాటి పిలుపునిచ్చారు. చంద్రబాబు నేతృత్వంలో సైకిల్ పాలన రాగానే ప్రతిఒక్కరి భవిష్యత్తుకు భరోసా కల్పిస్తామని ప్రత్తిపాటి తెలిపారు. బాపట్లలో తెదేపా ఇన్‌ఛార్జి వేగేశన నరేంద్రవర్మ రికార్డు మెజారిటీతో గెలవబోతున్నారని ప్రత్తిపాటి స్పష్టం చేశారు. నారా భువనేశ్వరి పుట్టినరోజు నాడు 1.435 ఏళ్ల క్రితం నిర్మాణం జరిగిన భావనారాయణస్వామి ఆలయంలో పూజలు చేసి చైతన్యరథం యాత్రను ప్రారంభించడం అదృష్టంగా భావిస్తున్నామని ప్రత్తిపాటి తెలిపారు.

చైతన్యరథం

# సంపద సృష్టికి బీజం వేసిందే చంద్రబాబు

**- విజయవాడలో టీడీపీతో భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం చేపట్టిన బొండా ఉమామహేశ్వరరావు -**



సంపద సృష్టికి బీజం వేసింది చంద్రబాబేనని.. విజయవాడ 24వ డివిజన్‌లో మంగళవారం భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు, విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరావు అన్నారు. ప్రజలు ఇంకా అమాయకులనే భ్రమలో తాను ఏమి చెప్పినా నమ్ముతున్నారని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి భావిస్తున్నారని, అందులో భాగంగానే పేదలు-పెత్తందారులంటూ ప్రజలను రెచ్చగొట్టేందుకు ప్రయత్నం చేస్తున్నారని. ఎవరు ఎన్ని చెప్పిన జగన్ ను వచ్చే ఎన్నికల్లో ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి ప్రజల కష్టాలు అడిగి తెలుసుకున్నారు. టీడీపీ అధికారంలోకి రాగానే "పూర్ టూ రిచ్" కార్యక్రమం ద్వారా పేదలను సంపన్నులను చేస్తామన్నారు. రాష్ట్ర సంపద ఎలా పెంచాలో టీడీపీకి బాగా తెలుసునని, అదే స్ఫూర్తితో నేడు మరోసారి పేద, మధ్యతరగతి ప్రజలకు లబ్ధి చేకూర్చేలా పథకాలు రూపొందించడం జరిగిందన్నారు. సంక్షేమం-అభివృద్ధి సమపాళ్లలో అమలు చేసి పేదల్ని ధనికులుగా చేయగల సత్తా చంద్రబాబుకు మాత్రమే ఉందన్నారు. నవరత్నాలపై జగన్‌రెడ్డి చెప్పిన గొప్పలన్నీ ఆచరణలో నీటి మూటలుగా మిగిలిపోయాయని, జాబ్ క్యాలండర్ అని చెప్పి సాక్షి క్యాలండర్ ఇచ్చారని బొండా ఉమా ఎద్దేవా చేశారు. వారంలో సీపీఎస్ రద్దని చంకలుగుద్దిన జగన్.... తీరా జీపీఎస్ తీసుకువచ్చారని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో జీతాలు, పెన్షన్లు కూడా ఇచ్చే పరిస్థితి లేదని, ఒక్క ఛాన్స్ పేరుతో అధికారంలోకి వచ్చిన జగన్ రాష్ట్రాన్ని సర్వనాశనం చేశాడని మండిపడ్డారు. టీడీపీతో రాష్ట్రాభివృద్ధి సాధ్యమని వచ్చే ఎన్నికల్లో పార్టీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి నవనీతం సాంబశివరావు, నందేటి ప్రేమ్, గద్దం రాజు, గాజుల రవి, గుద్దేటి మురళి, ఇత్తడి అశోక్, ఎస్.కే ఇమ్రాన్, కేశవరపు ఆశీర్వాదం, కాటూరి ప్రసాద్, కత్తి జార్జి, పువ్వరపు మోషే, కొడాలి సుధాకర్, శ్రీను, ప్రభు, కిషోర్, గురవయ్య, బాలాజీ, మౌనిక, ఏసేపు సునీత, మోత్రపు బెనర్జీ తదితరులు పాల్గొన్నారు.

# మంగళగిరిలో 376వ రోజు కొనసాగిన అన్నక్యాంటీన్



మంగళగిరి పట్టణంలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ వద్ద టీడీపీ నేతలు ప్రజలకు 376వ రోజు భోజనం అందజేశారు. శ్రీమతి నారా భువనేశ్వరి జన్మదినం సందర్భంగా మంగళగిరి తెలుగుయువత నేత బోగి వినోద్ సహకారంతో మంగళవారం అన్న క్యాంటీన్ నందు పేదలకు భోజనం అందజేశారు. మరోవైపు తాడేపల్లి పట్టణంలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ వద్ద, ప్రజలకు టీడీపీ నేతలు, కార్యకర్తలు 303వ రోజు భోజనం అందజేశారు. నారా భువనేశ్వరి జన్మదినాన్ని పురస్కరించుకుని నీరుగంటి తిరుపాల్ మరియు యశోదాత్రి కళా దంపతుల సహకారంతో పేదలకు భోజనం అందజేశారు. ముందుగా నారా భువనేశ్వరికి జన్మదిన శుభాకాంక్షలు తెలయజేస్తూ ప్రత్యేక కేక్ కట్ చేశారు. అనంతరం పేదలకు భోజనం వడ్డించారు.

# సత్తెనపల్లిలో నిర్విరామంగా కొనసాగుతున్న "కోడెల" మొబైల్ అన్న క్యాంటీన్..

పల్నాడు జిల్లా సత్తెనపల్లి పట్టణంలో ఆకలితో ఉన్నవారికి పట్టెడు అన్నం పెట్టాలని డాక్టర్ కోడెల శివప్రసాదరావు ఆశయాలతో నిర్విఘ్నంగా కొనసాగుతున్న 'కోడెల మొబైల్ అన్న క్యాంటిన్' అని తనయుడు యువనేత కోడెల శివరాం చెప్పారు. ఈ సందర్భంగా మంగళవారం సత్తెనపల్లి పట్టణంలో ఎన్టీఆర్ భవన్ వద్ద డాక్టర్ కోడెల శివప్రసాదరావు చారిటబుల్ ట్రస్ట్, ఇస్కాన్ ఫౌండేషన్ వారి సంయుక్త ఆధ్వర్యంలో మొబైల్ అన్న క్యాంటీన్ ద్వారా నిరుపేదలకు ఉచితంగా అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని నిరుపేదలు, రైతుకూలీలు, వృద్ధులకు, అన్నదానం ఏర్పాటు చేశారు. తండ్రిలానే సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొంటున్న



యువనేత డాక్టర్ కోడెల శివరాం చేస్తున్న సేవలకు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# యరపతినేని ఆధ్వర్యంలో ఘనంగా నారా భువనేశ్వరి జన్మదిన వేడుకలు



టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి పుట్టినరోజు సందర్భంగా పల్నాడు జిల్లా దాచేపల్లి మండలం తంగెడ గ్రామంలో గురజాల నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కేక్ కట్ చేసి భువనేశ్వరికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైసీపీని గద్దె దింపే వరకు టీడీపీ శ్రేణులు విస్మరించొద్దు



**- బాపట్లలో ఉత్సహంగా మొదలైన భవిష్యత్తు గ్యారెంటీ చైతన్యరథం బస్సుయాత్ర**

**- పాల్గొన్న ఉమ్మడి గుంటూరు, కృష్ణా జిల్లాల టీడీపీ ముఖ్య నేతలు**

రాబోయే రోజుల్లో వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దింపే వరకు టీడీపీ నాయకులు, కార్యకర్తలంతా కలిసి పని చేయాలని, పార్టీ ఆధ్వర్యంలో రూపొందించిన మేనిఫెస్టోలోని అంశాలను ప్రజలకు వివరించేందుకు చేపట్టిన భవిష్యత్తు గ్యారెంటీ చైతన్యరథం బస్సుయాత్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు నక్కా ఆనందబాబు కోరారు. రాబోయే ఏడు నెలలు చాలా కీలమైనవని, నేతలందరూ బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. 175కి 175 స్థానాల్లో టీడీపీ విజయకేతనం ఎగురవేయాలని సూచించారు. మంగళవారం భవిష్యత్తుకు గ్యారెంటీపై బాపట్లలో జరిగిన చైతన్యరథయాత్రలో ఆయన పాల్గొన్నారు. తొలి రోజు బాపట్ల నియోజకవర్గంలో చైతన్య రథయాత్ర పర్యటనలో భాగంగా ఉదయం భావన్నారాయన స్వామి గుడిలో పూజా కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం బాపట్ల పట్టణంలో జమ్ములపాలెం బ్రిడ్జి వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించారు. బాపట్ల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నాయకులతో భవిష్యత్ గ్యారెంటీ మినీ మేనిఫెస్టోపై సమావేశం నిర్వహించారు. భవిష్యత్ గ్యారెంటీ మినీ మేనిఫెస్టోపై సమావేశంలో మాజీ మంత్రి నక్కా ఆనందబాబు మాట్లాడుతూ... సైకో పాలన పోయి సైకిల్ పాలన రావాలనే లక్ష్యంతోనే బస్సు యాత్ర చేపట్టినట్లు ఆనందబాబు తెలిపారు. అన్ని వర్గాల ప్రజల శ్రేయస్సు కోసం చంద్రన్న మినీ మేనిఫెస్టోను ప్రవేశపెట్టారని, నరకాసుర పాలన విముక్తి కోసం జరిగే ఈ బస్సు యాత్రను విజయవంతం చేసేందుకు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, టీడీపీ అభిమానులు, టీడీపీ కుటుంబ సభ్యులందరూ ఇంటికొకరు చొప్పున పాల్గొనాలని పిలుపునిచ్చారు. "మహిళ సంక్షేమం కోసం మహాశక్తి పేరుతో ప్రత్యేక పథకాలు రూపొందించడం జరిగిందన్నారు. "తల్లికి వందనం పేరుతో ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుకుంటే వారందరికీ ఒక్కొక్కరికి ఏడాదికి రూ.15,000 సాయం. ఆడబిడ్డ రక్షణ నిది నుంచి 18 ఏళ్లు నిండిన ప్రతి స్త్రీకి నెలకు రూ.1500 అందజేత. దీపం పేరుతో ప్రతి ఇంటికి ఉచితంగా ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు సరఫరా. రూరల్ ప్రాంతాల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం. బీసీలకు రక్షణ చట్టం తెచ్చి... వారికి అన్న విధాలా అండగా నిలవడం. యువగళంనిధి నుంచి నిరుద్యోగులకు నెలకు రూ.3000 భృతి. 20 లక్షల మంది యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పన. రైతన్నలకు అన్నదాత సుఖీభవ పథకం ద్వారా ఏటా ప్రతి రైతన్నకు రూ.20 వేల ఆర్థిక సాయం. పేదలందరికీ రక్షిత మంచినీటి సౌకర్యం. పూర్ టూ రిచ్ పథకాలతో కలిగే ప్రయోజనాల గురించి ప్రజలకు తెలియజేయడం వంటి అంశాలపై ప్రధానంగా ఈ యాత్రలో చర్చిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పొలిట్ బ్యూరో సభ్యులు, సీనియర్ నేతలతో పాటు ఉమ్మడి గుంటూరు, కృష్ణా జిల్లాల నియోజకవర్గాల ఇన్ ఛార్జ్ లు, ముఖ్య నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సత్తెనపల్లి నియోజకవర్గ అభివృద్ధి కన్నాతోనే సాధ్యం

**- కన్నాతో భేటీ అయిన నియోజకవర్గ టీడీపీ ముఖ్య నేతలు - మంత్రి అంబటి అవినీతిపై పోరాటం చేయాలి**



సత్తెనపల్లి నియోజకవర్గ అభివృద్ధి కన్నాతోనే సాధ్యమని నియోజకవర్గ టీడీపీ నేతలు వ్యాఖ్యానించారు. సత్తెనపల్లిలో గడిచిన నాలుగేళ్లలో అభివృద్ధి లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. మంగళవారం గుంటూరులోని కన్నా నివాసానికి వచ్చిన పలువురు నేతలు... ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి ముత్యాల హారం, కీటం, దుశ్వాలువాతో ఘనంగా సత్కరించారు. కన్నా లక్ష్మీనారాయణ రాకతో సత్తెనపల్లిలో పార్టీకి పూర్వవైభవం వచ్చినట్లయిందన్నారు. కన్నా ఆధ్వర్యంలో ముందుకు నడిచేందుకు తాము సిద్ధంగా ఉన్నామని, వైసీపీ పాలనలో అరాచకం రాజ్యమేలుతోందని ధ్వజమెత్తారు. జగన్ నాలుగేళ్ల పాలనలో దాడులు, దౌర్జన్యాలు, దోపిడీలే తప్ప సాధించిందేమి లేదని, వ్యవస్థలన్నీ సర్వనాశనమైయాయన్నారు. నియోజకవర్గ బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి నియోజకవర్గంలో రాజకీయంగా చాలా మార్పులు వచ్చాయని, వచ్చే ఎన్నికల్లో కన్నాను భారీ మెజార్టీతో గెలిపించి తీరాతమని నేతలు వ్యాఖ్యానించారు. తనపై చూపిస్తున్న ఆధారాభిమానానికి ఎల్లప్పుడూ కృతజ్ఞుడిని అయి ఉంటానని, నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని ఈ సందర్భంగా కన్నా లక్ష్మీనారాయణ నియోజకవర్గ నేతలకు హామీ ఇచ్చారు. మహానాడు వేదికగా టీడీపీ విడుదల చేసిన మినీ మ్యానిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని కన్నా నేతలకు సూచించారు.

## మంత్రి అంబటి రాంబాబు అవినీతి అక్రమాలపై టీడీపీ లీగల్ సెల్ పోరాటం చేయాలి

నియోజకవర్గంలో టీడీపీ కార్యకర్తలు, నాయకుల్ని వేదిస్తున్న వారిపై తగిన చర్యలు తీసుకోవాలని, వైసీపీ పొలిటికల్ ఫైట్ తో పాటు లీగల్ ఫైట్ కు సిద్ధంగా ఉండాలని టీడీపీ లీగల్ సెల్ న్యాయవాదులకు మాజీమంత్రి కన్నా లక్ష్మీనారాయణ సూచించారు. అధికార దుర్వినియోగాన్ని న్యాయవాదులు అడ్డుకోవాలని కోరారు. నేడు అండగా నిలిచే ప్రతి అడ్వకేట్ కు అధికారంలోకి వచ్చిన తరువాత తగిన ప్రాధాన్యం ఇస్తామని కన్నా లక్ష్మీనారాయణ తెలిపారు. మంగళవారం సత్తెనపల్లిలో పలువురు న్యాయవాదులు కన్నాను కలిసి తమ సంఘీభావం తెలిపారు. వైసీపీ ప్రభుత్వం అవినీతి పరిపాలన, భూకబ్జాలపై పోరాడాల్సిన సమయం ఆసన్నమైందని, నియోజకవర్గంలో మంత్రి అంబటి రాంబాబు అవినీతి అక్రమాలపై తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ పోరాటం చేయాలన్నారు. సత్తెనపల్లి పోలీస్ సబ్ డివిజన్ పరిధిలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలపై అన్యాయంగా, అక్రమంగా పెట్టే కేసులపై అండగా నిలవాలని కోరారు.

# జీఓ నెంబర్.3 పునరుద్ధరణ చేయండి

**రాష్ట్ర ఎస్టీ కమిటీ ఆధ్వర్యంలో లోకేష్ పాదయాత్రకు సంఘీభావంగా భారీ పాదయాత్ర - పాల్గొన్న మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్**



గిరిజన ప్రాంతాల్లోని నిరుద్యోగులకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించే జీవో నెంబర్.3ను వైసిపి ప్రభుత్వం రద్దు చేయడం దుర్మార్గమని, టీడీపీ హయాంలో అమలు చేసిన జీవో నెంబర్ 3ని పునరుద్ధరణ చేయాలని మాజీ మంత్రి కిడారి శ్రావణ్ డిమాండ్ చేశారు. అరకు నియోజకవర్గం అరకువేలి కేంద్రంలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి చేపడుతున్న యువగళం మహా పాదయాత్రకు సంఘీభావంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షులు సివేరి దొన్నుదొర రాష్ట్ర ఎస్టీ కమిటీ అధ్వర్యంలో జరిగిన యువగళం పాదయాత్రకు సంఘీభావ పాదయాత్రకు అరకు నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్, మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సుమారు 2000 మంది కార్యకర్తలతో భారీ మహాపాదయాత్ర యండపల్లి వలస రైల్వే స్టేషన్ నుండి ఎన్టీఆర్ విగ్రహం వరకు పాదయాత్ర సాగింది. ఈ సందర్భంగా బి.ఆర్ అంబేద్కర్, ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ... వైసిపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక పాలనకు చరమగీతం పాడేందుకు నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రకు ప్రజల నుంచి అనూహ్యమైన స్పందన లభిస్తోందన్నారు. ఆయను సంఘీభావం తెలియజేస్తూ తాము కూడా పాదయాత్ర చేయడం జరిగిందన్నారు. అమయకులైన అడవి బిడ్డలను మోసం చేసి విలువైన ఖనిజ సంపదను దోచుకోవడానికి జగన్ ప్రయత్నం చేస్తున్నారని, హైడ్రో పవర్ ప్రాజెక్ట్ ల జోలికి వస్తె చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు. రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబును ముఖ్యమంత్రిగా చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# టీడీపీ బస్సు యాత్ర విజయవంతానికి ప్రతి ఒక్కరూ తరలిరండి



**పార్టీ శ్రేణులకు మాజీ మంత్రి పరిటాల సునీత పిలుపు**

టీడీపీ తొలి మేనిఫెస్టో భాగంగా 'బస్సు యాత్ర'లో ప్రతి ఒక్కరూ పాల్గొనాలి అని మాజీ మంత్రి పరిటాల సునీత పిలుపునిచ్చారు. రాప్తాడు నియోజకవర్గంలో గత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం హయాంలో చేసిన అభివృద్ధితో పాటు, ఈ నాలుగేళ్ల వైకాపా ప్రభుత్వ హయాంలో జరుగుతున్న దౌర్జన్యాలను, దాని వలన ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు అందరికీ తెలిసేలా బస్సు యాత్ర ద్వారా చెబుదామని పార్టీ శ్రేణులకు మాజీ మంత్రి పరిటాల సునీత పిలుపునిచ్చారు. ఉమ్మడి అనంతపురం జిల్లా తెలుగుదేశంపార్టీ ఆధ్వర్యంలో ఈనెల 23వ తేదీ నుంచి ప్రారంభమయ్యే బస్సు యాత్ర 29వ తేదీన రాప్తాడు నియోజకవర్గంలో ప్రవేశించనుంది. ఇందుకు సంబంధించి మాజీ మంత్రి పరిటాల సునీత కనగానపల్లి పార్టీ కార్యాలయంలో నాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ముందు బస్సు యాత్ర రూట్ మ్యాప్‌ను నాయకులకు వివరించారు. ఈనెల 29న రామగిరి మండలం, పేరూరు నుంచి ప్రారంభమై కనగానపల్లి మీదుగా రాప్తాడు మండల కేంద్రం వరకు కొనసాగుతుందన్నారు. రాప్తాడులో రచ్చబండ కార్యక్రమం నిర్వహించి, పల్లెనిద్ర నిర్వహిస్తారన్నారు. ఈ బస్సు యాత్రలో టీడీపీ ముఖ్య నాయకులందరూ హాజరవుతారని, ఈ నాలుగేళ్లలో నియోజకవర్గంలో జరిగిన దౌర్జన్యాలు, ప్రజలు ఎదుర్కొన్న ఇబ్బందుల గురించి అందరికీ తెలిసేలా చేద్దామన్నారు. అలాగే టీడీపీ ప్రభుత్వంలో ఎలాంటి అభివృద్ధి జరిగింది.. వైసీపీ పాలనలో ఉన్న వైఫల్యాలను కూడా చెబుదామన్నారు. పార్టీ అధినేత చంద్రబాబు ప్రకటించిన మ్యానిఫెస్టోను జనంలోకి తీసుకెళ్లే విధంగా బస్సు యాత్ర ఉంటుందని... ఈ యాత్రను విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ తరలిరావాలని సునీత పిలుపునిచ్చారు.

# పేరుకే బీసీలకు మంత్రి పదవులు.. పెత్తనమంతా జగన్‌రెడ్డి ముఠాదే!




ఉత్తరాంధ్ర సామంతరాజు : వై.వి.సుబ్బారెడ్డి / విజయసాయిరెడ్డి
గోదావరి జిల్లాల సామంతరాజు : పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి
కృష్ణా-గుంటూరు సామంతరాజు : అయోధ్య రామిరెడ్డి
ప్రకాశం, నెల్లూరు, కర్నూలు సామంతరాజు : వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి
అనంతపురం, చిత్తూరు, కడప సామంతరాజు : సజ్జల రామకృష్ణారెడ్డి

**బీసీల సామాజికాభివృద్ధి చంద్రన్నతోనే సాధ్యం :**

1. బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేసి, ఐదేళ్లలో దాదాపు రూ.40 వేల కోట్లు ఖర్చు చేశారు.
2. ఆదరణ పథకం ద్వారా చేతి వృత్తుల వారికి రూ.964 కోట్లతో 132 రకాల పనిముట్లిచ్చాం.
3. బీసీ కార్పొరేషన్ల ద్వారా 4.02 లక్షల మందికి రూ.3200 కోట్ల రుణాలిచ్చారు.
4. 1975 మందికి రూ.10 లక్షల చొప్పున విదేశీ విద్య అందించారు.
5. స్టడీ సర్కిల్స్ ద్వారా 9224 మందికి శిక్షణ ఇచ్చి ఉన్నత ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించాం.
6. స్కిల్ డెవలప్ మెంట్ కేంద్రాల ద్వారా 12వేల మందికి శిక్షణ ఉపాధి పొందేలా చేశారు.
7. బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ ద్వారా బీసీ విద్యార్థులకు కార్పొరేట్ చదువులు అందించారు.
8. నిరుద్యోగులకు రూ.2 వేల చొప్పున నిరుద్యోగ భృతి చెల్లించాం.

1. నాయీ బ్రాహ్మణ ఫెడరేషన్ ద్వారా 1.23 లక్షల మందికి రూ.2లక్షల రుణం ఇచ్చాం. 20 వేల మందికి గ్రూప్ రుణాలు గరిష్టంగా రూ.30 లక్షల వరకు అందించాం.
2. మత్స్యకారుల సంక్షేమానికి రూ.788 కోట్లు ఖర్చు చేశాం. వలలు, పడవలు, ఐస్ బాక్సులు, మోటార్ సైకిళ్ల సబ్సిడీతో అందించాం. 50 సంవత్సరాలకే పెన్షన్ పథకాన్ని అమలు చేశాం. ప్రత్యేక రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేశాం. హేచరీలు ఏర్పాటు చేసి చేప పిల్లల్ని పెంచాం. ఉచితంగా నీటి వనరుల్లో వదిలి మత్స్యకారులకు అండగా

నిలిచాం. మోటార్ బోట్స్‌కు సేల్స్ ట్యాక్స్ రద్దు చేశాం. చెరువులు రిజర్వాయర్లు ఫిషర్ మెన్ సొసైటీల ఆధ్వర్యంలో ఉండగా వాటిని జగన్ రెడ్డి జీవో నెం.217తో వేలం వేసి సొసైటీలను నిర్వీర్యం చేశారు. జగన్ రెడ్డి ఇప్పటి వరకు ఖర్చు చేసింది రూ.400 కోట్లు మాత్రమే.

3. చేనేతల కోసం దేశంలోనే మొదటి సారిగా చంద్రన్న ఇంటిగ్రేటెడ్ టెక్స్ టైల్ సిటీ ఏర్పాటు చేశారు. వెంకటగిరిలో రూ.300 కోట్లతో సిల్క్ పరిశ్రమ ఏర్పాటు చేశారు. త్రిఫ్ట్ హాబిట్ 8% నుండి 16% పెంచా%ఎఱ%. నైపుణ్య శిక్షణ, మార్కెట్ అనుగుణంగా ఉత్పత్తుల సాధనకు రూ.10 కోట్లతో శిక్షణ ఇచ్చా%ఎఱ%. పావలా వడ్డీ రుణాలు అందించా%ఎఱ%. నూలు, రంగులు, రసాయనాలపై ఉన్న సబ్సిడీని 10 శాతం నుండి 40శాతానికి పెంచారు. జగన్ రెడ్డి అన్ని పథకాలు రద్దు చేసి నేతన్న నేస్తం అంటూ దగా చేస్తున్నారు.

4. రజకులకు చంద్రన్న హయాంలో కార్పొరేషన్ ద్వారా 7000 గ్రూపులకు 30శాతం సబ్సిడీతో ఒక్కో గ్రూపుకు రూ.30 లక్షల చొప్పున రుణాలిచ్చారు. రూ.53.50 కోట్ల వ్యయంతో 821 దోబీఘాట్లు నిర్మించి, 110 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించారు. రజక కార్పొరేషన్ ద్వారా రూ.166.44 కోట్లను స్వయం ఉపాధి రుణాలిచ్చి సొంత కాళ్లపై నిలిచేలా చేశారు. ఆదరణ పథకం కింద ఇస్త్రీ పెట్టెలు, ఆధునిక వాషింగ్ మెషిన్లు అందించారు.

5. యాదవులకు చంద్రన్న కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఐదేళ్లలో రూ.278 కోట్లు ఖర్చు చేశారు. పశుసంవర్థక శాఖ ద్వారా రూ.395 కోట్లతో సహకార సంఘాల ఆధ్వర్యంలో జీవాలు కొనుగోలు చేశారు. నట్టల నివారణ, వ్యాధి నిరోధక టీకాలు, ఉచిత పశుగ్రాసం అందించారు. జగన్ రెడ్డి వచ్చాక అన్నీ రద్దు చేసి, జీవక్రాంతి అంటూ అల్లానా గ్రూపు కంపెనీకి రాష్ట్ర పసు సంపదను తాకట్టు పెట్టారు.

6. కల్లుగీత కార్మికులకు తొలిసారిగా 50 ఏళ్లకే పెన్షన్ ప్రవేశపెట్టింది చంద్రన్నే. కార్పొరేషన్ ఏర్పాటు చేసి 233 సొసైటీల్లోని 7వేల మందికి రూ.30 లక్షల చొప్పున గ్రూప్ రుణాలిచ్చారు. సంక్షేమానికి రూ.175 కోట్లు ఖర్చు చేశారు. కల్లుకోసం చెట్టు ఎక్కి ప్రమాదాల బారిన పడిన వారికి దివ్యాంగ పెన్షన్, మరణించిన వారికి రూ.5 లక్షల బీమా కల్పించారు. ఉపాధి హామీ పథకంతో చెరువు గట్లపై తాటి, ఈత చెట్లు నాటించారు. కల్లుగీత తెచ్చి గీత కార్మికులకు ప్రోత్సహించారు.

7. బోయ/ వాల్మీకుల కోసం చంద్రన్న ఐదేళ్లలో రూ.184 కోట్లు ఖర్చు చేశారు. కార్పొరేషన్ ద్వారా 541 సంఘాల్లోని 13,516 మందికి స్వయం ఉపాధి రుణాలిచ్చారు. ప్రొఫెసర్ సత్యపాల్ అధ్యయన బృందాన్ని ఏర్పాటు చేసి, ఎస్టీల్లో చేర్చేందుకు 2017లో అసెంబ్లీ తీర్మానం చేసి కేంద్రానికి పంపించారు.

## జగన్‌రెడ్డి రద్దు చేసిన బీసీ పథకాలు:

1. ఆదరణ
2. కార్పొరేషన్ రుణాలు
3. విదేశీ విద్య
4. పెళ్లి కానుకలు
5. స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్లు
6. బెస్ట్ అవైలబుల్ స్కూల్స్
7. స్టడీ సర్కిల్స్ శిక్షణ
8. బీసీ భవన్స్ నిర్మాణం
9. కమ్యూనిటీ హాల్స్ నిర్మాణం
10. NFDB పథకాలు
11. PMMSY పథకాలు
12. చంద్రన్న
13. మత్స్యకారులకు చెరువులు
14. హేచరీల్లో చేప పిల్లల పెంపకం, చెరువుల్లో విడుదల
15. బోట్ల ఆధునికీకరణ సాయం
16. రజకులకు వాషింగ్ మెషీన్ల పంపిణీ
17. మహిళలకు పారిశ్రామిక రాయితీలు
18. చేనేతల త్రిఫ్ట్ ఫండ్ నిర్వీర్యం
19. నేత కార్మికులకు శిక్షణ, మౌలిక సదుపాయాల కల్పన
20. చేనేతలకు పావలా వడ్డీ రుణాలు
21. నూలు కొనుగోలుపై సబ్సిడీ
22. NHDP పథకాలు
23. కొత్త మగ్గాల ఏర్పాటుకు సబ్సిడీలు
24. మల్బరీ తోటల పెంపకానికి ప్రోత్సాహం
25. వీవర్స్ క్రెడిట్ కార్డు స్కీం
26. ఆప్కో ద్వారా చేనేత వస్త్రాల కొనుగోలు
27. గీత కార్మికుల సొసైటీలకు ఆర్థిక సాయం
28. ఈత, తాటి చెట్ల పెంపకానికి ప్రోత్సాహం
29. గొర్రెలు, మేకల పెంపకానికి ప్రోత్సాహం

చైతన్యరథం

పెనుకొండ నియోజకవర్గంలో

## 25 నుంచి భవిష్యత్తుకు గ్యారెంటీ చైతన్యరథం బస్సు యాత్ర

- విజయవంతం చేయాలని శ్రేణులకు బికె పార్థసారథి పిలుపు -



తెలుగుదేశం పార్టీ మినీ మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు భవిష్యత్తుకు గ్యారంటీ చైతన్య రథం పేరిట ఈ నెల 25వ తేది నుంచి పెనుకొండ నియోజకవర్గంలో జరిగే బస్సు యాత్రను జయప్రదం చేయాలని సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నియోజకవర్గం ఇన్‌ఛార్జ్ బికె. పార్థసారథి కోరారు. ఈ మేరకు పరిగి మండల కేంద్రంలో నాయకులు, కార్యకర్తలతో పార్థసారథి సమావేశం నిర్వహించారు. టీడీపీ మ్యానిఫెస్టోలోని అంశాలను ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లాలని కోరారు. బస్సు యాత్రలో ప్రతి నాయకుడు, కార్యకర్త పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## గూడూరులో లోకేష్ పాదయాత్రను విజయవంతం చేయాలి

- శ్రేణులకు టీడీపీ నేతలు పిలుపు -



టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపడుతున్న యువగళం పాదయాత్రను గూడూరు నియోజకవర్గంలో విజయవంతం చేయాలని నేతలు శ్రేణులకు పిలుపునిచ్చారు. మంగళవారం మాజీ శాసన సభ్యులు, పాశం సునీల్ కుమార్ ఆదేశాల మేరకు... పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ఎస్సీ నాయకులు యువగళం పాదయాత్రకు సంఘీభావంగా చేపట్టాల్సిన అంశాలపై చర్చించారు. నియోజకవర్గంలో పాదయాత్ర పూర్తి అయ్యే వరకు అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఏనుపాక పెంచలయ్య, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు పల్లి కోటేశ్వరరావు, పార్లమెంట్ యువత అధికార ప్రతినిధి కుంచం దయాకర్, మాజీ కౌన్సిలర్లు ఇశ్రాయల్ కుమార్, గుండాల భారతి, నేరెళ్ల రత్నం, మహాజనసైన్యం సభ్యులు సురేంద్ర, నాగార్జున, చిల్లకూరు /గూడూరు మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు చిట్టేటి శ్రీనివాసులు, వెంకటయ్య, నెలటూరు చిరంజీవి, రావూరు సురేంద్ర పట్టణ/రూరల్, చిల్లకూరు మండలం ఎస్సీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

## రాప్తాడులో సర్పంచుల సామూహిక శిరోముండనం



గ్రామ పంచాయతీల నిధులు దారి మళ్ళింపుపై నిరసన సంఘీభావం తెలిపిన మాజీ మంత్రి పరిటాల సునీత

అనంతపురం జిల్లా రాప్తాడు ఎంపీడీవో కార్యాలయం వద్ద జిల్లాలోని పలువురు సర్పంచులు నిరసన కార్యక్రమం చేపట్టారు. వైసీపీ పాలనలో గ్రామ పంచాయతీలకు నిధులను కేటాయించకపోవడం, కేంద్రం విడుదల చేసిన నిధుల్ని సైతం పక్కదారి పట్టించడాన్ని నిరసిస్తూ పలువురు సర్పంచులు శిరోముండనం చేశారు. సర్పంచ్‌ల డిమాండ్లు మరియు వారి సమస్యల పరిష్కారంలో అధికార పార్టీ అవలంబిస్తున్న నిర్లక్ష్యాన్ని వారు ఖండించారు. ఈ నిరసన కార్యక్రమానికి మాజీ మంత్రి, నియోజకవర్గ టీడీపీ నేత పరిటాల సునీత సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... గ్రామ పంచాయతీలను ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని, ప్రతి సంవత్సరం పంచాయతీలకు కేటాయిస్తున్న నిధులను వారికే కేటాయించకుండా రాష్ట్ర ప్రభుత్వమే దోచుకుంటుందన్నారు. గ్రామ సర్పంచుల పరిధిలోకి గ్రామ సచివాలయాలు, వాలంటీర్ల వ్యవస్థను చేర్చాలని, ఉపాధిహామీ నిధులు గ్రామ పంచాయతీ పరిధిలోకి తేవాలన్నారు. 14, 15వ ఆర్థిక సంఘం నిధులను వెంటనే విడుదల చేయాలని సునీత డిమాండ్ చేశారు. సర్పంచ్‌లకు, ఎంపిటిసిలకు నెలకు 15వేల రూపాయల గౌరవ వేతనం ఇవ్వాలని, ప్రభుత్వం దారి మళ్లించిన సుమారు 9వేల కోట్ల పంచాయతీ నిధులను తిరిగి పంచాయతీల ఖాతాలోకి జమచేయాలన్నారు. పారిశుద్ధ కార్మికులకు ప్రభుత్వమే జీతాలు చెల్లించాలన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే యువగళం పాదయాత్రలో నారా లోకేష్ సర్పంచులకు ఇచ్చిన అన్ని హామీలు అమలు చేస్తామన్నారు. గ్రామాల్లో 24 గంటలూ సురక్షితమైన తాగునీరిస్తామని, వాటర్ గ్రిడ్ ఏర్పాటుద్వారా నీటికష్టాలు తీరుస్తామన్నారు. పట్టణాలకు దీటుగా పల్లెలు అభివృద్ధి చేయడంతో పాటు ప్రణాళికాబద్ధంగా మౌలిక సదుపాయాల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. సచివాలయాలను పంచాయితీలకు అనుసంధానిస్తామని, సర్పంచులకు ఎంపిటిసిలకు గౌరవవేతనంతోపాటు గౌరవాన్ని మరింత పెంచుతామన్నారు. వివిధ పథకాల ద్వారా పంచాయతీలకు వచ్చే నిధులను నేరుగా పంచాయితీ ఖాతాల్లో జమయేలా చేస్తామని, నదుల అనుసంధానంతో సాగునీటి సమస్యకు పూర్తిస్థాయిలో చెక్ పెడతామని పరిటాల సునీత ఈ మేరకు హామీ ఇచ్చారు.

## పంట మునిగింది - పరిహారం ఇవ్వండి

- పిఠాపురంలో మాజీ ఎమ్మెల్యే వర్మ ఆధ్వర్యంలో వినూత్న నిరసన -



పిఠాపురం మండలం చిత్రాడ గ్రామంలో నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్, మాజీ ఎమ్మెల్యే ఎన్.వీ.ఎస్.ఎస్ వర్మ ఆధ్వర్యంలో "పంట మునిగింది-పరిహారం ఇవ్వండి" అంటూ నిరసన కార్యక్రమం చేపట్టారు. రైతుల నుండి పంట నష్ట పరిహారం వివరాలను సేకరించారు. ఈ సందర్భంగా వర్మ మాట్లాడుతూ... గతంలో కురిసిన వర్షాలకు దెబ్బతిన్న పంటను కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం ఇప్పటికి ముందుకు రాకపోవడం దారుణమని అన్నారు. పంట నష్టంపై చంద్రబాబు కోనసీమ, గోదావరి జిల్లలో పర్యటిస్తేనే గానీ ఈ ప్రభుత్వానికి రైతుకు నష్ట పరిహారం ఇవ్వాలనే కనీస జ్ఞానం లేకపోవడం బాధాకరమన్నారు. చంద్రబాబు పోరాటం వల్లే ప్రభుత్వం రైతుల వద్ద నుంచి అరకొర ధాన్యం సేకరించిందన్నారు. తేమ శాతం పేరుతో రైతుల నుండి బస్తాకు వంద రూపాయాలు తగ్గించి దోచుకుంటున్నారని అన్నారు. రైతుల నుంచి పంట సేకరిస్తున్నామని ప్రభుత్వం చెబుతున్నప్పటికి అవి పేపర్ ప్రకటనలకే పరిమితమైందన్నారు. పిఠాపురం నియోజకవర్గంలో ఎక్కడ కూడా పంట అంచనా వేసిన దాఖలాలు లేవన్నారు. వైసీపీ నాలుగేళ్ల పాలనలో రైతున్నలు అనేక ఇబ్బందులు పడ్డారని, కనీస మద్దతు ధర లేక రైతులు ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు. మహానాడు వేదికగా అన్నదాత పేరుతొ రైతులకు ప్రతి ఏటా 20 వేల రూ.ల ఆర్థిక సహాయం ఇవ్వడం జరుగుతుందని ప్రకటన చేయడం హర్షనీయమని వర్మ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జగ్గయ్యపేట పట్టణానికి ఎంపీ కోటాలో నిధులు కేటాయించండి

- టీడీపీ ఎంపీ కేశినేని నానికి వినతి -



జగ్గయ్యపేట పట్టణంలోని పలు వార్డులలో ప్రజలు మంచినీటి సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పట్టణంలో నెలకొన్న నీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకోవాలని టీడీపీ ఎంపీ కేశినేని నానికి జగ్గయ్యపేట టీడీపీ నేతలు శ్రీరామ్ తాతాయ్య ఆధ్వర్యంలో పలువురు కౌన్సిలర్లు, నాయకులు కలిసి వినతిపత్రం అందజేశారు. మున్సిపాలిటీకి అవసరమైన 5 మంచినీటి వాటర్ ట్యాంకులు, సబ్సిడీతో కూడిన 2 ట్రాక్టర్లు మంజూరు చేయాలని కోరారు. 14వ వార్డు విలియంపేట నందు రోడ్లు, సైడ్ డ్రైన నిర్మాణం కొరకు 20 లక్షలు, 25వ వార్డులో క్రిస్టియన్‌పేట బరియల్ గ్రౌండ్ ప్రహరీ గోడ నిర్మాణం కొరకు 20 లక్షలు మంజూరు చేయాలని వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో టీడీపీ నేతలు శ్రీరాం సాయి ప్రసాద్, కౌన్సిలర్లు సామినేని మనోహర్, పేరం సైదేశ్వరరావు, సూర్యదేవర రాంప్రసాద్, వేదులపురి సైదా, నకరికంటి వెంకటి, ఎర్రి నరసింహారావు, సందెపు బుజ్జి, గుట్టే నాగరాజు, షేక్ సత్తార్, కర్ల జోగి, కన్నెబోయిన రామలక్ష్మి ,గెల్లా సంధ్య రాణి, కంచేటి గీత రాణి, టీడిపి నాయకులు మేకా వెంకటేశ్వర్లు, మైనేని రాధాకృష్ణ,గుత్తా సురేష్, కొర్రపుడి రాఘువ, బొందిలి బాలాజీసింగ్ తదితరులు పాల్గొన్నారు.

చైతన్యరథం

# టీడీపీ కేంద్ర కార్యాలయంలో నారా భువనేశ్వరి, కొల్లు రవీంద్ర జన్మదిన వేడుకలు





**బీసీ విభాగం ఆధ్వర్యంలో కేక్ కట్ చేసిన నేతలు**

**కార్యాలయంలోని స్వీపింగ్ సిబ్బంది, సెక్యూరిటీకి నూతన వస్త్రాలు పంపిణీ**

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు సతీమణి శ్రీమతి నారా భువనేశ్వరి, తెలుగుదేశం పార్టీ బీసీ సాధికార సమితి రాష్ట్ర అధ్యక్షులు కొల్లు రవీంద్ర పుట్టిన రోజు వేడుకలను టీడీపీ బీసీ విభాగం ఆధ్వర్యంలో, బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కంచర్ల శ్రీనివాస్ సహకారంతో టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. మహిళా శక్తికి నిలువెత్తు నిదర్శనం నారా భువనేశ్వరి సేవలేనని నేతలు పేర్కొన్నారు. ఎన్టీఆర్ ట్రస్టీగా చేస్తున్న సేవా కార్యక్రమాలు ఎనలేనివన్నారు. చంద్రబాబుకి వెన్నంటి ఉంటూ ఇచ్చే ప్రోత్సాహం వెలకట్టలేనిదని కొనియాడారు. టీడీపీ బీసీ విభాగం రాష్ట్ర అధ్యక్షులు, పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి కొల్లు రవీంద్ర సేవా స్ఫూర్తి, పోరాట పటిమ అమోఘమన్నారు. టీడీపీ యువజన విభాగం అధ్యక్షుడి బాధ్యతల నుండి.. నేడు సాధికార సమితుల అధ్యక్షుడిగా బీసీల కోసం చేస్తున్న పోరాటం అనిర్వచనీయం. తప్పుడు కేసులో అరెస్టు చేసి జైల్లో పెట్టినప్పటికీ, బీసీలకు ఏ కష్టం వచ్చినా తానున్నానంటూ కష్టపడుతున్న కొల్లు రవీంద్ర ఇలాంటి పుట్టిన రోజు వేడుకలు మరిన్ని జరుపుకోవాలని నేతలు కొనియాడారు. ఈ మేరకు కేంద్ర కార్యాలయంలో పని చేస్తున్న సిబ్బందికి చీరలు, స్వీట్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఎం.ఎస్.రాజు, బీసీ ఫెడరేషన్స్ ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి, టీడీపీ మీడియా కోఆర్డినేటర్ దారపనేని నరేంద్రబాబు, టీడీపీ బీసీ ఫెడరేషన్స్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గంజాం రాఘవేంద్ర, ఎంబీసీ నేత మణికంఠ కుమార్ సహా పలువురు నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## డోన్‌లో ఘనంగా నారా భువనేశ్వరి జన్మదిన వేడుకలు




టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు సతీమణి నారా భువనేశ్వరి జన్మదినాన్ని డోన్ పట్టణంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు టీడీపీ ఘనంగా నిర్వహించారు. నంద్యాల జిల్లా టీడిపి బిసి సెల్ అధ్యక్షులు ప్రజావైద్యశాల బెస్తా మల్లిఖార్జున, డోన్ మండలం టీడిపి అధ్యక్షులు సలీంద్ర శ్రీనివాసులు యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర తెలుగుదేశంపార్టీ కార్యదర్శి వలసల రామకృష్ణ, డోన్ నియోజకవర్గ టీడిపి యువ నాయకులు ధర్మవరం గౌతమ్‌రెడ్డి ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా తయారు చేసిన కేక్ కటింగ్ చేసి నారా భువనేశ్వరికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. తెలుగుదేశంపార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ ముఖ్యమంత్రి కొల్లు రవీంద్ర జన్మదినాన్ని సైతం నేతలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా టిడిపి కార్యదర్శి అబ్బిరెడ్డిపల్లె గోవిందు, క్లస్టర్ ఇన్‌చార్జ్ గోవిందు, డోన్ మండలం టిడిపి ప్రధాన కార్యదర్శి ఎల్‌బిసి శ్రీరాములు, డోన్ పట్టణ టిడిపి బిసి సెల్ అధ్యక్షులు చక్రపాణి గౌడ్, బిసి కమిటీ నాయకులు, తెలుగుయువత కమిటీ నాయకులు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## బుద్ధ నాగ జగదీశ్వరరావు ఆధ్వర్యంలో నారా భువనేశ్వరి జన్మదిన వేడుకలు

**- స్థానిక ఎన్టీఆర్ ఆస్పత్రిలో రోగులకు పాలు, పళ్ళు అందజేత -**



ఎన్టీఆర్ ట్రస్ట్ చైర్మన్‌గా వేల కుటుంబాల జీవితాల్లో వెలుగులు నింపుతూ వారికి అండగా ఉంటూ తల్లిలా ఆప్యాయత చూపిస్తున్న నారా భువనేశ్వరి జన్మదిన వేడుకలు అనకాపల్లిలో నేతలు ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు మాజీ శాసనమండలి సభ్యులు బుద్ధ నాగ జగదీశ్వరరావు ఆధ్వర్యంలో చేపట్టిన వేడుకల్లో ఎన్టీఆర్ ఏరియా ఆసుపత్రిలో రోగులకు పాలు, పళ్ళు అందించారు. ఈ సందర్భంగా నాగ జగదీష్ మాట్లాడుతూ... ఎన్టీఆర్ ట్రస్ట్ చైర్మన్‌గా బ్లడ్ బ్యాంక్ నిర్వహిస్తూ వేల కుటుంబాలకు రక్తదానం చేస్తూ వారికి ప్రాణదానం చేయడమే కాకుండా అన్ని విధాలుగా ఆదుకుంటున్నారని అన్నారు. కరోనా సమయంలో హెరిటేజ్ ద్వారా ప్రజలకు సేవా కార్యక్రమాలు నిర్వహించి బాధితులకు అండగా నిలిచారని కొనియాడారు. నారా భువనేశ్వరి ఇలాంటి జన్మదినోత్సవాలు మరెన్నో జరుపుకోవాలని శ్రీశ్రీశ్రీ నూకాంబికా అమ్మవారి దివ్య ఆశీస్సులతో కుటుంబ సమేతంగా ఆరోగ్యంగా ఉండి ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని నాగజగదీష్ కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో బోడి వెంకట్రావు, కుప్పిలి జగన్మోహన్, బొడ్డేడ మురళీ, మళ్ల గణేష్, విల్లూరి రమణబాబు, అండిబోయిన శేషు, పోలిమేర నాయుడు, బుద్ధ భువనేశ్వరరావు, గుర్రాల వాసు, కన్నమనాయుడు, బుద్ధ విశ్వనాథం, మళ్ల శివన్నారాయణ, విల్లూరి సత్తిబాబు, దాడి జగన్నాథరావు, బల్నికాని శ్రీనివాసరావు, బుద్ధ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## పెనుకొండలో ఘనంగా నారా భువనేశ్వరి జన్మదిన వేడుకలు

**- అన్న క్యాంటీన్ ద్వారా పేదలకు భోజనం అందజేసిన సవితమ్మ -**






సత్యసాయిజిల్లా, పెనుకొండ నియోజకవర్గం, పెనుకొండ మండల కేంద్రంలోని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవితమ్మ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ ట్రస్ట్ చైర్‌పర్సన్, జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు సతీమణి నారా భువనేశ్వరి జన్మదిన వేడకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి భువనేశ్వరికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎన్టీఆర్ అన్న క్యాంటీన్ వద్ద పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ టిడిపి నాయకులు మాధవ నాయుడు, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు డివి ఆంజనేయులు, మావుటూరు గోపాల్, త్రివేంద్ర నాయుడు, కొనాపురం కేశవయ్యా, మాజీ ఎంపీటీసీ మైలారప్ప, కౌన్సిలర్ గీతా హనుమంతు, మారుతి ప్రసాద్ ,వాసుదేవ రెడ్డి బాలాజీ నాయక్, నరేష్, మద్దిలేటి, హేమంత్, రమేష్, మంజు తదితరులు పాల్గొన్నారు.

చైతన్యరథం

# బీసీలపై జగన్ రెడ్డి కక్షగట్టి వ్యవహరిస్తున్నారు




-'చాట్ విత్ పబ్లిక్' కార్యక్రమంలో కొల్లు రవీంద్ర
-జూమ్ ద్వారా ప్రజా సమస్యలపై లైవ్‌లో సమాధానాలు
- వినూత్న రీతిలో ప్రజల సమస్యలపై చర్చించేలా ఏర్పాట్లు

దశాబ్దాల స్వతంత్ర భారతదేశ చరిత్ర ఎరుగని అన్యాయం జగన్ రెడ్డి పాలనలో రాష్ట్రంలోని బీసీలు ఎదుర్కొంటున్నారు. గతంలో ఎన్నడూ చూడని గడ్డు పరిస్థితుల్ని బీసీలు చవి చూడాల్సి వస్తోంది. జనాభాలో సగభాగం ఉన్న బీసీలను అణచివేసి.. తాను మాత్రమే ఎదగాలనే లక్ష్యంతో జగన్ రెడ్డి నడుచుకుంటున్నాడని తెలుగుదేశం పార్టీ బీసీ విభాగం రాష్ట్ర అధ్యక్షులు కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. ఈ మేరకు ప్రజా సమస్యలు తెలుసుకోవడమే లక్ష్యంగా 'చాట్ విత్ పబ్లిక్' అనే వినూత్న కార్యక్రమాన్ని ప్రారంభించారు. తెలుగుదేశం పార్టీ బీసీ సాధికార సమితి సోషల్ మీడియా కన్వీనర్ గంజాం రాఘవేంద్ర జూమ్ యాప్ ద్వారా హోస్ట్ చేసిన కార్యక్రమంలో పలువురు బీసీ నేతలు, ప్రజా సంఘాల నేతలతో మాట్లాడారు. బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 34శాతం రిజర్వేషన్లు కల్పించించి రాజకీయంగా ఎదిగేలా తెలుగుదేశం పార్టీ ప్రోత్సహిస్తే, జగన్ రెడ్డి రిజర్వేషన్లను కుదించి వారికి 16,800 పదవులు దూరం చేశాడు. ఇలాంటి వ్యక్తి ఇంకా బీసీలను ఉద్ధరించినట్లు చెప్పుకుంటుంటే.. రాష్ట్రంలోని కొంత మంది మేధావుల ముసుగులో ఉన్న బీసీలు సమర్థించడాన్ని తప్పుబట్టారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో బీసీ సబ్ ప్లాన్ ద్వారా రూ.41వేల కోట్ల బడ్జెట్ కేటాయించి రూ.39వేల కోట్లకు పైగా ఖర్చు చేయడం జరిగింది. అంటే.. 95శాతానికి పైగా ఖర్చు చేశాం. కానీ జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక సబ్ ప్లాన్ అనే మాటే లేకుండా చేశారు. సబ్ ప్లాన్ కోసంకేటాయించిన నిధుల్లో రూ.75,760 కోట్లు దారి మళ్లించారు. రేషన్, పెన్షన్ కోసం చేసిన ఖర్చును కూడా సబ్ ప్లాన్లో చూపించి బీసీలను దగా చేస్తున్నారన్నారు. సబ్ ప్లాన్ అనేది కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేయాల్సి ఉన్నప్పటికీ, బీసీలపై ఉన్న చిత్తశుద్ధితో తెలుగుదేశం ప్రభుత్వం రాష్ట్రంలో సబ్ ప్లాన్ ఏర్పాటు చేసి ఖర్చు చేసింది. టీడీపీ హయాంలో కమ్యూనిటీ హాల్స్, స్టడీ సర్కిల్స్, దోబీ ఘాట్స్, బీసీ భవన్స్, సొసైటీ భవనాలు, మత్స్యకారులకు పడవలు వలల రూపంలో ఖర్చు చేశాం. కానీ, గత నాలుగేళ్లలో.. రూపాయి కూడా ఎక్కడా ఖర్చు చేసింది లేదు. మరోవైపు సంక్షేమం అంటూ జగన్ రెడ్డి, వారి ముఠా ప్రజల్ని మభ్యపెడుతున్నారు. సంక్షేమానికి బీజం వేసిందే టీడీపీ అనే విషయాన్ని జగన్ రెడ్డి గుర్తుంచుకోవాలన్నారు. సంక్షేమం అంటే.. ప్రజల్ని సొంత కాళ్లపై నిలబెట్టేదిగా ఉండాలనే లక్ష్యంతో అమలు చేస్తే.. జగన్ రెడ్డి ఆ సంక్షేమాన్ని ఓట్ల కోసం రాజకీయం కోసం వాడుకుంటున్నారు. టీడీపీ హయాంలో బీసీల కోసం ప్రత్యేకంగా 30కి పైగా పథకాలు అమలు చేస్తే, జగన్ రెడ్డి ఆ పథకాలన్నీ ఆపేశాడు. అయినా బీసీలను ఉద్ధరించా అంటూ చెప్పుకుంటున్నారు. రూ.5వేలు, రూ.10 వేలు అంటూ బటన్ నొక్కుతూ అదే సంక్షేమం అంటూ మోసం చేస్తున్నాడు. టీడీపీ ప్రభుత్వం బీసీ కార్పోరేషన్ల ద్వారా ఐదేళ్లలో 4.02లక్షల మందికి రూ.3700 కోట్లను స్వయం ఉపాధి రుణాలుగా అందించింది. జగన్ రెడ్డి 56 కార్పొరేషన్లు పెట్టామని చెప్పడం తప్ప, వారు కూర్చోడానిక కుర్చీలు కూడా లేకుండా కార్పొరేషన్లను నిర్వీర్యం చేయడం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. ఇప్పటికీ బీసీల్లోని చాలా మంది చేతి వృత్తులపై ఆధారపడి ఉన్నారు. అలాంటి వారికి నైపుణ్య శిక్షణ ఇవ్వడం, చిన్న, మధ్య తరహా పరిశ్రమల ఏర్పాటు ద్వారా ఆర్థిక పరిపుష్టి కల్పించడం దిశగా గతంలో టీడీపీ ప్రభుత్వం చర్యలు తీసుకుంది. అందులో భాగంగానే ఆధరణ పథకాన్ని, స్కిల్ డెవలప్ మెంట్ కేంద్రాలను ఏర్పాటు చేసింది. కానీ జగన్ రెడ్డి వాటిని దూరం చేసి ఉద్ధరిస్తున్నా అంటున్నాడు. జనగణన విషయంలోనూ జగన్ రెడ్డి నాలుగేళ్లుగా బీసీలను వంచిస్తున్నాడు. టీడీపీ ప్రభుత్వ హయాంలో జనగణన చేయాలని తీర్మానం చేస్తే.. మాట్లాడకుండా, మరోసారి తీర్మానం అంటూ మోసం చేస్తున్నాడు. అధికారంలోకి వచ్చాక బీహార్, ఒడిశా, తమిళనాడు మాదిరిగా రాష్ట్ర ప్రభుత్వమే చొరవ తీసుకుని బీసీల జనగణన చేసేలా చొరవ చూపుతామన్నారు. అందుకే బీసీ సాధికార సమితుల్ని ఏర్పాటు చేశాం. ప్రతి కులంలోని ప్రజలు అనుభవిస్తున్న సమస్యల్ని తెలుసుకుని, వారికి అండగా నిలిచి, సమస్యల పరిష్కారం, ఆర్థిక పరిపుష్టి కల్పించేలా ఏం చేయాలనే అంశాలపై ఆలోచన చేస్తాం. జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన నాటి నుండి బీసీలపై దాడులు, దౌర్జన్యాలు తీవ్రమయ్యాయి. వారికి రక్షణ కొరవడింది. అదే సమయంలో వారి నిధులు, సంక్షేమ పథకాలకు కూడా రక్షణ లేకుండా పోతోంది. వాటికి రక్షణ కల్పించడమే లక్ష్యంగా రక్షణ చట్టం తీసుకొస్తామని చంద్రబాబు ప్రకటించారు. అధికారంలోకి వచ్చిన వెంటనే చట్టం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటాం. రాష్ట్రంలోని ప్రతి ఒక్కరూ.. ఆర్థికంగా ఎదిగేలా చర్యలు తీసుకుంటాం. విజన్ 2020 కారణంగా ప్రస్తుతం హైదరాబాద్ ఏ స్థాయిలో ఉందో చూశాం. ఇప్పుడు విజన్ 2047 అని ప్రకటించారు. ఆమేరకు ప్రతి కుటుంబం ఆర్థికంగా స్థిరపడినపుడే అసలైన సాధికారత సాకారమవుతుంది. అందుకోసం పి-4 ఫార్ములా రూపొందించారు. రాష్ట్రంలో సంపద సృష్టించే సత్తా కలిగిన నాయకుడు చంద్రబాబు మాత్రమేనని ఎవరిని అడిగినా చెబుతారు. రాష్ట్రంలో అన్ని రకాలుగా వెనుకబడిన వర్గాల్లో బీసీలు అధికంగా ఉన్నారు. పి-4 ఫార్ములా విజయవంతమైతే.. రాష్ట్రంలో ఎక్కువ మేలు జరిగేది బీసీలకేనని తెలిపారు. చంద్రబాబు గారిని ముఖ్యమంత్రిని చేసుకుంటేనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమవుతుంది. అందుకోసం రాష్ట్రంలోని ప్రతి ఒక్కరూ కంకణబద్ధులై పని చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

# మంగళగిరిలో నియోజకవర్గ మైనార్టీ నాయకుల ఆత్మీయ సమావేశం

- టీడీపీ హయాంలోనే ముస్లిం మైనార్టీలకు స్వర్ణయుగం
- నియోజకవర్గంలో ఉన్న ముస్లిం మైనార్టీలందరం కలిసికట్టుగా నారా లోకేష్‌ను గెలిపిస్తాం
- రాష్ట్ర టీడీపీ మైనార్టీ సెల్ అధ్యక్షులు మౌలానా ముస్తాక్ అహ్మద్



రాష్ట్రంలోని ముస్లిం మైనార్టీలందరూ తెలుగుదేశం పార్టీ వైపు చూస్తున్నారని, వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ముస్లిం మైనార్టీలు తెలుగుదేశం పార్టీకి సంపూర్ణ మద్దతు ఇస్తారని టీడీపీ రాష్ట్ర మైనార్టీ సెల్ అధ్యక్షులు మౌలానా ముస్తాక్ అహ్మద్ తెలిపారు. మంగళగిరి పట్టణంలోని ఎమ్మెస్సెస్ భవన్‌లో మంగళవారం మైనార్టీ నాయకుల ఆత్మీయ సమావేశం నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండీ ఇబ్రహీం అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర టీడీపీ మైనార్టీ సెల్ అధ్యక్షులు మౌలానా ముస్తాక్ అహ్మద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మైనార్టీ సోదరులు ఆయనను సన్మానించారు. ఈ సమావేశంలో ప్రస్తుత ప్రభుత్వంలో మైనార్టీ సోదరి సోదరమణులు ఎదుర్కొంటున్న సమస్యలు, మైనార్టీలందరు కలిసి కట్టుగా నారా లోకేష్‌ను గెలిపించడం, ప్రస్తుత ప్రభుత్వంలో ముస్లీంల సంక్షేమ పథకాలు నిలుపుదల వంటి అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం రాష్ట్ర టీడీపీ మైనార్టీ సెల్ అధ్యక్షులు మౌలానా ముస్తాక్ అహ్మద్ మాట్లాడుతూ ఇమామ్, మౌజన్‌లకు దేశంలోనే తొలిసారి గౌరవవేతనం అందించిన ఘనత టిడిపి ప్రభుత్వానిదేనని అన్నారు. పేదరికంలో మగ్గిపోతున్న ముస్లిం యువతకు, స్వయం ఉపాధి కింద ఒక్కొక్కరికి రూ. మూడులక్షల రుణం అందించి, రూ.లక్ష సబ్సిడీ అందించినట్లు గుర్తు చేశారు. నవ్యాంధ్రప్రదేశ్‌లో హజ్ హౌస్‌లు కట్టించింది కూడా తెలుగుదేశం పార్టీనే అన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత ముస్లింలను అన్ని విధాలా మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళగిరిలో నారా లోకేష్ దుగ్గిరాల మండల ఎంపీపీగా షేక్ జబీన్‌కు అవకాశం కల్పిస్తే స్థానిక ఎమ్మెల్యే ఆమెకు సర్టిఫికెట్ రాకుండా అడ్డుకొని ఎంపీపీని దూరం చేసినట్లు చెప్పారు. రాష్ట్రంలో వైసీపీ అధికారంలోకి వచ్చాక మైనారిటీల సంక్షేమాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేయడమేగాక తమకు జరుగుతున్న అన్యాయాలను ప్రశ్నించిన వారిపై దాడులు, హత్యలకు తెగబడుతున్నారని విమర్శించారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక 50మంది మైనారిటీలపై దాడులు, హత్యలు జరిగాయన్నారు. జగన్ పాలనలో మైనారిటీల ఆస్తులకు కూడా రక్షణ లేకుండా పోయిందని వ్యాఖ్యానించారు. వక్ఫ్ ఆస్తులను వైసీపీ నేతలు దోచుకుంటున్నారని అన్నారు. టీడీపీ అధికారంలోకి రాగానే మైనారిటీల ఆస్తులకు రక్షణ కల్పిస్తామని, మైనారిటీల స్వావలంబనకు ఇస్లామిక్ బ్యాంకు ఏర్పాటు, అర్హులైన పేద ముస్లింలకు ఇళ్లు నిర్మించి ఇవ్వడానికి నారా లోకేష్ హామీ ఇచ్చినట్లు మౌలానా ముస్తాక్ అహ్మద్ ఈ సందర్భంగా తెలిపారు. భవిష్యత్తుకు గ్యారెంటీలోని అంశాలైన ఆడబిడ్డ నిధి కింద 18 నుంచి 50 ఏళ్లు ఉన్న ప్రతి యువతి, మహిళకు నెలకు రూ.1,500 వారి ఖాతాల్లో నేరుగా వేయడం, ఆడబిడ్డలకు ఉచితంగా బస్సులో ప్రయాణం, తల్లి వందనం కింద ప్రతి బిడ్డకు ఏడాదికి రూ. 15 వేలు, దీపం పథకం కింద ప్రతి కుటుంబానికి ఏడాదికి 3 సిలిండర్లు, 20 లక్షల మందికి ఉద్యోగాలు, నెలకు రూ.3 వేల నిరుద్యోగ భృతి, రిచ్ టు పూర్ కింద పేదలను సంపన్నులను చేయడం, 5 ఏళ్లలో పేదల ఆదాయాన్ని రెట్టింపు, బీసీలకు రక్షణ చట్టం కింద వారికి అన్ని విధాలా అండగా నిలవడం వంటి అంశాలను ప్రజల్లో విస్తృతంగా తీసుకువెళ్ళాలన్నారు.

చైతన్యరథం

# టీడీపీ అధికారంలోకి రాగానే తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

**ముదిగుబ్బ ప్రజలకు పరిటాల శ్రీరామ్ హామీ**



12వేలకు పైగా జనాభా ఉన్న ముదిగుబ్బ మండల కేంద్రంలో నేటికీ తాగునీటి సమస్య ఉందంటే.. వైసీపీ పాలన ఏ విధంగా సాగుతోందో అర్థం చేసుకోవచ్చని ధర్మవరం టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. ముదిగుబ్బ మండల కేంద్రం నుంచి హామీ ఇస్తున్నా.. టీడీపీ అధికారంలోకి రాగానే కచ్చితంగా తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తామని శ్రీరామ్ వ్యాఖ్యానించారు. ముదిగుబ్బ టీడీపీ కార్యాలయంలో మంగళవారం మండల నాయకులు, సెక్షన్ ఇన్‌ఛార్జిలతో శ్రీరామ్ సమావేశం నిర్వహించారు. ఇటీవల మహానాడు వేదికగా టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు ప్రకటించిన మినీ మ్యానిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లేలా రూపొందించిన కార్యాచరణ గురించి వివరించారు. అన్ని వర్గాలకు న్యాయం చేసే విధంగా ఆరు అద్భుతమైన పథకాలను చంద్రబాబు తీసుకొచ్చారని, వీటిని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత మనపై ఉందని శ్రీరామ్ పేర్కొన్నారు. ముఖ్యంగా మహిళలకు అధిక ప్రాధాన్యం ఇచ్చారని.. ప్రతి నెల 1500 ఆర్థిక సాయం, మూడు సిలిండర్లు, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం వంటి పథకాలు ఆడబిడ్డలకు ఎంతో మేలు చేస్తాయన్నారు. దేశంలో ఏ రాష్ట్రం చేయని విధంగా బీసీలకు రక్షణ కల్పిస్తూ... ప్రత్యేక చట్టాన్ని తీసుకురావడం హర్షించదగ్గ విషయమన్నారు. రైతులకు 20వేల ఆర్థిక సాయం, యువతకు నిరుద్యోగ భృతి, ఉద్యోగాల కల్పన, ఇంటింటికి మంచినీటి పథకాలు ప్రజలకు ఎంతో మేలు చేస్తాయన్నారు. గతంలో ఏ పార్టీ ఇలాంటి హామీలు ఇవ్వలేదన్న శ్రీరామ్... ముదిగుబ్బ మండల కేంద్రంలో ఇన్ని రోజులైనా తాగునీటికి శాశ్వత పరిష్కారం చూపలేదంటే ఇక్కడి పాలకులకు జనంపై ఏపాటి ప్రేమ ఉందో అర్థం చేసుకోవచ్చునన్నారు. నాలుగేళ్ల వైసీపీ పాలనలో జరిగిన దోపిడీలు, దౌర్జన్యాలను ప్రజలకు వివరిస్తూ... టీడీపీ అధికారంలోకి వస్తే చేపట్టబోయే అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని శ్రీరామ్ శ్రేణులకు సూచించారు.

# యువగళం విజయవంతం చేయాలి...

**- రాష్టంలో ఎక్కడా జరగనట్టు నెల్లూరు నగరంలో జరగాలి.. -**



టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రను విజయవంతం చేయాలని కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి పిలుపునిచ్చారు. యువగళం పాదయాత్ర వచ్చే నెలలో నెల్లూరు నగర నియోజకవర్గంలోకి ప్రవేశిస్తున్న సందర్భంగా నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి 1,2,3,4 క్లస్టర్ ల ఇంఛార్జిల నాయకులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కోటంరెడ్డి మాట్లాడుతూ... యువనేత నారా లోకేష్‌కు ఘన స్వాగతం పలకాలని, రాష్ట్రంలో ఎక్కడా జరగని విధంగా నెల్లూరు నగర నియోజకవర్గంలో పాదయాత్ర జరగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమం లో నగర అధ్యక్షుడు మామిడాల మధు, కువ్వారపు బాలాజీ, పొత్తూరి శైలజ, ఇక్బాల్, డివిజన్ అధ్యక్షులు, వార్డ్ నాయకులు, అనుబంధ విభాగాల నాయకులు పాల్గొన్నారు.

# నవరత్నాలతో జగన్ మోసం చేస్తే.. చంద్రబాబు భవిష్యతుకు గ్యారంటీ ఇస్తున్నారు...

**- 19వ డివిజన్లో భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ -**




నవరత్నాల పేరుతో వైఎస్. జగన్మోహన్‌రెడ్డి రాష్ట్ర ప్రజలను మోసం చేస్తే... నారా చంద్రబాబు నాయుడు మాత్రం భవిష్యత్తుకు గ్యారంటీ పేరుతో ప్రకటించిన మ్యానిఫెస్టోతో ప్రజా సంక్షేమాన్ని చేస్తారని విజయవాడ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ తెలిపారు. మంగళవారం నియోజకవర్గ పరిధిలోని 19వ డివిజన్ పైడియ్య వీధిలో భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం చేపట్టారు. మహానాడు వేదికగా చంద్రబాబు ప్రకటించిన మ్యానిఫెస్టోలోని సంక్షేమ పథకాల గురించి గద్దె ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మజ్జిగ, జ్యూస్ చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం రామ్మోహన్ మాట్లాడుతూ... జగన్మోహన్ రెడ్డి నవరత్నాలు అంటూ ప్రచారం చేసి ఓట్లు దండుకుని అధికారంలోకి వచ్చారని అన్నారు. నాలుగేళ్ల వైసీపీ పాలనలో ప్రజల్ని దోచుకోవడమే తప్ప సాధించింది శూన్యమన్నారు. నాలుగేళ్లలో ఎనిమిది సార్లు విద్యుత్ ఛార్జీలు, మూడు సార్లు ఆర్టీసీ ఛార్జీలు, నిత్యావసరాల ధరల పెంపుతో సామాన్యులపై అధికంగా భారాలు మోపారని అన్నారు. ప్రభుత్వ పథకాలకు కరెంట్ బిల్లుకు లింక్ పెట్టి చాలా మంది అర్హులైన వారికి పథకాలు అందకుండా చేశారని మండిపడ్డారు. 2024లో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో చంద్రబాబు అధికారంలోకి వచ్చిన వెంటనే కుటుంబంలో ఎంత మంది ఉంటే అంతమంది విద్యార్థులకు అమ్మఒడి డబ్బులు జమ చేస్తామన్నారు. సంవత్సరానికి మూడు గ్యాస్ సిలెండర్లను ఉచితంగా ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భాగం సాయిప్రసాద్, ఎస్.ఫిరోజ్, కంచర్ల శ్రీను, ఎస్.కె. సలాం, పరిశపోగు విజయ్, మద్ది సురేష్ కుమార్, దూపాటి శాంతకుమారి, పెరుమాళ్ళ సంపత్ కుమార్, గఫార్, జహీర్, గంగాధర్, సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నారా భువనేశ్వరి జన్మదిన వేడుకలు



తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి మూల్పూరి సాయి కల్యాణి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు సతీమణి శ్రీమతి భువనేశ్వరి జన్మదిన వేడుకలు తెలుగుమహిళా నేతలు ఘనంగా నిర్వహించారు. తెలుగుమహిళా ప్రధావ కార్యదర్శి మూల్పూరి సాయి కల్యాణి, అంగన్వాడీ మీడియా కో ఆర్డినేటర్ బొప్పన నీరజ కేక్ కట్ చేసి నాయకులు, కార్యకర్తలు పంచి పెట్టారు. భువనేశ్వరికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కలియుగ దైవం వెంకటేశ్వరస్వామి ఆశీస్సులు ఆమెపై ఉండాలని కోరారు. అనంతరం మీడియా మిత్రలకు సాయి కల్యాని స్వీట్లు పంచిపెట్టారు.

# రాష్టంలో గంజాయి సంస్కృతి పోతేనే ఆడబిడ్డలకు రక్షణ

**- ప్రభుత్వంపై మండిపడ్డ జీవి ఆంజనేయులు -**

రాష్ట్రంలో గంజాయి సంస్కృతి పోతేనే ఆడబిడ్డలకు రక్షణ ఉంటుందని, గంజాయిని అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ ఉక్కు సంకల్పంతో కృషి చేయాలని పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షులు జీవి ఆంజనేయులు పిలుపునిచ్చారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ... వైసీపీ నేతల ధనదాహానికి రాష్ట్రంలో గంజాయి విచ్చలవిడిగా లభ్యమౌతుందని, దేశంలో ఎక్కడ గంజాయి పట్టుబడిన దానికి మూలాలు ఏపీలో ఉండటం, వాటి వెనుక వైసీపీ నాయకుల హస్తం ఉండటం బాధాకరమన్నారు. రాష్ట్రంలో గంజాయి తాగే వెధవల్ని ప్రభుత్వమే ప్రోత్సహిస్తోందన్నారు. గంజాయి మత్తులో వారు చేసే నేరాలను సమర్థించే ముఖ్యమంత్రిని ఏమనాలి? అని ప్రశ్నించారు. గంజాయి తాగే వెధవలకు తల్లీ, చెల్లీ తేడా తెలియకుండా ప్రవర్తించడమే కాకుండా ఆ మత్తులో దారుణాలకు పాల్పడుతున్నారని అన్నారు. విశాఖలో అధికార పార్టీ ఎంపీనే గంజాయి బ్యాచ్ కిడ్నాప్ చేశారంటే ఇక సామాన్యుల పరిస్థితి ఎంటో అర్థం చేసుకోవచ్చన్నారు. అక్రమాలకు భయపడి విశాఖ ఎంపీ ఎంవీవీ తన ఆఫీసును హైదరాబాదుకు మార్చుకోవడంపై వైసీపీ నేతలు ఏం సమాధానం చెబుతారు? అని ప్రశ్నించారు. ఏపీలో ఉండలేమని అధికారపార్టీ ఎంపీలే చెబుతున్నారంటే రాష్ట్రంలో శాంతిభద్రతలకు ఎంతటి విఘాతం కలిగిందో అర్థమౌతుందన్నారు. ఏపీలో గన్ చూపించి ఆస్తులు రాయించుకునే పరిస్థితి వచ్చిందని, ఏపీలో విచ్చలవిడి గంజాయి వినియోగం యువత భవిష్యత్తుని నాశనం చేయడమే కాకుండా ఏకంగా ప్రాణాలను కూడా తీస్తోందన్నారు. వాడవాడలా విస్తరిస్తున్న గంజాయిని అరికట్టాల్సిన ప్రభుత్వం... చోద్యం చూడటం దారుణమన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే పక్కా ప్రణాళికతో గంజాయి సరఫరాపై ఉక్కుపాదం మోపుతామన్నారు.



# ట్విట్టర్ యజమాని ఎలాన్ మస్క్‌తో భేటీ కానున్న మోదీ

న్యూఢిల్లీ: ప్రధాని నరేంద్ర మోదీ తన అమెరికా పర్యటనలో టెస్లా కంపెనీ సీఈవో, ట్విట్టర్ యజమాని ఎలాన్ మస్క్‌తో సమావేశం కానున్నారు. అంతకుముందు 2015లో కాలిఫోర్నియాలోని టెస్లా మోటార్స్ ఫ్యాక్టరీని సందర్శించిన సందర్భంగా ప్రధాని మస్క్‌ను కలిశారు. అప్పట్లో మస్క్‌కి ట్విట్టర్ లేదు. ట్విట్టర్ సంస్థ యాజమాన్యం మస్క్ చేతుల్లోకి వెళ్లిన తరువాత ఆయనను ప్రధాని మోతీ కలవనుండటం ఇదే మొదటి సారి. తన టెస్లా కంపెనీ ఇండియాలో ప్రవేశం కోసం మస్క్ ఎదురుచూస్తున్న సమయంలో ప్రధానితో జరపబోయే సమావేశం ప్రాధాన్యత సంతరించుకుంది. ది వాల్ స్ట్రీట్ జర్నల్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ ఏడాది చివరి నాటికి టెస్లా తన ఇండియా ఫ్యాక్టరీని స్థాపించడానికి స్థలాన్ని ఖరారు చేసే అవకాశం ఉందని మస్క్ తెలిపారు.



2015లో కాలిఫోర్నియాలోని టెస్లా మోటార్స్ ఫ్యాక్టరీలో మస్క్‌తో ప్రధాని (ఫైల్)

ప్రభుత్వ వర్గాల సమాచారం ప్రకారం, ప్రధాని బుధవారం న్యూయార్క్‌లో దిగిన తర్వాత వివిధ రంగాలకు చెందిన రెండు డజన్ల మంది మేథావులను, పెద్దలను కలవనున్నారు. వీరిలో నోబెల్ గ్రహీతలు, ఆర్థికవేత్తలు, కళాకారులు, శాస్త్రవేత్తలు, పండితులు, పారిశ్రామికవేత్తలు, విద్యావేత్తలు, ఆరోగ్య రంగానికి చెందిన నిపుణులు ఉన్నారు. ఈ నాయకులతో ప్రధాన మంత్రి సంప్రదింపులు, అమెరికాలోని పరిణామాలను అర్థం చేసుకోవడం, సాధ్యమైన సహకారాన్ని అన్వేషించడం లక్ష్యంగా ఉంటాయని ఆ వర్గాలు తెలిపాయి. మస్క్‌తో పాటు రచయిత, ఖగోళ భౌతిక శాస్త్రవేత్త నీల్ డిగ్రాస్ టైసన్, ఆర్థికవేత్త పాల్ రోమర్, గణాంక నిపుణుడు నికోలస్ నాసిమ్ తలేబ, పెట్టుబడిదారు రే డాలియోలను ప్రధాని కలుస్తారని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. భారతీయ-అమెరికన్ గాయకుడు ఫాలూ షా, రచయిత, పరిశోధకుడు జెఫ్ స్మిత్, అమెరికా మాజీ వాణిజ్య ప్రతినిధి మైఖేల్ ఫ్రోమాన్, దౌత్యవేత్త డేనియల్ రస్సెల్, రక్షణ నిపుణుడు ఎల్బ్రిడ్జ్ కాల్బీ కూడా ఈ జాబితాలో ఉన్నారు. వైద్యుడు, నోబెల్ గ్రహీత డాక్టర్ పీటర్ అగ్రే, ఆరోగ్య సంరక్షణ నిపుణుడు డాక్టర్ స్టీఫెన్ క్లాస్కో భారతీయ-అమెరికన్ వ్యాపారవేత్త, కళాకారిణి చంద్రికా టాండన్‌లను కూడా ప్రధాని కలవనున్నారు. ప్రతిష్టాత్మకమైన ఈ పర్యటనలో ప్రధాని అమెరికా కాంగ్రెస్ సంయుక్త సమావేశంలో ప్రసంగించటంతో పాటు, వ్యాపార ప్రముఖులు, భారతీయ ప్రవాసులతో సమావేశాలు జరుపుతారు. అమెరికా అధ్యక్షుడు జో బిడెన్‌తో వైట్‌హౌస్‌లో ప్రధాని మోదీ గౌరవార్థం విందు ఇవ్వనున్నారు. ఈ మైలురాయి పర్యటన ఎజెండాలో వాణిజ్యం, రక్షణ సంబంధాలు ప్రధానంగా ఉన్నాయి.

## స్వతంత్ర భారతదేశంలో పుట్టిన మొదటి ప్రధానమంత్రిని నేనే



న్యూఢిల్లీ: స్వతంత్ర భారతదేశంలో పుట్టిన మొదటి ప్రధానమంత్రిని తనేనని ప్రధాని మోదీ చెప్పారు. అమెరికాలో ప్రతిష్టాత్మక పర్యటనకు బయలు దేరేందుకు ఎయిర్ ఇండియా వన్ విమానం ఎక్కేముందు వాల్ స్ట్రీట్ జర్నల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జాతీయ, భౌగోళిక రాజకీయ ప్రాముఖ్యత కలిగిన అనేక అంశాలపై ప్రశ్నలకు సమాధానమిచ్చారు.

ప్రపంచ వేదికపై భారతదేశం పెద్ద పాత్ర గురించి: ఏ ఇతర దేశం స్థానాన్ని భారత దేశం ఆక్రమించటం లేదు. ఈ ప్రక్రియలో భారతదేశం ప్రపంచంలో తనకు సముచితమైన స్థానాన్ని పొందుతున్నట్లుగానే మేము చూస్తున్నాము."

భద్రతా మండలిలో స్థానం కోసం భారత్ ప్రయత్నాలపై: ఐరాస భద్రతా మండలిలో ప్రస్తుత సభ్యత్వంపై ఒక విశ్లేషణ జరగాలి... భారతదేశం అందులో ఉండాలో.. వద్దో ప్రపంచ దేశాలనే అడగాలి.

తన బలాలు, ఆలోచనా విధానంపై: స్వతంత్ర భారతదేశంలో పుట్టిన మొదటి ప్రధానమంత్రిని నేను. అందుకే నా ఆలోచనా విధానం, నా ప్రవర్తన, నేను చెప్పేది, చేసేవి అన్నీ నా దేశ లక్షణాలు, సంప్రదాయాల నుండే ప్రేరణ పొందాయి. ప్రభావితమయ్యాయి. అదే నా బలం.

చైనా గురించి: చైనాతో సాధారణ ద్వైపాక్షిక సంబంధాల కోసం సరిహద్దు ప్రాంతాల్లో శాంతి, ప్రశాంతత అవసరం.

ఉక్రెయిన్ యుద్ధంపై: "కొందరు మేము తటస్థంగా ఉన్నామంటున్నారు. కానీ మేము తటస్థంగా లేము. మేము శాంతి వైపు ఉన్నాము.

## ఐఐటీ బాంబేకి నందన్ నీలేకని రూ.315 కోట్లు విరాళం

న్యూఢిల్లీ: ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ) బాంబేకి ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నందన్ నీలేకని 315 కోట్ల రూపాయల భారీ విరాళం ఇచ్చారు. బాంబే ఐఐటీతో 50 సంవత్సరాల అనుబంధాన్ని పురస్కరించుకుని ఈ విరాళం ఇస్తున్నట్లు నీలేకని తెలిపారు. నీలేకని 1973లో ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్‌లో బ్యాచిలర్ డిగ్రీ కోసం బాంబే ఐఐటీలో చేరారు. ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలను పెంపొందించడానికి, ఇంజినీరింగ్, సాంకేతిక పరిజ్ఞానం, అభివృద్ధి చెందుతున్న రంగాలలో పరిశోధనలను ప్రోత్సహించడానికి, బాంబే ఐఐటీలో బలమైన టెక్ స్టార్టప్ పర్యావరణ వ్యవస్థను పెంపొందించడానికి ఈ విరాళం ఇస్తున్నట్లు నీలేకని తెలిపారు. ఈ సహకారం భారతదేశంలో పూర్వ విద్యార్థి ఇచ్చిన అతిపెద్ద విరాళాలలో ఒకటి కావటం విశేషం. బాంబే ఐఐటీ నా జీవితంలో ఒక మూలస్తంభంగా ఉంది. నా సుదీర్ఘమైన ప్రయాణానికి పునాది వేసింది. ఈ గౌరవప్రదమైన సంస్థతో నా అనుబంధానికి 50 సంవత్సరాలు నిండిన సందర్భంగా, దాని భవిష్యత్తుకు సహకరించే అవకాశం వచ్చినందుకు నేను కృతజ్ఞుడను అని నీలేకని పేర్కొన్నారు. "ఈ విరాళం కేవలం ఆర్థిక సహకారం మాత్రమే కాదు.. ఇది నాకు చాలా అందించిన ప్రదేశం రుణం తీర్చుకునే ఒక సదవకాశం.. రేపు మన ప్రపంచాన్ని తీర్చిదిద్దే విద్యార్థుల పట్ల నా నిబద్ధత.. అన్నారాయన. విరాళానికి సంబంధించిన అవగాహనా ఒప్పందంపై నీలేకని, ఐఐటీ బాంబే డైరెక్టర్ ప్రొఫెసర్



సుభాసిస్ చౌధురి మంగళవారం బెంగళూరులో సంతకాలు చేశారు. ఈ చారిత్రాత్మక విరాళం బాంబ ఐఐటీని ప్రపంచ నాయకత్వ మార్గంలో నడిపిస్తుంది అని చౌదరి ఈ సందర్భంగా పేర్కొన్నారు. "మా ప్రముఖ పూర్వ విద్యార్థి నందన్ నీలేకని సంస్థ అభివృద్ధికి సహకరిస్తున్నందుకు తాము చాలా సంతోషిస్తున్నామన్నారు. ఈ చారిత్రాత్మక విరాళం సంస్థ వృద్ధిని గణనీయంగా వేగవంతం చేస్తుంది. ప్రపంచ నాయకత్వ మార్గంలో దృఢంగా ఉంచుతుంది" అని చౌదరి చెప్పారు. నీలేకని ఇంతకు ముందు బాంబే ఐఐటీకి 85 కోట్ల రూపాయల విరాళం ఇచ్చారు. దీంతో మొత్తం నీలేకని ఇచ్చిన విరాళం 400 కోట్ల రూపాయలకు చేరుకుంది.

## డ్రగ్స్‌కు అడ్డాగా ఢిల్లీ

ఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీ నగరం డ్రగ్స్ రాజధానిగా మారుతోంది. నార్కోటిక్ డ్రగ్స్ సైకోట్రోపిక్ సబ్‌స్టాన్సెస్



(ఎన్‌డిపిఎస్) చట్టం కింద అరెస్టులు ఇటీవల బాగా పెరిగాయి. 2020లో 912 మంది అరెస్టయితే 2022 నాటికి 1499కి పెరిగాయని ఢిల్లీ పోలీసు గణాంకాలు చెబుతున్నాయి. మూడు సంవత్సరాల వ్యవధిలో (2020 - 2021 - 2022) నమోదైన కేసుల సంఖ్య కూడా 2020లో 748 కేసుల నుండి 2022 నాటికి 1179కి పెరిగిందని డేటా సూచిస్తోంది. డ్రగ్స్ వరంగా నల్లమందు రికవరీ బాగా పెరిగింది. 2020లో స్వాధీనం చేసుకున్న నల్లమందు 29.164 కిలోలు కాగా 2022 నాటికి 69.65 కిలోలకు పెరిగింది. అదే ఈ ఏడాది ఏప్రిల్ 15 వరకు 126.6 కిలోలకు పెరిగింది. కొకైన్ రికవరీ కూడా 2020లో 1.03 కిలోలు, 2021లో 0.413 కిలోల నుంచి 2022లో 2.98 కిలోలకు పెరిగింది. ఎల్ఎస్‌డి, కొకైన్ మరియు మెథాంఫేటమిన్ కేసులు కూడా మూడేళ్ల వ్యవధిలో పెరిగాయి.

### యుఏఈకి కరాచీ పోర్ట్ టెర్మినళ్లు

# ఒప్పందం కోసం కమిటీ నియామకం



ఇస్లామాబాద్: తీవ్రమైన ఆర్థిక సంక్షోభంలో విలవిలలాడుతున్న పాకిస్థాన్ దీనినుండి బయట పడేందుకు తన కరాచీ పోర్ట్ టెర్మినల్స్‌ను యుఏఈ (యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్)కి అప్పగించే యత్నాలు చేస్తోంది. ఇందుకోసం ఒక చర్చల కమిటీని ఏర్పాటు చేసింది. ప్రపంచ ఆర్థిక సంస్థ (ఐఎంఎఫ్) నుంచి రుణం నిలిచిపోవటం, దాని పునరుద్ధరణపై అనిశ్చిత నెలకొనటంతో పాకిస్థాన్ ప్రత్యామ్నాయ మార్గాలు అన్వేషిస్తోంది. అత్యవసర నిధిని సేకరించడానికి ప్రయత్నిస్తున్నందున నగదు కొరతతో ఉన్న పాకిస్తాన్ తన కరాచీ పోర్ట్ టెర్మినల్స్‌ను అప్పగించడానికి యుఎఇతో ఒప్పందం కుదుర్చుకోనుంది.

ఈ మేరకు సోమవారం ఆర్థిక మంత్రి ఇషాక్ దార్ అంతర్-ప్రభుత్వ వాణిజ్య లావాదేవీలపై కేబినెట్ కమిటీ సమావేశం జరిగింది. కరాచీ పోర్ట్ ట్రస్ట్ (కెపిటి), యుఎఇ ప్రభుత్వం మధ్య వాణిజ్య ఒప్పందాన్ని కుదుర్చుకోవడానికి ఒక కమిటీని ఏర్పాటు చేయాలని సమావేశంలో నిర్ణయించారని పాకిస్తాన్ ఎక్స్‌ప్రెస్ ట్రిబ్యూన్ వార్తాపత్రిక నివేదించింది. కరాచీ పోర్ట్ టెర్మినల్స్‌ను అప్పగించడం కోసం యుఎఇకి చెందిన ఏజెన్సీతో ఆపరేషన్, నిర్వహణ, పెట్టుబడులు, అభివృద్ధి ఒప్పందాన్ని ఖరారు చేయడానికి చర్చల కమిటీకి అనుమతి ఇస్తూ ఆ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. యుఏఈతో ఒప్పందాన్ని ఖరారు చేసేందుకు ఏర్పాటు చేసిన చర్చల కమిటీకి సముద్ర రవాణా వ్యవహారాల మంత్రి ఫైసల్ సబ్జ్వారీ నేతృత్వం వహిస్తారు.

పాకిస్థాన్ ఇంటర్నేషనల్ కంటైనర్ టెర్మినల్స్ ఆధీనంలో ఉన్న కరాచీ పోర్ట్ టెర్మినల్‌లను కొనుగోలు చేయడానికి యుఏఈ ప్రభుత్వం గత సంవత్సరం ఆసక్తి చూపింది. పాకిస్థాన్‌లో అత్యవసర నిధుల సమీకరణకు గత సంవత్సరం ఒక చట్టం తెచ్చారు. ఆ చట్టం ఏర్పడిన తరువాత జరగనున్న మొదటి అంతర్ ప్రభుత్వ లావాదేవీ ఇదే అవుతుంది. గత సంవత్సరం, పాకిస్తాన్ సంకీర్ణ ప్రభుత్వం నిధుల సేకరణ కోసం ప్రభుత్వ ఆస్తులను ఫాస్ట్ ట్రాక్ ప్రాతిపదికన విక్రయించే లక్ష్యంతో ఇంటర్ గవర్నమెంటల్ కమర్షియల్ ట్రాన్సాక్షన్స్ యాక్ట్‌ను రూపొందించింది. అంతర్జాతీయ ద్రవ్య నిధితో 6.5 బిలియన్ల డాలర్ల రుణ ఒప్పందం పునరుద్ధరణపై అనిశ్చితి నెలకొనటంతో పాకిస్థాన్ తీవ్ర ఆర్థిక సంక్షోభంలో చిక్కుకుంది.

## లంచం కేసులో చైనా సెంట్రల్ బ్యాంక్ మాజీ డిప్యూటీ గవర్నర్ అరెస్ట్



బీజింగ్: చైనా సెంట్రల్ బ్యాంక్ మాజీ డిప్యూటీ గవర్నర్ లంచం తీసుకున్న కేసులో అరెస్టయ్యారు. సెంట్రల్ బ్యాంక్ మాజీ డిప్యూటీ గవర్నర్ ఫ్యాన్ యిఫీని లంచం తీసుకున్నారనే అనుమానంతో అరెస్టు చేసినట్లు చైనా ఉన్నతస్థాయి ప్రాసిక్యూటర్ మంగళవారం తెలిపారు. క్రమశిక్షణతో పాటు చట్టాన్ని తీవ్రంగా ఉల్లంఘించినందుకు ఆయనను కమ్యూనిస్ట్ పార్టీ నుండి బహిష్కరించారు. 59 ఏళ్ల ఫ్యాన్ పీపుల్స్ బ్యాంక్ ఆఫ్ చైనాలో అత్యున్నత స్థాయి అధికారి. గత దశాబ్దంగా చైనాలో అవినీతిని అంతమొందించేందుకు దేశాధ్యక్షుడు జి జిన్‌పింగ్ కఠిన చర్యలు తీసుకుంటున్నారు. ముఖ్యంగా ఆర్థిక రంగంలో అవినీతిని అసలు ఉపేక్షించటం లేదు. ఆర్థిక రంగంలో అవినీతి అధికారులను ఏరి వేయటమే లక్ష్యంగా జిన్‌పింగ్ చర్యలు తీసుకుంటున్నారు. ఈ క్రమంలోనే ఫ్యాన్ అరెస్టు జరిగింది. ఫ్యాన్‌ను విచారిస్తున్నామని, కేసు తదుపరి విచారణలో అధికారులు తెలిపారు.

### సముద్ర జీవ వైవిధ్య పరిరక్షణకు

## ఐక్యరాజ్య సమితిలో కుదిరిన ఒప్పందం



న్యూయార్క్: సముద్ర జీవవైవిధ్యాన్ని కాపాడేందుకు ప్రపంచంలో తొలిసారిగా ఐక్యరాజ్య సమితిలో ఒక ఒప్పందం కుదిరింది. దాదాపు 20 ఏళ్ల ప్రయత్నాల తర్వాత సముద్ర జీవవైవిధ్యాన్ని కాపాడేందుకు మొదటి ఒప్పందాన్ని సమితి ఆమోదించిందని సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెర్రెస్ చెప్పారు. మహా సముద్రాలపై కుదుర్చుకున్న ఈ ఒప్పందం లోని ( హై సీస్ ట్రీటీ) సారాంశాన్ని 100కి పైగా ఎక్కువ దేశాలు మార్చిలోనే ఆమోదించాయి. ఐక్య రాజ్యసమితి సభ్య దేశాలు సముద్ర జీవ వైవిధ్యానికి కొత్త ప్రాణం పోశాయని ఆంటోనియో గుటెర్రెస్ చెప్పారు. 100 కంటే ఎక్కువ దేశాలు మార్చిలో హై సీస్ ట్రీటీ లోని అంశాలపై ఒప్పందాన్ని కుదుర్చుకున్న తర్వాత దానిని ఐక్య రాజ్య సమితి ఆమోదించింది. ఈ ఒప్పందాన్ని దేశాల సరిహద్దులు లేని జీవ వైవిధ్య ఒప్పందంగా కూడా చెప్పుకోవచ్చు. 15 సంవత్సరాల పాటు దేశాల మధ్య చర్చలు, అనంతరం ఐక్య రాజ్య సమితి నేతృత్వంలోని ఐదు రౌండ్ల చర్చల తర్వాత ఈ ఒప్పందం వచ్చింది. సమితిలో సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై శిఖరాగ్ర సమావేశం జరిగిన మరుసటి రోజు సెప్టెంబర్ 20 నుండి ఈ ఒప్పందం సభ్య దేశాల సంతకాల కోసం రెండు సంవత్సరాల పాటు ఉంచుతారు. 60 దేశాలు ఒప్పందాన్ని ఆమోదించిన తర్వాత ఇది అమలులోకి వస్తుంది. 2030 నాటికి ప్రపంచంలోని 30 శాతం భూమి, సముద్రాన్ని పర్యావరణ పరిరక్షణ ప్రయత్నాలలో ఈ ఒప్పందం కీలకమైనది.

### వస్తు, సేవల పరంగా

## అత్యంత ఖరీదైన నగరం సింగపూర్

సింగపూర్: ప్రపంచంలో వస్తు, సేవల పరంగా అత్యంత ఖరీదైన నగరంగా సింగపూర్ నిలిచింది. మొదటిసారిగా హాంకాంగ్, లండన్, న్యూయార్క్‌లను అధిగమించి విలాసవంతమైన జీవనానికి, సంపన్న వస్తు, సేవలకు అత్యంత ఖరీదైన నగరంగా సింగపూర్ అవతరించింది. జూలియస్ బేర్ గ్లోబల్ వెల్త్ అండ్ లైఫ్‌స్టైల్ నివేదిక ప్రకారం, సింగపూర్‌లో కార్లు, ముఖ్యమైన ఆరోగ్య బీమా ప్రపంచ సగటు కంటే వరుసగా 133, 109 శాతం ఎక్కువ ఖరీదైనవి. అదే విధంగా సంపన్నులు వాడే 12 రకాల వస్తువుల ధరలు అన్ని దేశాలకంటే ఎక్కువగా ఉన్నాయి. రాజకీయంగా స్థిరమైన, వన్న-స్నేహపూర్వక నగర దేశం సింగపూర్‌లో వసతి కోసం డిమాండ్ ఎక్కువగా ఉంది, పాఠశాల స్థలాలు మరీ ఖరీదైనవిగా ఉన్నాయి. సింగపూర్‌లో అందరికీ సాధారణ జీవన వ్యయం ఎక్కువగానే ఉందని ఆ నివేదికలో పేర్కొన్నారు. గతేడాది మొదటి స్థానంలో ఉన్న షాంఘై ప్రస్తుతం రెండో స్థానానికి పడిపోయింది. హాంకాంగ్ మూడో స్థానంలో నిలిచింది.





# విశాఖలో వ్యాపారం చేయను

## వేధింపులు ఎక్కువైపోయాయి

హైదరాబాద్‌కు వెళ్లిపోతా!

వైజాగ్ ఎంపీ ఎంవీవీ వ్యాఖ్యలు

నగరంలో భారీ ప్రాజెక్టు చేపట్టా

రాయి తీసేందుకు బ్లాస్టింగ్ చేయాలి

45 రోజుల క్రితం దరఖాస్తు చేస్తే ఇప్పటివరకు అనుమతి ఇవ్వలేదు

అదే హైదరాబాద్‌లో అయితే 24 గంటల్లోనే పర్మిషన్ ఇచ్చారు

సత్యనారాయణ వ్యాఖ్యలు

(విశాఖపట్నం-ఆంధ్రజ్యోతి)

'విశాఖపట్నంలో ఇకపై కొత్త ప్రాజెక్టులు చేపట్టను. ఏడెనిమిది నిర్మాణంలో ఉన్నాయి. వాటిని పూర్తిచేసి హైదరాబాద్‌కు షిఫ్ట్ అయిపోతాను. ఇక్కడ వ్యాపారం చేయడం కష్టం.' ...ఈ మాటలన్నది ఏ వ్యాపారవేత్తో, ప్రతిపక్ష నాయకుడో కాదు. స్వయంగా అధికార పార్టీ నాయకుడు, విశాఖపట్నం ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ ఈ వ్యాఖ్యలు చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో పరిశ్రమలు నడపలేక, వ్యాపారాలు చేయలేక అనేక

